RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 | సంచిక : 57 | గుంటూరు | గురువారం, ఏప్రిల్ 25, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12



# ఈ యాత్ర వైసీపీ జైత్రయాత్రకు సంకేతం

- చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపే: సీఎం జగన్
- ఉత్తరాంధ్రలో వైసీపీ మేమంతా సిద్ధం బస్సు యాత్ర
- టెక్కలి నియోజకవర్గం అక్కవరంలో సభ
- పేద ప్రజల గుండె చప్పుళ్లే ఈ సిద్ధం సభలు అని అభివర్ణించిన సీఎం జగన్
- కూటమి మోసాలకు చెంప చెళ్లుమనిపించేలా జవాబు చెప్పాలని పిలుపు

**శ్రీకాకుళం జిల్లా:**

సీఎం జగన్ ఇవాళ టెక్కలి నియోజకవర్గం అక్కవరంలో ఏర్పాటు చేసిన మేమంతా సిద్ధం బహిరంగ సభకు హాజరయ్యారు. ఈ సాయంత్రం వేళ అక్కవరంలో సిక్కోలు సింహాలు కనిపిస్తున్నాయని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పేద ప్రజల గుండె చప్పుళ్లే ఈ సిద్ధం సభలు అని అభివర్ణించారు. ఈసారి 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు గెలవాల్సిందే అని సమర శంఖం పూరించారు. డబుల్ సెంచరీ సాధించేందుకు మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. ఈ యాత్ర వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రకు సంకేతం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం శ్రీకాకుళం జిల్లా టెక్కలి వద్ద నిర్వహించిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. "సిక్కోలు జనం సింహాల్లా కదిలివచ్చారు. వైఎస్సార్ జిల్లా



## సాయుధ బలగాల్లో మత ఆధారిత జనగణనకు యత్నం

- కాంగ్రెస్‌పై మరో బాంబు పేల్చిన రాజ్‌నాథ్
- లోక్‌సభ ఎన్నికల్లో గెలిస్తే మతపరంగా మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో సంకేతాలిచ్చింది
- రెలిజియస్ మైనారిటీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి, సాయుధ బలగాల్లో మతఆధారిత కులగణన కూడా చేపడితే దేశ ఐక్యత, సమగ్రతకు ఏంతమాత్రం మంచిది కాదు"
- దేశ సాయుధ బలగాల్లో చీలికకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నించాయి



## కులగణన అంటే మోడీ భయపడుతున్నారు

- ఒబిసినని చెప్పుకుని ఇప్పుడు కులమే లేదంటున్నారు
- అధికారంలోకి వచ్చాక కులగణనకే తొలి ప్రాధాన్యం
- కాంగ్రెస్ మేనిఫెస్టో విప్లవాత్మకం.. సంపన్నులతో సమానంగా బడుగులకూ సాయం
- ప్రధాని మోడీ ఆరోపణలకు రాహుల్ గాంధీ కౌంటర్

# వై కాంట్ పులివెందుల?

- సీఎం జగన్‌కు చంద్రబాబు సవాల్
- 175కి 175 స్థానాలు గెలుస్తామన్న సీఎం జగన్
- పులివెందులలో గెలవగలవా? అంటూ చంద్రబాబు సవాల్
- ఏ ముఖం పెట్టుకుని ఓటు అడుగుతావు అంటూ ఎద్దేవా
- అభివృద్ధి చేసే పార్టీలకు ఓటేయాలని పిలుపు



**విజయనగరం**

విజయనగరం జిల్లా నెలిమర్లలో ప్రజాగళం-వారాహి విజయభేరి సభకు టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సభలో చంద్రబాబు ప్రసంగిస్తూ... సీఎం జగన్ కు సవాల్ విసిరారు. ఇవాళ టెక్కలి నియోజకవర్గం అక్కవరంలో మేమంతా సిద్ధం సభలో సీఎం జగన్ ఈసారి ఎన్నికల్లో 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు నేడు నెల్లిమర్ల నుంచి బదులిచ్చారు. ల "జగన్ ఇవాళ కూడా అంటున్నాడు... 175కి 175... 25కి 25 అంటున్నాడు... ఆ 175కి 175 మనవే... ఆ 25కి 25 మనవే... ఇప్పుడు నెల్లిమర్ల నుంచి సవాల్ విసురుతున్నా... వై కాంట్ పులివెందుల? ఏ ముఖం పెట్టుకుని పులివెందులలో ఓటు అడుగుతావు? బాబాయ్ ని



## ముగిసిన రెండో విడత ప్రచారం

- 26న 13 రాష్ట్రాల్లోని 88 లోక్‌సభ స్థానాలకు పోలింగ్
- ఓటింగ్ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా కేంద్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు



## కూటమిలో అంతా బాబు మనుషులే

- కోడలు కొడుకును కంటానంటే అత్త వద్దంటుందా? అంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను ఎవరు మర్చిపోగలరు?: సజ్జల
- ఏపీలో ప్రస్తుతం స్వర్ణయుగం నడుస్తోందన్న సజ్జల
- జగన్ పాలన అన్ని వర్గాల వారు ఎంజాయ్ చేస్తున్నారని వెల్లడి
- మహిళా సాధికారతకు జగన్ పెద్దపీట వేస్తున్నారని వివరణ
- చంద్రబాబు ఇంకా బూజుపట్టిన భావాలతో కొట్టుకుంటున్నారని విమర్శలు
- అధికారంలోకి రాలేమన్న ఫ్రస్ట్రేషన్ తో చంద్రబాబు మాట్లాడుతున్నారు

# నేను మొదటి నుంచి మహిళా పక్షపాతిని

- పూర్తిగా మహిళల కోసమే ఈ సభ ఏర్పాటు చేశాం
- శ్రీకాకుళంలో మహిళా శక్తి సభలో చంద్రబాబు
- అవకాశాలు ఇస్తే మహిళలు రాణిస్తారన్న చంద్రబాబు
- శ్రీకాకుళంలో మహిళలతో టీడీపీ అధినేత ముఖాముఖి కార్యక్రమం
- టీడీపీ మహిళలకు పుట్టినిల్లు అని పేర్కొన్న చంద్రబాబు
- ప్రజల జీవితాలతో చెలగాటమాడిన జలగ.. సైకో జగన్ అంటూ ధ్వజం



**శ్రీకాకుళం**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శ్రీకాకుళంలో మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. టీడీపీ మహిళలకు పుట్టినిల్లు అని అన్నారు. తాను మొదటి నుంచి మహిళా పక్షపాతిని అని పేర్కొన్నారు. మీ కుటుంబాలకు పెద్దకొడుకులా సేవ చేస్తానని చెప్పారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడిన జలగ.. సైకో జగన్ అని ధ్వజమెత్తారు. 'నిత్యావసరాలు సహా అన్నింటి ధరలు పెంచేశారు. మీ జీవితాలను తలకిందులు చేసిన దద్దమ్మ ప్రభుత్వమిది' అని చంద్రబాబు వైసీపీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.

టీడీపీ అధినేత చంద్రబాబు శ్రీకాకుళం నియోజక వర్గం మహిళలతో మహిళా శక్తి సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మహిళా సాధికారత, గతంలో తాము మహిళల కోసం ఏం చేశాము, వచ్చే ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏం చేస్తాము అనే అంశాలను వివరించారు.

# సంపాదకీయం

## ముయిజ్జు జయకేతనం !

ఆదివారం ఏప్రిల్ 19, 2024న జరిగిన మాల్దీవుల పార్లమెంటు ఎన్నికల్లో విజేత చైనా అంటూ 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక శీర్షిక పెట్టింది. దాదాపు అన్ని పత్రికలూ చైనా అనుకూల పార్టీ సూపర్ మెజారిటీ సాధించినట్లు నివేదించాయి. పీపుల్స్ మజ్లిస్ (పార్లమెంటు)లోని 93 స్థానాలకు గాను (ఇది రాస్తున్న సమయానికి అధికారికంగా లెక్కింపు పూర్తి కాలేదు) పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ (పిఎన్‌సి), దాన్ని బలపరుస్తున్న వారికి 75, భారత అనుకూల మాల్దీవియన్ డెమొక్రటిక్ పార్టీకి 15 స్థానాలు వచ్చినట్లు వార్తా సంస్థలు తెలిపాయి. మొత్తం 368 మంది పోటీ చేశారు. వారిలో 130 మంది స్వతంత్రులు కాగా మిగిలిన వారు ఏడు రాజకీయ పార్టీలకు చెందిన వారు. 2019లో జరిగిన ఎన్నికల్లో మాల్దీవుల డెమొక్రటిక్ పార్టీ 45.83 శాతం ఓట్లతో 87 స్థానాలకు గాను 65 తెచ్చుకుంది. ఆ ఎన్నికల నాటికి నూతన పార్టీగా పిఎన్‌సి 6.63 శాతం ఓట్లు, మూడు సీట్లు తెచ్చుకుంది. గతేడాది సెప్టెంబరు 9న జరిగిన ఎన్నికల్లో ఎవరికీ అవసరమైన 50 .శాతంపైగా మెజారిటీ రాకపోవటంతో 30న జరిగిన తుది దఫా ఎన్నికల్లో ఈ పార్టీ నేత మహమ్మద్ ముయిజ్జు 54.04 శాతం ఓట్లతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు, నవంబరు 17న బాధ్యతలను స్వీకరించాడు. అధ్యక్ష ఎన్నికలు, తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలకు ఒక ప్రత్యేకత ఉంది. చిన్నదైనా పెద్దదైనా ఏ దేశంలోనూ విదేశాలతో సంబంధాల ప్రాతిపదికన ఎన్నికలు జరిగిన దాఖలాలు లేవు. చైనా–భారత్ మధ్య పోటీగా ఇక్కడ జరిగాయి. అందుకే అసలు విజేత చైనా అన్నట్లుగా వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. "అధ్యక్ష ఎన్నికలు తమ పౌరుల దేశ భక్తికి ఒక ప్రతిబింబమని, మా ఇరుగు పొరుగు వారు, భాగస్వాములు తమ స్వాతంత్ర్యం, సర్వసత్తాకతను పూర్తిగా గౌరవించాలని ఇచ్చిన ఒక పిలుపు" అని పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు. పార్లమెంటు ఎన్నికలు మరింత తీవ్రంగా జరిగాయి. చైనా బిఆర్ఐ పథకం కింద పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసిన గత ప్రభుత్వంలో గృహశాఖ మంత్రిగా ముయిజ్జు పని చేశాడు. తాను అధికారానికి వస్తే రెండు దేశాల మధ్య మరో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతానని ఎంతో ముందుగానే ప్రకటించాడు. చెప్పినట్లుగానే భిన్నమైన రీతిలో వ్యవహరిస్తున్నాడు. గతంలో మాల్దీవుల్లో ఎవరు అధికారానికి వచ్చినా తొలి విదేశీ పర్యటన భారత్‌తోనే ప్రారంభమయ్యేది. అలాంటిది ముయిజ్జు తొలుత టర్కీ, తరువాత యుఏఇ, చైనా పర్యటించాడు. 2019లో మనదేశంతో కుదుర్చుకున్న జల వాతావరణ (హైడ్రాలజీ) పరిశీలన పథకం నుంచి మాల్దీవులు వైదొలిగింది. అక్కడ ఉన్న కొద్ది మంది మన సైనికులను కూడా దశలవారీ మే 10వ తేదీలో వెనక్కు వెళ్లాలని కోరింది. రద్దీగా ఉండే తూర్పు–పశ్చిమ దేశాల నౌకా రవాణా మార్గంలో మాల్దీవులు కీలకమైన ప్రాంతంలో ఉంది. అమెరికా విశాల మిలిటరీ వ్యూహంలో హిందూ మహాసముద్రం ఎంతో ముఖ్యమైనది. బ్రిటీష్ ఆక్రమించిన మారిషస్‌కు చెందిన డిగో గార్సియా దీవులను అమెరికా తన ఆధీనంలోకి తెచ్చుకొని ఖాళీ చేసేందుకు మొరాయిస్తున్నది. అక్కడ ఒక సైనిక స్థావరాన్ని కూడా నిర్మించింది. మనదేశంలోని కన్యాకుమారికి ఆ దీవులు 1,796 కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. అది మన దేశంతో పాటు పరిసరాల్లోని అన్ని దేశాలకూ ఆందోళన కలిగించే అంశమే. బంగాళాఖాతం, హిందూ మహాసముద్రం, అరేబియా సముద్ర ప్రాంతంలోని కొన్ని దేశాలు అమెరికా పట్టునుంచి విడివడటం, అవి క్రమంగా చైనాకు సన్నిహితం కావటం పశ్చిమ దేశాలకు ఆందోళన కలిగిస్తోంది. తమ విదేశాంగ విధానంలో కొన్ని మార్పులు చేశాం తప్ప ఎవరివైపూ మొగ్గటం లేదని ముయిజ్జు ప్రకటించాడు. మాల్దీవుల ప్రాంతానికి ఉన్న ప్రాధాన్యత కారణంగా 1965లో బ్రిటన్ ఆక్రమణ నుంచి స్వాతంత్ర్యం పొందిన తరువాత మన దేశం అన్ని రంగాలలో దగ్గరయ్యేందుకు చూసింది. 1988లో దాదాపు రెండు వందల మంది తమిళ ఉగ్రవాదులు మాల్దీవులకు వెళ్లి నాటి అధ్యక్షుడు అబ్దుల్ గయూమ్ మీద తిరుగుబాటు చేసి కీలకమైన ప్రాంతాలన్నింటినీ పట్టుకున్నారు. తమను అదుకోవాలని అనేక దేశాలను గయూమ్ కోరినా ఎవరూ ముందుకు రాలేదు. భారత్ స్పందించింది, ఆపరేషన్ కాక్టస్ పేరుతో కుట్రను విఫలం చేసి అనేక మంది కుట్రదారులను కాల్చి చంపి, కొందరిని బందీలుగా పట్టుకుంది. అప్పటి నుంచి సంబంధాలు మరింతగా బలపడ్డాయి. తరువాత జరిగిన పరిణామాల్లో దీవుల ఆర్థిక సమస్యలను, పౌరుల జీవితాలను మెరుగుపరచటంలో పాలకుల వైఫల్యం కారణంగా జనంలో అసంతృప్తి తలెత్తింది. సరిగ్గా అదే సమయంలో చైనా తన బిఆర్ఐ పథకాన్ని ముందుకు తెచ్చింది. ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్, అమెరికా, ఇతర పశ్చిమ దేశాల మాదిరి కఠినమైనవి కాకుండా సాధారణ షరతులతో ప్రాజెక్టులకు చైనా రుణాలు ఇచ్చింది. దాంతో 2013లో అధికారానికి వచ్చిన అబ్దుల్లా యామిన్ చైనాతో సంబంధాలను పెంచుకున్నాడు. 2018లో గెలిచిన ఇబ్రహీం సాలి భారత్‌కు పెద్ద పీట అనే విధానంతో మన దేశానికి సన్నిహితంగా భాగస్వామ్య ఒప్పందాలను చేసుకున్నాడు. అది ఎన్నికల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్షాలుగా ఉన్న మాల్దీవుల ప్రోగ్రెసివ్ పార్టీ, పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ ఒక కూటమిగా ఏర్పడి "భారత్‌ను బయటకు పంపాలి (భారత్ అవుట్)" అనే నినాదమిచ్చాయి. మన దేశం అనుసరించిన కొన్ని విధానాలు, అంతర్గత వ్యవహారాల్లో జోక్యంతో జనంలో ఉన్న భారత వ్యతిరేక మనోభావాలు కూడా దీనికి దోహదం చేశాయి. మన దేశానికి చెందిన జిఎంఆర్ కంపెనీ మాలెలోని విమానాశ్రయ అభివృద్ధి నిర్వహణ బాధ్యతలు తీసుకుంది. విదేశీ ప్రయాణీకులతో పాటు మాల్దీవుల పౌరుల మీద అభివృద్ధి పన్ను విధించటంతో అక్కడ వ్యతిరేకత వెల్లడైంది. దాని వెనుక మాజీ అధ్యక్షుడు నషీద్ మద్దతు ఉందని జనం భావించారు. అవినీతి ఆరోపణల కేసులో అరెస్టు కాకుండా తప్పించుకొనేందుకు అతగాడు భారత రాయబార కార్యాలయంలో ఆశ్రయం పొందాడు. అది కూడా జనంలో మనదేశం మీద వ్యతిరేకత పెరిగేందుకు దోహదం చేసింది.

అధ్యక్షుడు ముయిజ్జు అనుసరిస్తున్న విధానాలతో విభేదించిన ప్రతిపక్షం పార్లమెంటులో తనకు ఉన్న మెజారిటీని ఆధారం చేసుకొని అభిశంసన తీర్మానం ద్వారా తొలగించేందుకు కూడా చూసింది. తాజా ఎన్నికల్లో అధికార పక్షం నాలుగింట మూడు వంతులకు పైగా స్థానాలు సాధించటంతో అలాంటి ముప్పు తొలగటమే గాక అధ్యక్షుడికి మరింత పట్టు దొరికింది. జనవరిలో చైనా పర్యటన జరిపిన ముయిజ్జు అనేక ఒప్పందాలు చేసుకున్నాడు. ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలను జనం బలపరిచినట్లు ఫలితాలు స్పష్టం చేశాయి. ఇంతవరకు మన దేశ పర్యటనకు రాలేదు. మాల్దీవులకు భారత్ స్నేహ హస్తం చాచేందుకు విముఖత చూపితే చైనాపై మరింతగా ఆధారపడతారని అంతర్జాతీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. మాల్దీవులకు పర్యాటకులు వెళ్ల వద్దని అధికారికంగా మన ప్రభుత్వం చెప్పకపోయినా జరిగిన పరిణామాలను చూస్తే నష్టం జరిగిందన్నది స్పష్టం. హనైమధూ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌తో సహా అనేక మౌలిక సదుపాయాల అభివృద్ధి పథకాలలో దాదాపు వెయ్యి కోట్ల రూపాయల వరకు మన దేశం పెట్టుబడులు ఉన్నాయి. వాటికి ఎలాంటి ముప్పు రాదు. మాల్దీవు ఎన్నికల్లో చైనా–భారత్‌లతో సంబంధాల గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అంత మాత్రాన వెల్లడైన తీర్పును ఆ ఒక్క అంశానికే ఆపాదించటం, మన దేశానికి వ్యతిరేకంగా పరిగణించాల్సిన అవసరం లేదు. అభివృద్ధి పథకాలకు పెట్టుబడులు కావాలని కోరినపుడు అనేక పశ్చిమ దేశాలు అక్కడ హక్కులకు భంగం కలిగించే పాలకులు వున్నారంటూ నిరాకరించాయి.

ఆ సమయంలో చైనా ముందుకు వచ్చింది. హక్కులు, పాలన అనేది ఆయా దేశాల అంతర్గత వ్యవహారాలు, వాటికి పెట్టుబడులను ముడి పెడితే రాజకీయ పరిణామాలు, పర్యవసానాలు ఎలా ఉండేది చెప్పలేము.

# మలేరియా రహిత భారతాన్ని నిర్మించలేమా...!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచవ్యాప్తంగా ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు 2007 నుంచి 25 ఏప్రిల్ రోజున 'ప్రపంచ మలేరియా దినం' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. 2000 సంవత్సరం నుంచి మలేరియా నిర్మూలన, రోగ నిర్ధారణ, వైద్యరంగాల్లో ప్రపంచ దేశాలు గుణాత్మక ఫలితాలను సాధించి పిల్లలతో పాటు పెద్దలను మలేరియా నుంచి కాపాడటం జరుగుతోంది. ప్రతి ఏట ప్రపంచవ్యాప్తంగా 106 దేశాల్లో 3.3 బిలియన్ల మలేరియా అంచన ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. 2021లో విశ్వవ్యాప్తంగా 6.27 లక్షల మలేరియా కారణ మరణాలు జరుగుతుండడం విచారకరం. గత రెండు దశాబ్దాలుగా 7 మిలియన్ల ప్రజలను మలేరియా నుంచి కాపాడటం, ఒక బిలియన్ జనులకు మలేరియా సోకకుండా జాగ్రత్తలు చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రపంచ మలేరియా దినం –2024 నినాదంగా 'మలేరియా నిర్మూలనలో ప్రపంచవ్యాప్తంగా సమానంగా మార్పు దిశగా వేగవంతమైన అడుగులు' అనే అంశాన్ని తీసుకొని సామాన్యులకు అవగాహన కల్పిస్తున్నారు. రాబోయే రోజుల్లో దాదాపు అన్ని ప్రపంచ దేశాలు 'జీరో మలేరియా' దేశాలుగా రూపాంతరం చెందే దిశలో అడుగులు వేయడం సంతోషదాయకం.

దక్షిణ ఆఫ్రికా దేశాల్లో మలేరియా ముప్పు:

ప్లాస్మోడియం పరాన్నజీవి వల్ల సంక్రమించే మలేరియా ప్రాణాంతకమైన వ్యాధిగా గుర్తించబడింది. ఆడ అనాఫిలిస్ దోమ కాటు వల్ల మానవులకు సోకే మలేరియా వల్ల అభివృద్ధి చెందుతున్న భారత్ లాంటి అధిక జనాభా కలిగిన దేశాల్లో ప్రమాదకరంగా మారడం విచారకరం. విశ్వవ్యాప్తంగా గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా 229 మిలియన్ల ప్రజలు కొత్తగా మలేరియా బారిన పడుతున్నారని 'ప్రపంచ మలేరియా నివేదిక–2020' తేల్చింది. 2019లో 4.09 లక్షల మలేరియా మరణాలను ప్రపంచవ్యాప్తంగా గమనించారు. ప్రపంచ మలేరియా నివేదిక ప్రకారం 2021 ప్రకారం ప్రపంచ మలేరియా కేసుల్లో 95 శాతం ఆఫ్రికా దేశాల్లోనే బయట పడటమా కాకుండా 96 శాతం మరణాలు రికార్డు కావడం జరిగింది.

మలేరియా రహిత దేశాలు:

ప్రపంచ దేశాలు మలేరియా నిర్మూలనకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నాయని, కొన్ని దేశాలు 'మలేరియా రహిత దేశాలు'గా ప్రకటించబడ్డాయని ఐక్యరాజ్యసమితి అభినందన పూర్వకంగా హర్షాన్ని వ్యక్తం చేసింది. వరుసగా 3 ఏండ్ల పాటు మలేరియా కేసులు నమోదుకాని దేశాలను 'మలేరియా రహిత దేశాలు'గా ఐరాస ప్రకటిస్తున్నది. 2007లో యూఏఈ, 2016లో శ్రీలంక లాంటి 9 దేశాలు, నేడు 43 దేశాలను ఐరాస జీరో మలేరియా దేశాలుగా ప్రకటించింది. 2025 నాటికి మరి కొన్ని దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు పటిష్టమైన కార్యాచరణ అమలు పరుస్తున్నాయి. 2019లో మలేరియా కేసులు బయట పడుతున్న 87 దేశాల్లో 46 దేశాలు 10 వేల కన్న తక్కువ కేసులను నమోదు చేశాయని, 2000లో 26 దేశాలు మాత్రమే ఉన్నాయని ఐరాస గుర్తు చేసింది. 2020 నాటికి మరో 24 దేశాలు గత 3 ఏండ్లుగా మలేరియా కేసులు నమోదు కాలేదని, వీటిలో 11 దేశాలు మలేరియా రహిత దేశాల జాబితాలో చేరాయని వివరించింది. చైనా, ఇరాన్, మలేషియా లాంటి మరో 8 దేశాలు 2020 నాటికి 'జీరో మలేరియా' దేశాలుగా గుర్తించబడినవి. భూటాన్, కోస్టారికా, నేపాల్‌లు ఏడాదికి 100 లోపు కేసుల నమోదుతో మలేరియా రహిత దేశాల జాబితాలో చేరేందుకు సిద్ధంగా ఉన్నాయి.

భారత్‌లో మలేరియా కేసులు:

1947లో భారత్ జనాభా 330 మిలియన్లు ఉండగా, అందులో ప్రతి ఏటా 75 మిలియన్ల ప్రజలకు మలేరియా సోకడం జరిగింది. ప్రపంచ మలేరియా కేసుల్లో 3 శాతం వరకు భారత్‌లో నమోదు అవుతున్నాయి. 1994లో కేసుల సంఖ్య 2.51 మిలియన్, మరణాలు 0.99 మిలియన్ గుర్తించారు. 2019లో 2.86 లక్షల కేసులు నమోదు కాగా, అక్టోబర్–2020 వరకు 1.57 లక్షల మలేరియా కేసులు నమోదైనాయి. 2000లో 29,500 మరణాలు నమోదు కాగా 2019లో మలేరియా మరణాల సంఖ్య గణనీయంగా పడిపోయి 7,700 లకు చేరడం శుభ పరిణామంగా గుర్తించారు. ఇండియాలో మలేరియా లాంటి 'వాహక జీవి ద్వారా కలిగే వ్యాధి (వెక్టర్ బార్న్ డిసీజెస్)' జాబితాలో డెంగ్యూ, ఫైలేరియాసిస్, కాలా–అజర్, జపనీస్ ఎన్సిఫలైటిస్, చికెన్ గున్యా లాంటి ప్రమాదకర రోగాలు దేశ వైద్యరంగానికి సవాళుగా నిలిచాయి. ఐరాస రూపొందించిన 'ప్రపంచ మలేరియా నివేదిక–2020' గణాంకాల ప్రకారం ఇండియాలో మలేరియా నివారణ చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని తేల్చింది. 2018 గణాంకాలతో పోల్చితే 2019లో మలేరియా కేసులు 21.3 శాతం, మరణాలు 20 శాతం తగ్గాయని తెలుస్తున్నది. ఇండియాలో 2000–19 మధ్య రెండు దశాబ్దాల కాలంలో మలేరియా కేసులు 83.34 శాతం, మరణాలు 92 శాతం తగ్గడంతో 'మిలినియమ్ డెవలప్‌మెంట్ గోల్స్ – 6' సాధించటంలో సఫలమైనట్లు గమనించారు. మన దేశంలో పశ్చిమ బెంగాల్, ఝార?ండ్, ఛత్తీస్‌గఢ్, యంపీల్లో అధిక మలేరియా కేసులను గమనించి, 'హై బర్డన్ టు హై ఇంపాక్ట్' ప్రణాళికలను అమలుపరిచారు.

మలేరియా రహిత భారతం సాధ్యమా ?


2027 నాటికి ఇండియాను 'మలేరియా రహిత దేశం'గా ప్రకటించడానికి అనేక పటిష్ట కార్యక్రమాలను ప్రభుత్వాలు చేపట్టడం జరుగుతోంది. మలేరియాకు కారణమైన దోమ కాటును నివారించడం ప్రథమ కర్తవ్యంగా బావించాలి. దోమ కాటు నివారణకు దోమ తెరలు, దోమలను వికర్షించే క్రీమ్‌లు/ద్రవాలు/కాయిల్స్/మ్యాట్స్ వాడటం, శరీర అవయవాలు కప్పుకునేలా దుస్తువులు ధరించడం, డోర్‌లకు నెట్స్ అమర్చుకోవడం లాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మురికి నీటి నిల్వలు లేకుండా స్వచ్ఛ భారత్ నిర్వహించడం లాంటివి మలేరియా నిర్మూలనకు దోహదపడతాయి. మలేరియా నివారించదగిన వ్యాధి. సరైన అవగాహనతో అడ్డుకట్ట వేయడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. మలేరియా సోకినా భయపడకుండా అందుబాటులో ఉన్న సరైన చికిత్సతో సకాలంలో వైద్య సలహాలు తీసుకుంటే ప్రాణాపాయం తప్పుతుంది. కరోనా విపత్తు విజృంభనతో మలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం చెల్లించాల్సి రావచ్చని మరువరాదు.

మలేరియా కట్టడి మార్గాలు:

దశాబ్దాలుగా మానవాళిని పట్టి పీడిస్తున్న భయంకర మలేరియా వ్యాధిని కట్టడి చేయడానికి అంతర్జాతీయ సమాజం నడుం బిగించడం సంతోషదాయకం. మలేరియా నివారణకు వివిధ దేశాలు వివిధ రకాలైన కార్యాచరణలను అమలు పరచడంలో సఫలీకృతం కావడం గమనిస్తున్నాం. మలేరియా కట్టడికి ప్రభుత్వాల రాజకీయ నిర్ణయాలు ప్రధానమైనవిగా గుర్తించారు. మలేరియాను సమర్థవంతంగా కట్టడి చేయడానికి దోమల నిర్మూలన, పరిసరాల పరిశుభ్రత, వ్యాధి నిర్ధారణ మరియు సరైన చికిత్సల పట్ల ప్రభుత్వాలు సకారాత్మక చర్యలు తీసుకోవడంతో పాటుగా అవసర నిధుల కేటాయింపు సమయానుకూలంగా జరగాలి. మలేరియాకు చికిత్స కన్న నివారణే సులభమని గమనిస్తూ, మలేరియా రహిత భారతదేశ నిర్మాణంలో మనందరం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని సుసాధ్యం చేద్దాం.

# రేడియో ఆవిష్కర్త మార్కోనీ

గుగ్లి ఎల్మో జియోవన్ని మారియా మార్కోనీ (1874 ఏప్రిల్ 25 – 1937 జూలై 20) ఇటాలియన్ ఆవిష్కర్త, ఎలక్ట్రికల్ ఇంజనీర్. అతను సుదూర ప్రాంతాలకు రేడియో ప్రసారాలు పంపుటకు, రేడియో టెలిగ్రాఫ్ వ్యవస్థను అభివృద్ధి చేయుటలో పితామహుడుగా గుర్తింపు పొందాడు. అతను రేడియో యొక్క ఆవిష్కర్త. 1909 లో కార్ల్ ఫెర్డినాండ్ బ్రాన్ తో కలసి వైర్?లెస్ టెలిగ్రాఫీ అనే అంశంపై భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి తీసుకున్నాడు. 1897 లో బ్రిటన్ లో వైర్?లెస్ టెలిగ్రాఫ్, సిగ్నల్ కంపెనీకి వ్యవస్థాపకునిగా ఉన్నాడు. అతను ఇతర భౌతిక శాస్త్రవేత్తల ప్రయోగాలను ఆధారంగా చేసుకొని రేడియో అనే కొత్త ఆవిష్కరణ చేసి వ్యాపార రంగంలో ఘనవైన విజయాన్ని సాధించాడు.రేడియో అనేది విద్య స్థాయి, సామాజిక, ఆర్థిక స్థితి, లింగం వయస్సుతో సంబంధం లేకుండా ప్రపంచ వ్యాప్తంగా చాలా మందికి చేరే మాస్ మీడియా. కాంతి వేగ పౌనఃపున్యాలతో విద్యుత్ అయస్కాంత తరంగాలను మాడ్యులేషన్ చేయటం ద్వారా తీగల ఆధారము లేకుండా గాలిలో శబ్ద సంకేతాలను ప్రసారం చేయు ప్రక్రియను దూర శ్రవణ ప్రక్రియ అంటారు. ఇలాంటి ప్రసారాలను వినటానికి ఉపయోగించే సాధనాన్ని రేడియో అంటారు. సమాచారాల చేర వేత కోసం గతంలో చాలామంది చేసిన ప్రయోగాలన్నీ మార్కోనీ పరిశోధనలకు దోహద పడ్డాయి. మార్కోని 1874 ఏప్రిల్ 25 లో ఇటలీ దేశంలోని బొలొగ్నాలో అన్నీ జేమ్?సన్, గుసెప్ మార్కోనీ దంపతులకు జన్మించాడు. విద్యార్థి దశలో మార్కోనీ పరిశోధనల పట్ల మక్కువ చూపించేవాడు. తన తల్లిదండ్రులచే నియమించబడిన ప్రైవేట్ ఉపాధ్యాయుల నుండి ఇంట్లో రసాయనశాస్త్రం, గణితం, భౌతిక శాస్త్రాలను నేర్చుకున్నాడు. లివోర్నోలోని ఉన్నత పాఠశాల భౌతిక ఉపాధ్యాయుడు ప్రొఫెసర్ విన్సెంజో రోసా 17 ఏళ్ల మార్కోనీకి భౌతిక దృగ్విషయాల ప్రాథమిక విషయాలను, అలాగే విద్యుత్తుపై కొత్త సిద్ధాంతాలను నేర్పించాడు. 18 యేళ్ళ వయస్సులో అతను తిగిరి బోలోగ్నాకు తిరిగి వచ్చాడు. 1890 ల ప్రారంభంలో, అతను "వైర్‌లెస్ టెలిగ్రాఫీ" అనే ఆలోచనపై పనిచేయడం ప్రారంభించాడు, అంటే ఎలక్ట్రిక్ టెలిగ్రాఫ్ ఉపయోగించిన వైర్లను కనెక్ట్ చేయకుండా టెలిగ్రాఫ్ సందేశాలను ప్రసారం చేయడం. బోలోనా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ రీగ్ అధ్వర్యంలో ఇరవయ్యేళ్ళ యువకుడు మార్కోనీ కొన్ని నెలల పాటు కృషి చేశాడు. తల్లిదండ్రులతో బాటు నివసిస్తున్న తన ఇంటి పై అంతస్తు లోనే అతని ప్రయోగశాల ఉండేది. 1888 లో, విద్యుదయస్కాంత వికిరణాన్ని ఉత్పత్తి చేయగలవచ్చునని, గుర్తించగలమని నిరూపించాడు. ఒకరోజు అర్ధరాత్రి సమయంలో తల్లిని నిద్రలేపి ఓ తమాషా చూపిస్తానని పైకి తీసుకెళ్ళాడు. ఒకచోట మోర్స్ కీ 12 అడుగుల దూరంలో ఎలక్ట్రిక్ బెల్ ని అమర్చాడు. కీని నొక్కినప్పుడల్లా గంట మోగడం ప్రారంభించింది. మధ్యలో తీగలు లేకపోయినా గంట మోగటం ఆశ్చర్య పరిచింది. వైర్ లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం గొప్ప చారిత్రాత్మక



సంఘటన అని చాలాకాలం తరువాత మార్కోనీ తల్లి గ్రహించ గలిగింది. మార్కోనీ క్రమంగా సంకేతాలు వెళ్ళగలిగే దూరాన్ని పెంచుతూ పోయాడు. ఓ చిన్న గుట్ట ఆవలిపైపు దాకా సంకేతాలు వెళ్ళగలిగాయి. సంకేతం ఆవలి వైపున చేరగానే దాన్ని గుర్తించానని తెలియ జేయడానికి గాను ఆయన తమ్ముడు గుట్టపై నిలబడి నాట్యం చేసేవాడు. క్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసరించేలా చేయడంలో మార్కోనీ కృతకృత్యుడయ్యాడు. 1898 వేసవిలో సముద్ర మధ్యంలో జరిగిన పడవ పందేల గురించి ఎప్పటికప్పుడు వార్తలు పంపడానికి డబ్లిన్ వార్తా పత్రిక మార్కోనీని నియమించింది. ఆయన సముద్ర తీరంలో గ్రాహకాన్ని అమర్చి, వైర్ లెస్ ప్రసారిణిని ఓ పడవలో ఉంచుకొని బయలు దేరాడు. వార్తలను వైర్ లెస్ ద్వారా సముద్ర తీరానికి పంపితే, అక్కడి నుంచి వార్తా పత్రిక కార్యాలయానికి టెలిఫోన్ ద్వారా చేర వేశారు. వైర్ లెస్ ద్వారా పంపబడిన మొట్టమొదటి పత్రికా వార్త ఇదే. వేల్స్ రాకుమారుడు ఒకసారి విహార నౌకలో వెడుతూ వైట్ దీవుల కావల జబ్బు పడ్డాడు. కుమారుని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటి కప్పుడు తెలుసు కోవాలని విక్టోరియా రాణి సంకల్పించింది. వెంటనే మార్కోనీని అభ్యర్థించగా అతడు వైర్ లెస్ పరికరాలను నెలకొల్పి, 16 రోజుల పాటు నిర్విరామంగా వార్తలను చేరవేసే ఏర్పాటు చేశాడు. మొత్తం 150 టెలిగ్రాంలు అటూ, యిటూ ప్రసారం చేయబడ్డాయి. 1909 లో రెండు పడవలు సముద్ర మధ్యంలో ఢీ కొన్నాయి. వైర్ లెస్ ద్వారా తీరానికి సమాచారం వెంటనే అందించక పోయి ఉంటే 1700 మంది ప్రయాణీకులు మునిగిపోయే వారు. 1912 ఏప్రిల్ లో టైటానిక్ అనే ఓడ సముద్ర మధ్యంలో ఓ మంచు కొండను ఢీకొంది. ఓడ మునిగి పోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్ లెస్ ద్వారా %యీూ% సంకేతాలను అనేక సార్లు పంపించాడు. ఫలితంగా 700 మందిని రక్షించటానికి వీలైంది. 1907 లో బ్రిటిష్ నావికాదళానికి చెందిన ఓడలు ప్రపంచ పర్యటన చేస్తున్న సందర్భంగా జాతీయ గీతం వాద్యాలాపనను ఒక ఓడ నుండి మరో ఓడకి ప్రసారం చేసుకో గలిగారు. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో సముద్ర తీరం నుంచి 30 మైళ్ల దూరంలో ఉండే యుద్ధనౌకకు వైర్ లెస్ ద్వారా మార్కోనీ సందేశం పంపించ గలిగాడు. మార్కోనీ రేడియో ప్రసారానికి సంబంధించిన పరిశోధనల్ని అవిశ్రాంతంగా కొనసాగించాడు. లిస్బన్ వద్ద సముద్ర తీరంలో వైర్ లెస్ పరికరాల్ని అమర్చి 300 మైళ్ళ దూరం దాకా సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. కొన్ని నెలల లోపే ప్రపంచంలో కెల్లా తొలి ప్రసార కేంద్రం (%ఎతీశ్రీుఎ ఝుర్‌అస్త్ర ర్ఫ్‌అశీఅ%) పిట్స్ బర్గ్ లో స్థాపించ బడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడన్న వార్తను తొలి ప్రసారంలో ప్రకటించటంతో 1920 నవంబరు 2 వ తేదీన కార్యక్రమాలు ప్రారంభ మైనాయి. 1922 మే నెలలో 100 వాట్ల సామర్థ్యం గల రేడియో ప్రసార కేంద్రాన్ని లండనులో స్థాపించారు. 1922 నవంబరులో బ్రిటనులో ప్రసార హక్కులు గల ఏకైక సంస్థ బి.బి. సి. నవంబరు 14 నుంచి లండను కేంద్రం రోజువారీ ప్రసారాలు ప్రారంభించింది. అమెరికా బెల్ టెలిఫోన్ ప్రయోగ శాలల్లో పనిచేసే పరిశోధక బృందం తొలి ట్రాన్సిస్టర్ 1948 లో తయారు చేసింది. బాంబే ప్రెసిడెన్సీ రేడియో క్లబ్, ఇతర రేడియో క్లబ్‌ల కార్యక్రమాలతో బ్రిటిష్ రాజ్ సమయంలో జూన్ 1923 లో భారత దేశంలో ప్రసారం ప్రారంభమైంది. 1927 జూలై 23 న జరిగిన ఒక ఒప్పందం ప్రకారం, ప్రైవేట్ ఇండియన్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ లిమిటెడ్ (ఐబిసి) రెండు రేడియో స్టేషన్లను నిర్వహించడానికి అధికారం ఇచ్చింది: 1927 జూలై 23 న ప్రారంభమైన బొంబాయి స్టేషన్, కలకత్తా స్టేషన్ 1927 ఆగస్టు 26 న ప్రారంభమైంది. 1930 మార్చి 1 న కంపెనీ పరిసమాప్తిలోకి వెళ్లింది. ప్రభుత్వం ప్రసార సదుపాయాలను స్వాధీనం చేసుకుంది, 1930 ఏప్రిల్ 1 న రెండు సంవత్సరాల పాటు ప్రయోగాత్మక ప్రాతిపదికన ఇండియన్ స్టేట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీస్ ను ప్రారంభించింది. 1936 జూన్ 8 న ఆల్ ఇండియా రేడియోగా మారింది.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# రఫాపై ధ్వంస రచన

అనుకున్నంతా అయ్యింది. గాజా నగరాన్ని సర్వనాశనం చేసిన ఇజ్రాయెల్ సేనలు రఫా నగరంపై ధ్వంస రచన ప్రారంభించాయి. అమాయకుల ప్రాణాలు హరిస్తూ, ఆసుపత్రులను కూలుస్తూ, భవంతులను నేలమట్టం చేస్తూ పైశాచికంగా ప్రవర్తిస్తున్న ఇజ్రాయెల్‌కు ముకుతాడు వేసేవారు కనుచూపు మేరలో కనిపించడం లేదు. హమాస్ చెరలో ఉన్న తమ బందీలను విడిపించుకోవడానికి సామదానభేదోపాయాలు ఉండగా, వాటిని కాదని దండోపాయమొక్కటే మార్గమంటూ ఆ దేశ ప్రధాని నెతన్యాహు కరాఖండిగా చెప్పడాన్ని చూసి మానవతావాదులు సిగ్గుతో తలదించుకుంటున్నారు. రాబో యే రోజుల్లో దాడులు మరింత ఉధృతం చేస్తామని, హమాస్ మెడలు వంచాలంటే ఇదొక్కటే మార్గమని ఆయన నిస్సిగ్గుగా చెబుతున్నారు. గాజా నగరంపై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమయ్యాక దాదాపు సగం మంది రఫా నగరానికి వలసపోయారు. గాజాస్ట్రిప్ కు దక్షిణాన ఈజిప్టు సరిహద్దుల్లో ఉన్న ఈ నగర జనాభా 23 లక్షలు. ఇందులో సగం మంది ఇజ్రాయెల్ దాడులకు భీతిల్లి, గాజానుంచి వలస వచ్చినవారే. వలస జనాభాతో కిటకిటలాడుతున్న రఫాపై దాడులు చేయొద్దని ప్రపంచ దేశాలు హెచ్చరిస్తున్నా ఇజ్రాయెల్ పెడచెవిన పెడుతోంది. రఫాపై శనివారం నాటి రాత్రి జరిగిన బాంబుల దాడిలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది చిన్నారులు బలైపోయారు. అదే రోజు మరొక సంఘటనలో బాంబు పేలుడు ధాటికి ఓ నిండు గర్భిణి కన్నుమూసింది. అయితే ఆమె గర్భంలోని చిన్నారిని వైద్యులు కాపాడగలిగారు. ఏడో నెలలోకి ప్రవేశించిన ఇజ్రాయెల్– హమాస్ యుద్ధకాండలో 34 వేల మంది పాలస్తీనియన్లు అసువులు బాశారు. ఇంత మంది అమాయకులు బలైపోతున్నా ఇజ్రాయెల్ యుద్ధకాంక్ష రోజురోజుకూ పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు. ఒకవైపు హమాస్ తో ప్రత్యక్ష యుద్ధానికి దిగిన ఇజ్రాయెల్ తాజాగా చోటు చేసుకున్న పరిణామాలతో ఇరాన్ తోనూ కయ్యానికి కాలుదువ్వుతోంది. డమాస్కస్ లోని తమ కార్యాలయంపై జరిగిన దాడులకు ఇజ్రాయెల్ కారణమంటూ ఈనెల రెండో వారంలో ఆ దేశంపైకి ఇరాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడికి దిగింది. ఇందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ కూడా ప్రతి దాడులకు పాల్పడింది. ఈ సంఘటనలతో ఇంతవరకూ ఈ రెండు దేశాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధంలా ఉన్న పరిస్థితి తీవ్రరూపం దాల్చింది. దరిమిలా క్రమేణా పశ్చిమాసియా అంతటా యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఇజ్రాయెల్ దుందుడుకు వైఖరికి అడ్డుకట్ట వేయడంలో అమెరికా నామమాత్రపు పాత్ర పోషించడాన్ని మానవతావాదులు, హక్కుల సంఘాలు తప్పుపడుతున్నాయి. ఆరేడు దశాబ్దాలుగా అమెరికా– ఇజ్రాయెల్ స్నేహబంధం అవిచ్ఛిన్నంగా కొనసాగుతోంది. పశ్చిమాసియాలో అమెరికా నుంచి అధిక మొత్తంలో ఆర్థిక, సైనిక సహాయాన్ని పొందుతున్న దేశం ఇజ్రాయెల్ మాత్రమే. హమాస్‌ను తుదముట్టించే నెపంతో అమాయక జనం ప్రాణాలను ఇజ్రాయెల్ హరిస్తున్నా అమెరికా మొసలి కన్నీరు కారుస్తోందే తప్ప యుద్ధ విరమణ కోసం కార్యాచరణకు దిగింది లేదు. పైపెచ్చు, రఫాపై ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన రోజునే 26 బిలియన్ డాలర్ల ఆర్థిక ప్యాకేజీకి అమెరికా ప్రతినిధుల సభ ఆమోదముద్ర వేసి, మిత్రదేశంపట్ల తమ ఉదారతను చాటుకుంది. ఇందులో యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజా కు మానవతా సహాయం కింద కంటితుడుపుగా 9 బిలియన్ డాలర్లను కేటాయించడం గమనార్హం. ఇజ్రాయెల్–పాలస్తీనా మధ్య ఏడు దశాబ్దాలుగా రగులుతున్న వివాదం ఒక్క రోజులో ముగిసేది కాదు. గతంలో కుదిరిన శాంతి ఒప్పందాలు సైతం చెల్లుబాటు కాని నేపథ్యంలో ఇప్పటికిప్పుడు పరిష్కార మార్గాన్ని కనుగొనడం అసాధ్యమే. అయితే మరింత మంది అమాయకులు బలి కాకుండా ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధానికి తాత్కాలికంగానైనా ఓ పరిష్కారాన్ని కనుగొనడం ప్రపంచ దేశాల బాధ్యత.

గాజాలో యుద్ధ విరమణ కోసం ఖతార్, ఈజిప్టు వంటి దేశాలు చేస్తున్న ప్రయత్నాలకు ఇజ్రాయెల్ మిత్రదేశాల నుంచి సహకారం అందడం లేదు. రంజాన్ మాసం మొదలు కావడానికి ముందే తాత్కాలిక యుద్ధ విరమణకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ నేపథ్యంలో తమ చర్చలకు సహకారం అందించాలంటూ ఖతార్ ప్రధాని చేసిన విజ్ఞప్తికి అమెరికా, మిత్ర దేశాలు సానుకూలంగా స్పందించేలా ఐక్యరాజ్య సమితి ఒత్తిడి తేవడం ఆవశ్యకం. బందీల విడుదల విషయంలో మంకుపట్టు పట్టిన హమాస్‌కు ముకుతాడు వేసేందుకు ఇరాన్, లెబనాన్ పూనుకోవాలి. 'శాంతి కావాలనుకుంటే మిత్రులతో కాదు, శత్రువులతో చర్చించు' అన్న మానవ హక్కుల నేత డెస్మండ్ టుటూ మాటలను ఈ సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకోవలసిన అవసరం ఉంది. అమెరికా వంటి అగ్రదేశాలు స్వార్థప్రయోజనాలను విడనాడి, యుద్ధ పిపాసి ఇజ్రాయెల్ ను కట్టడి చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తే గాజాస్ట్రిప్ కు కొంతలోకొంతైనా ఉపశమనం లభిస్తుంది.

# పీర్జాదిగూడలో సునీత మహేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు

-తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం ప్రారంభం
-రికార్డు మెజార్టీతో సునీత మహేందర్ రెడ్డిని గెలిపిస్తాం
-ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలి
-కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి









మేడిపల్లి ,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో బుధవారం పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచార కార్యక్రమం ప్రారంభించారు ఈ నేపథ్యంలో పీర్జాదిగూడ 1వ డివిజన్ లోని ఏవీ ఇన్ఫ్రైడ్ లో గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుదీర్ రెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్నం సునీత మహేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏవీలో గల విజయగణపతి మరియు పురాతన శివాలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించడం శుభ పరిణామం అని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ఆరు గ్యారెంటీలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ.... మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో సునీత మహేందర్ రెడ్డిని రికార్డు స్థాయి మెజార్టీతో గెలిపిస్తామని అందుకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,కో ఆప్షన్ మెంబర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సంపేట పలు శుభకార్యాలకు హాజరైన పెద్ది సుదర్శన్ రెడ్డి.



నర్సంపేట,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని దాడ్వాయి సంఘం జిల్లా నాయకులు ఈటెల దేవేందర్ రమాదేవి దంపతుల కుమారుడు సహిప్రీతం సౌజన్య ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. నర్సంపేట పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ మహిళా నాయకురాలు శ్రీమతి. చింతల విజయరాణి సోదరుడు అనిల్ మాధవి ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. నర్సంపేట మండలం మహేశ్వరం గ్రామానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య అనూష రాజేందర్ దంపతుల కుమార్తెలు ఆరుహి, రిశిక ల కర్ణ వేదన (చెవులు కుట్టించే) వేడుకకు హాజరై వారిని దీవించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ భాద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన బదులు ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు.



నర్సంపేట ,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో వేముల సుదర్శన్ గౌడ్ అనిత దంపతుల కుమార్తె సాయి కీర్తన మనోజ్ కుమార్ గౌడ్ మరియు దేశి రాము స్వరూప దంపతుల కుమారుడు దేశ సాయి పటేల్ అక్షర, దంపతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆశీర్వదించిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్రావు, నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ సంధ్య, మాజీ వార్డ్ నెంబర్ గాజుల రమేష్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య , కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకట్ గౌడ్ ఎన్ ఎస్ బి ఐ ప్రెసిడెంట్ ఉత్తమ్ కుమార్ 22వ యూత్ ప్రెసిడెంట్ జీజుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో స్నేహ విద్యార్థుల ప్రభంజనం



మెదక్, ( 2024 ఏప్రిల్ 24 వుదయం ప్రతినిధి ) : నిన్నటి రోజున విడుదలైన ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలను రామాయంపేట డివిజన్ లోని ప్రైవేట్ విద్యాసంస్థలలో ఆరు గ్రూపులకు గాను ఐదు గ్రూపులను కైవసం చేసుకుని అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ , కళాశాల కరస్పాండెంట్ వలిశెట్టి సత్యనారాయణ అభినందించడం జరిగింది. ఇంటర్ సెకండియర్ ఎంపీసీ విభాగంలో మర్కు శ్రీనిధి 1000 మార్కులకు గాను 956 మార్కులు సాధించి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది. బైపీసీ విభాగంలో పిట్ల అంజలి 1000 మార్కులకు గాను 952 మార్కులు సాధించి డివిజన్ రెండవ ర్యాంక్ సాధించడం జరిగింది. సీఈసి విభాగంలో ఎస్.కె అమీనా 1000 మార్కులకు గాను 881 మార్కులు సాధించి డివిజన్ ఫస్ట్ ర్యాంక్ సాధించడం జరిగింది అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో మర్కు శ్రీజ శ్రీ 470 మార్కులకు గాను 446 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది బైపిసి విభాగంలో అంచల్ సింగ్ 440 మార్కులకు గాను 423 మార్కులు సాధించి డివిజన్ సెకండ్ ర్యాంక్ సాధించడం జరిగింది. సిఈసి విభాగంలో పి విష్ణు 500 మార్కులకు గాను 430 మార్కులు సాధించి డివిజన్ ప్రథమ ర్యాంకు సాధించడం జరిగింది. ఈ సంచలన ఫలితాలకు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, అధ్యాపక బృందాన్ని కళాశాల కరస్పాండెంట్ వలిశెట్టి సత్యనారాయణ అభినందించారు.

## గన్ మిస్ ఫైర్ సిఆర్పిఎఫ్ డిఎస్పి మృతి

భద్రాద్రి కొత్తగూడెం ,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. గన్ మిస్ ఫైర్ కావడంతో సిఆర్పిఎఫ్ డిఎస్పి శేషగిరిరావు ఛాతీలోకి బుల్లెట్ దూసుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించారు. చర్ల మండలం పూసుగుప్ప 81వ బెటాలియన్ లో ఈ ఘటన జరిగినట్లు సమాచారం. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో దీక్ష ప్రభంజనం



నిర్మల్ జిల్లా. ,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): ఈరోజు విడుదలైన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర ఫలితాలలో స్థానిక దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో బి. గంగోత్రి 437/440, సోహ ఫాతిమా 436/440 మార్కులతో స్టేట్ ఫస్ట్ మరియు సెకండ్ ర్యాంకర్ గా నిలిచారు. ఫైజా షర్మీన్ 433/440 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జి ఐశ్వర్య 465/470, ఎస్. నీత 460/470, ఏ. మౌనిక 457/470, ఏ.కృష్ణ 455/470, కే .రోహన్ 452/470 మార్కులతో ప్రథమ సంవత్సరం ఎంపీసీ టాపర్స్ గా నిలిచారు. ప్రథమ సంవత్సరం సీఈసి మరియు ఎం ఈసీ విభాగంలో ఫరీన్ ఫాతిమా 469, ఉమేమా అమన్ 467, మరియు టి. దేవిక 466 మార్కులతో టాపర్లుగా నిలిచారు. అలాగే ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఎంపీసీ విభాగంలో జి. రాజు 984, బి .శ్రావణి 979, షఫీనఖానం 973, పి. శివకృష్ణ 972, మరియు. బైపిసి డి.శ్రీకాంత్ 980, ఆర్. సుమిత్ 979, రిమ్స తబ్రీం 971 సిఇసి విభాగంలో జశోదా రాజపురోహిత్ 926, పూరాన్ రాజ్ పురోహిత్ 914 మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించి జిల్లాలో టాపర్స్ గా నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ . వెంకట్ రెడ్డి ,డైరెక్టర్ ప్ ప్రమోద్ రావు మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందించడం జరిగింది.

# గత ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తి పడి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసింది

**మంత్రి శ్రీధర్ బాబు**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి) గత ప్రభుత్వం కమిషన్లకు కక్కుర్తి పడి ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేసిందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆరోపించారు బుధవారం కమాన్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుతో పాటు భారీగా బీఆర్ఎస్ పార్టీ నేతలు మరియు కార్యకర్తలు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి శ్రీధర్ బాబు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొందరు పాలకులు చట్టాన్ని చుట్టంగా నడిపించి నడిరోడ్డు పైన మర్డర్లు చేసి తిరుగుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత లోపంతో అవినీతిమయమైందని ఆరోపించారు.ఆ డబ్బులతో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ లు ఇలా అనేక సంక్షేమ పథకాలు వచ్చేవన్నారు.ఓడేడ్ బ్రిడ్జి గాలికి కూలిపోయిందని ఓడేడు బ్రిడ్జి నిర్మాణం పైన విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ కమిషన్ లకు కక్కుర్తి పడుతున్న వైనాన్ని వెలికితీస్తామని, ఎవరిని వదలమని హెచ్చరించారు.చట్టం ఎవరికి చుట్టం కాదని వ్యవస్థలు,వ్యవస్థలుగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో మెదక్ జిల్లాకు 28 వ ర్యాంక్ - సెకండ్ ఇయర్ లో 31 వ ర్యాంక్ : డీఐఈఓ సత్యనారాయణ

మెదక్, ( 2024 ఏప్రిల్ 24 వుదయం ప్రతినిధి ) : ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 28వ ర్యాంక్ వచ్చిందని డీఐఈఓ సీహెచ్ మోహన్ బుధవారం తెలిపారు. సెకండ్ ఇయర్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో జిల్లాకు 31 వచ్చిందని వెల్లడించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ జనరల్ పరీక్షలకు బాలురు 2648 మంది హాజరుకాగా, 1027 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 38.78 విభాగంలో ఉందని వివరించారు. అలాగే బాలికలు 3257 హాజరు కాగా 1759 మంది ఉత్తీర్ణత సాధించారు 54.01 శాతంగా నమోదు కాబడినది. ఇంటర్ మొదటి సంవత్సరంలో బాలురు , బాలికలు 47.18 శాతం కాగా రాష్ట్రస్థాయిలో మెదక్ జిల్లా 28వ స్థానంలో నిలిచింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 602 మంది హాజరు కాగా, 405 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 67.28 ఉందని పేర్కొన్నారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు బాలికలు 2211 మంది హాజరుకాగా, 1448 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.49 ఉందని డీఐఈఓ తెలిపారు. వొకేషనల్ విభాగంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 602 మంది హాజరు కాగా, 405మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 67.28 ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచింది. ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలకు బాలురు2291 మంది హాజరుకాగా, ఒకటి సున్నా1099 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం ఎంత 47.97 ఉందని వివరించారు. వొకేషనల్ విభాగంలో సెకండ్ ఇయర్ పరీక్షలకు బాలురు 265 మంది హాజరు కాగా, 157 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 59.25 ఉందని పేర్కొన్నారు. మొత్తం ఇంటర్ సెకండ్ ఇయర్ లో బాలురు, బాలికలు కలిసి 422 మంది పరీక్షలకు హాజరు కాగా, 2083 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 65.5 ఉందని వివరించారు. అలాగే వొకేషనల్ విభాగంలో పరీక్షలకు బాలురు, బాలికలు కలిసి 439 మంది పరీక్షలకు హాజరు కాగా, 277 మంది పాస్ అయ్యారని, ఉత్తీర్ణత శాతం 63.1 ఉందని వివరించారు.

## బిజెపి ఇంటింటి ప్రచారంలో మాజీ కౌన్సిలర్



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) పట్టణంలోని మున్సిపల్ మాజీ బిజెపి కౌన్సిలర్ యాదగిరి నగేష్ బుధవారం 18వ వార్డులో బిజెపి ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేందర్ మోడీ మరోసారి ప్రధానమంత్రి కావాలంటే పాలమూరు బిజెపి ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. గడిచిన 10 సంవత్సరాలలో దేశ అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశారని ప్రస్తుతం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా డీకే అరుణను గెలిపిస్తే పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తారని ఆయన ఓటర్లకు కోరారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ లతోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓక్లాండ్ మిరాకల్స్ ది స్కూల్ ను ప్రారంభించిన మేయర్...





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ తో కలిసి బాచుపల్లి క్రాంతి నగర్ రోడ్ నం.2 లో ఓక్లాండ్ మిరాకిల్స్ ది స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ స్కూల్ యాజమాన్యం సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, ఆవుల జగదీష్ యాదవ్, నాయకులు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు సభ విజయవంతం చేయాలి

### మండల ఇంచార్జ్ గుడిపూడి గోపాలరావు



రాయపర్తి ఏప్రిల్ 24( వుదయం ప్రతినిధి):మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో గ్రామ పార్టీ ఇంచార్జి ల సమీక్షా సమావేశం నేడే తొర్రూర్ లో జరిగే నియోజకవర్గ బహిరంగ సభ కు వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున జన సమీకరణ చేయాలనీ బూత్ ల వారిగా ఇంచార్జి లను ముఖ్య నాయకులకు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి భారీ మెజారిటీ తో గెలుపే దిశగా ఇంచార్జి లు పని చేయాలని సమీక్షా సమావేశం లో రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు పలు చూచనలు చేస్తూ సభ విజయవంతం చేయాలని పిలిపించారు. ఈకార్యక్రమంలోజడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గ్రామాల పార్టీ ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎల్లపుడు కృషి చేస్తా...

### : మేయర్ కోలన్ నీలాగోపాల్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పలు శుభ కార్యాలకు ఆహ్వానాలు అందించారు. రెడ్డి అవెన్యూ కాలనీ వసూలు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని కోరుతూ మేయర్ కు వినతి పత్రము అందించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శ జెడ్పీటీసీ రంగ కుమార్ గౌడ్



రాయపర్తి ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి ):మండలం మైలారం గ్రామంలో ఎస్సి కాలనీ లో గబ్బేట వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గాడిపెల్లి రిషి ని పరామర్శించి, రెండు కుటుంబాలకి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆదేశాల మేరకు స్థానిక జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి,మండల కో ఆప్షన్ మెంబెర్ అశ్రఫ్ పాషా, మాజీ ఉప సర్పంచ్ బాధ సారయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుఈదులకంటి సంపత్ రెడ్డి, బాధ సుధాకర్, గబ్బేట కొమురయ్య, చిర్ర బిక్షపతి, బాధ రవి, బెల్లి ఎల్లయ్య, గన్నరం యాకయ్య, మామిడాల సంపత్, గబ్బేట ప్రవీణ్, జిల్లా రాజు, గబ్బేట దేవేందర్, గబ్బేట రాజు, గబ్బేట ఆరోగ్యం,జలగంయాకయ్యతదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఒకేషనల్ పరీక్షల్లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సానియా

## - విద్యార్థినిని అభినందించిన కళాశాల యాజమాన్యం



వనపర్తి ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి):ఇంటర్మీడియట్ ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో సానియా అనే విద్యార్థిని వనపర్తి టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. బుధవారం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు కళాశాలతో పాటు టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించి విజయ దుందుబీ మోగించారు. (ఎంపిహెచ్ డబ్ల్యు - ఎఫ్) ద్వితీయ సంవత్సరంలో సానియా అనే విద్యార్థిని 1000/960 మార్కులు సాధించి కళాశాలతో పాటు వనపర్తి టౌన్ ఫస్ట్ విజేతగా నిలిచింది. సుష్మా అనే విద్యార్థిని 1000/938 మార్కులు సాధించి కళాశాల రెండవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభులింగం, యాజమాన్య సభ్యులు ఎండి.చాంద్ పాషా, రాంరెడ్డి, పార్వతిలు విద్యార్థినిలను అభినందించారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి పలువురు అభినందనలు తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల.



ఖానాపురం ,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన చెడిపాక యాకయ్యరజిత దంపతుల కుమార్తె వివాహానికి నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు హాజరై నూతన వధూవరులు దివ్యసతీష్ లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, నాయకులు కందుల సాంబయ్య, బుర్ర బాబు, రమేశ్, వెంకన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో కుండలోని నీళ్లు తాగితే ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలో తెలుసా..



బయ్యారం ,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదన్న విషయం తెలిసిందే.ఎంత నీరు తాగితే అన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అందులోనూ ప్రస్తుతం సమ్మర్ కాబట్టి..నీటిని మరింత ఎక్కువగా తీసుకోవాలి.ఎందుకంటే.. చెమట రూపంలో శరీరంలోని నీరు బయటకు వెళ్లిపోతుంది.దీంతో డీహైడ్రేషన్ బారిన పడే అవకాశాలు ఉన్నాయి.అయితే వేసవి తాపం నుంచి బయట పడేందుకు చాలా మంది ఫ్రిజ్‌లోని వాటర్ తాగుతూ ఉంటారు.కానీ ఫ్రిజ్ వాటర్ ఎక్కువగా తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు

నీళ్లు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిదన్న విషయం తెలిసిందే.ఎంత నీరు తాగితే అన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.అందులోనూ ప్రస్తుతం సమ్మర్ కాబట్టి.. నీటిని మరింత ఎక్కువగా తీసుకోవాలి.ఎందుకంటే చెమట రూపంలో శరీరంలోని నీరు బయటకు వెళ్లిపోతుంది. దీంతో డీహైడ్రేషన్ బారిన పడే అవకాశాలు ఉన్నాయి.అయితే వేసవి తాపం నుంచి బయట పడేందుకు చాలా మంది..ఫ్రిజ్‌లోని వాటర్ తాగుతూ ఉంటారు. కానీ ఫ్రిజ్ వాటర్ ఎక్కువగా తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఫ్రిజ్ వాటర్ కంటే.. కుండలోని నీటిని తాగడం చాలా ఆరోగ్యం అని, శరీరానికి ఎంతో మేలు చేస్తుందని అంటున్నారు. మరి కుండ నీళ్లు తాగితే ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.నేచురల్‌గానే చల్లగా ఉంటాయి: కుండలోని నీరు సహజంగానే చాలా చల్లగా ఉంటాయి. ఫ్రిజ్ లోని వాటర్ కంటే ఇవి ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. ఫ్రిజ్‌లోని చల్లని నీరు తాగితే చాలా సైడ్ ఎఫెక్ట్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. కానీ కుండ నీరు తాగితే శరీరానికి చలువ చేస్తుంది. 'డైట్' డ్రింక్స్ తాగిన గంటలో జరిగేది ఇదే, ఈ ముప్పును మీరు అస్సలు ఊహించలేరు!రోగ నిరోధక శక్తి పెరుగుతుంది:ఇప్పుడంటే వంట పాత్రల్లో ఎన్నో రకాలు వచ్చాయి. కానీ పూర్వం మాత్రం అన్నీ మట్టి కుండల్లోనే చేసేశారు. నిల్వ ఉంచే పదార్థాలు సైతం వీటిల్లోనే ఉండేవి. మట్టి పాత్రల్లో చాలా రకాల పోషకాలు ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు లభిస్తాయి. కాబట్టి ఇవి శరీరానికి చాలా మంచిది. శరీరంలోని రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. తద్వారా వ్యాధులతో పోరాడే శక్తి మీకు లభిస్తుంది.గొంతు నొప్పి %-% జలుబు రావు:కుండ నీరు తాగడం వల్ల గొంతు నొప్పి, జలుబు, వేడి చేయడం వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. అదే ఫ్రిజ్‌లోని వాటర్ తాగితే గొంతు నొప్పి, జలుబు వంటివి త్వరగా ఎటాక్ చేస్తాయి. మట్టి కుండలోని నీటిని తాగితే.. ఈ సమస్యలు దూరం అవుతాయి.కుండలను బంక మట్టితో తయారు చేస్తారు. కాబట్టి ఇవి సహజంగానే ఆల్కలీన్.. కాబట్టి ఇందులో నిల్వ చేసిన నీరు పీహెచ్ లెవల్స్ కంటే బ్యాలెన్స్‌గా ఉంటాయి.ఎలాంటి బ్యాక్టీరియా ఉండవు:సాధారణ నీటి కంటే.. కుండలోని నీటిలో ఎలాంటి కెమికల్స్ అనేవి ఉండవు. మట్టికుండ.. నీటిలోని సూక్ష్మ జీవులకు వ్యతిరేకంగా పోరాడతాయి. కాబట్టి ఈ నీటిలో వైరస్, బ్యాక్టీరియా వంటివి ఉండవు.జబ్బుల బారిన పడే అవకాశం తక్కువగా ఉంటుంది.

### 440 మార్కులకు 435 మార్కులు సాధించిన మణికంఠ ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు

## శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు



హైదరాబాద్,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): లింగాల మండల కేంద్రానికి చెందిన కృష్ణ చారి కుమారుడు విద్యార్థి R .మణికంఠ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటాడు. హైదరాబాద్ మియాపూర్ లోని శ్రీ విశిష్ట జూనియర్ కళాశాలలో BIPC ఫస్ట్ ఇయర్ చేసిన మణికంఠ 440 మార్కులకుగను 435మార్కులు సాధించాడు. గ్రామీణ స్థాయి విద్యార్థి రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించడంతో అధ్యాపకులు, కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందించారు.

# అశోక్ నగర్ లో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం.



నర్సంపేట ,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా కోదండ రామాలయం లో మహబూబాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాం నాయక్ పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఒద్దిరాజు రామచంద్ర రావు, నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ డా. గోగుల రానా ప్రతాపరెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు, నర్సంపేట పట్టణ ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ, ఖానాపూర్ మండల అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్, మండల కార్యదర్శి బూడిద ముకేశ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ, బొడ్రాయి నిర్వహణ కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవ లయన్స్ క్లబ్ లక్ష్యం



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 24( వుదయం ప్రతినిధి) సమాజం లో పేదలకు నిరంతరం సేవలు అందించ డమే లయన్స్ క్లబ్ ధ యమని లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్, సీనియర్ లయన్స్ సభ్యులు ఎల్లేరి సత్యనారాయణ అన్నారు. బుధవారం సాయి రిత్విక్ జన్మదినం సందర్బంగా జిల్లా ఆసుపత్రి దగ్గర పేదలకు అన్నప్రసద వితర్ణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతు సమాజంలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చిన లయన్స్ క్లబ్ ముందుండి తల్లిదండ్రుల్ల సేవాలు అందించేందుకు ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగు బాయి ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెంకటయ్య, జనార్ధన్, రవి గౌడ్, సాయినాథ్, కోట్ల జగన్ మోహన్ రెడ్డి, సదానంద్ చారి , కృష్ణ మూర్తి, సురేందర్ చారి, బాలాజీ ఎక్బొటే ,బాలాజీ కాంబ్లె ,మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకూ"మొక్కను బహూకరణ "చేసిన వన ప్రేమి

## -వనప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య.



కొత్తగూడ ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి ):వేలుబెల్లి గ్రామానికి చెందిన వజ్జ భవాని - అవినాష్ ల వివాహ వేడుకలో హరిత మొక్కను అందజేసిన వన ప్రేమి - జన ప్రేమి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పులుసం సాంబయ్య - సుజాత దంపతులు ఈ సందర్భంగా పర్యావరణ ప్రేమికుడు డాక్టర్ పులుసం సాంబయ్య పెళ్ళి వేడుకకు హాజరైన అతిథులతో మాట్లాడుతూ ఇప్పుడు పర్యావరణం,వాతావ రణం లో వింత వింత మార్పులు, ప్రకృతి విపత్తులు సంభవించడానికి కారణం నేటి ఆధునిక మానవుని వికృత చేష్టలు మొక్కలను విరివిగా నాటకుండ అడవులను విచక్షణ రహితంగా నరికి వేయడం, స్వార్ధ, సొంత ప్రయోజనాల కోసం ప్రకృతి వనరులను కొల్ల గొట్టడం వల్ల గ్లోబల్ వార్మింగ్,భూతాపం పెరిగి వృక్ష జంతు జాలలు, జల చరాల మనుగడ ప్రశ్నార్ధకం అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులను కాపాడుకోవడం,మొక్కలను నాటడం,పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య పిలుపునిచ్చారు.

# మాంటిస్సోరి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే (స్నాతకోత్సవం) ప్రోగ్రాం.







నర్సంపేట ,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణం యందు ఈరోజు మంగళవారం ఏప్రిల్ 24 రోజున మాంటిసోరి హై స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగింది. స్కూల్ కరెస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 2023 2024 సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్నందుకు గాను ఈ గ్రాడ్యుయేషన్ డే ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగిందన్నారు. అంతే కాకుండా విద్యార్థులను చదువుతోపాటు, అన్ని రంగాల్లో రాణించడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ బృందానికి మరియు సహకరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మా పాఠశాల ప్రత్యేకతలు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ అలాగే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించడం కోసం ప్రతి వారం వీక్లీ టెస్ట్ అని నిర్వహించడం జరుగుతుందన్నారు. నేటి పోటీ ప్రపంచానికి దీటుగా పిల్లలను తయారు చేయడమే మా పాఠశాల యొక్క ప్రత్యేకత అని తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ కడియం శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి మా పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ తీసుకు వస్తున్నట్లు, అలాగే రాష్ట్రంలోనే ప్రతిభ కలిగిన మాస్టర్ మైండ్ సంస్థతో ఒప్పందం చేసుకుని మెరుగైన శిక్షణ పొందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వచ్చే విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకు తోడ్పడే విధంగా మెడిసిన్, ఐఐటి రంగాల్లో మెరుగైన శ్రేణి కోసం విద్యార్థులను తయారు చేయడమే ముఖ్య లక్ష్యంగా ఉన్న ఏకైక విద్యాసంస్థ అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ వినోద్ కుమార్ కోటక్ మహేంద్ర బ్యాంక్ మేనేజర్ అనిల్ కుమార్ పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ ఊర్మిళాదేవి ప్రిన్సిపాల్ కడియం శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ ఆకాష్ పిల్లల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి జిల్లా ఎస్పీ.



కాగాజ్ నగర్,ఏప్రిల్24,(వుదయం ప్రతినిధి ) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు.గంజాయి ఇతర నిషేధిత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి వారి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. విద్యార్థులు కానీ, పిల్లలు కానీ, తల్లిదండ్రులు కుటుంబ సభ్యులలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిసలు అయినట్లయితే వారి యొక్క వివరాలను ఈ నెంబర్కు 8712670523 ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలకు బానిస అయినట్లయితే వారిని డి అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ ఇచ్చి మత్తు పదార్థాలను మానిపించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. గంజాయి ఇతర నిషేధితమత్తు పదార్థాలు పెంచిన,స్వీకరించిన, రవాణా చేసిన వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. మాదక ద్రవ్యాలను అరికట్టడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని, గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్ఛిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని,

గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని, గంజాయి రహిత జిల్లా కోసం అధికారులు, సిబ్బంది కృషి చేయాలనీ ఎస్పీ సూచించారు.

# మార్నింగ్ వాకర్స్ ను ఓట్లు అభ్యర్థించిన బీజేపీ అభ్యర్థి



ఖమ్మం ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి ):రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ స్థానం ఖచ్చితంగా గెలుస్తామని బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. బుధవారం ఉదయం ఖమ్మం లకారం పార్కులో మార్నింగ్ వాక్ చేస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. బీజేపీ పార్టీని ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఖమ్మం పట్టణ ప్రజలు ఈసారి కేంద్రంలో ఎవరు ఉంటే బాగుంటుందని ఆలోచించి ఓటు వేయడాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే జిల్లాను అద్భుతంగా అభివృద్ధి చేస్తానన్నారు.


# ఘనంగా సత్య సాయి బాబా వారి ఆరాధన మహోత్సవం

## చలివేంద్రం ప్రారంభం, భక్తులకు అన్నప్రసాద వితరణ



కల్వకుర్తి ఏప్రిల్ 24 (వుద యం ప్రతినిధి) భగవాన్ సత్య సాయి బాబా వారి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మందిరంలో ఘనంగా నిర్వహించారు అనంతరం పట్టణంలోని బస్టాండు ఆవరణలో ఆరాధన మహోత్సవాన్ని జరుపుకున్నారు ఈ సందర్భంగా సాయిబాబా నామాలతో భజనలు నిర్వహించారు తదుపరి వేసవి ప్రయాణికులకు దాహార్తి తీర్చేందుకు సత్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఎస్సై మాధవ రెడ్డి , ఆర్టీసీ డిఎం సుభాషిని లు ప్రారంభించారు దీంతో పాటు ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సత్య సాయి ట్రస్టు నిర్వాహకులు గుబ్బ ఈశ్వరయ్య గుబ్బ వెంకటేష్,, లక్ష్మణ్, చంద్రశేఖర్, వేణుగోపాల్, పరమేష్, తోపాటు సత్య సాయి సేవ సమితి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో భారీ చేరికలు



మానకొండూర్ 24(వుదయం ప్రతినిధి): మానకొండూర్ మండలం మండల కేంద్రంలో కొండపల్కల మాజీ ఉపసర్పంచ్ నల్లగొండ కొమురయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకుడు,మాజీ వార్డ్ మెంబర్ సైండ్ల పురుషోత్తం మరియు 40 మంది బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్కల ఎంపీటీసీ-1గుర్రాల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మానకొండూర్ మండలం కొండపలకల గ్రామానికి చెందిన బిఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నల్లగొండ కొమురయ్య, మాజీ వార్డ్ మెంబర్ సైడ్ల పురుషోత్తం, ఆర్ఎంపీ డాక్టర్ ఆరాకాల సంజీవరెడ్డి, ఎగోలపు వెంకన్న గౌడ్, వాసాల భానుచందర్, గట్టు రాజు, ఏరుకొండ లక్ష్మయ్య, భూసారపు రాజయ్య, రంగు శ్రావణ్ కుమార్, తోట రవీందర్, భూసారపు స్వామి, కన్న శ్రీనివాస్, దూలం హరీష్, మడికొండ హర్షవర్ధన్, కాల్వ ప్రశాంత్ యాదవ్, భూసారపు గణేష్ గౌడ్, తోట వినీత్ పటేల్, పైడిమల్ల విజయ్ గౌడ్ గొల్లపల్లి రమేష్, సాయికుమార్, బొమ్మ తిరుపతి, మయోజల సందీప్ కుమార్, గోపగాని రాజు లకు లిబిజెపి పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గంగిపల్లి ఎంపిటిసి రంగు భాస్కరాచారి, మండల పార్టీ అధ్యక్షులు రాపాక ప్రవీణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు రావుల శంకరాచారి,దూలం కిరణ్ గౌడ్ ఓబీసీ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మియాపురం లక్ష్మణచారి, మండల ప్రధాన కార్యదర్శి కత్తి ప్రభాకర్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు శీలం కుమార్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అడప రవి,గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ నకిరేకల్ ఇన్చార్జిగా మర్రి శోభ



నకిరేకల్ టౌన్ ఏప్రిల్ 24 (వుదయం విలేకరి)తెలంగాణ రాష్ట్రం బహుజన్ సమాజ్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రాజారావు మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్ అసెంబ్లీ ఇంచార్జ్ గా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన మర్రి శోభ ని ప్రకటించడం జరిగింది పదవి స్వీకరించిన నేను కచ్చితంగా పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని నల్గొండ అధ్యక్షులకు ఉపాధ్యక్షులకు మరియు జనరల్ సెక్రెటరీ జిల్లా కమిటీ కి ధన్యవాదములు ఈ పదవిని స్వీకరించిన నేను పార్టీ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజల అభివృద్ధికై పోరాడుతూ ప్రజల నిర్ణయం నా నిర్ణయం గా ఆలోచన విధానాన్ని కొనసాగిస్తూ ప్రతి ఒక్క కార్యకర్త ఆశీర్వాదం నాకు కచ్చితంగా ఉండాలని ఆశిస్తూ అందరి ఆలోచన మేరకు పని చేస్తానని నకిరేకల్ఇంచార్జ్ గా పార్టీ పట్ల ప్రజల పట్ల విశ్వాసం విదయతను చూపి ముందుకునడిపించాల్సిన బాధ్యతలు ఇచ్చిన అందరికీ నా ప్రత్యేకమైన జై భీమ్ తెలియజేస్తూ కచ్చితంగా పార్టీ కోసం పార్టీ యొక్క నియమాల కై పనిచేస్తానని అందరి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నాను నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి మర్రి శోభ.

# శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా.



పరకాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)పరకాల నియోజకవర్గం నాగరాం గ్రామ శివారులో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ,జమదగ్ని మహాముని,శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు గ్రామ గౌడ కులస్తులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జైనా లో కాంగ్రెస్ నూతన గ్రామశాఖ అధ్యక్షుల నియామకం



ధర్మపురి ఏప్రిల్ 24(వుదయం విలేకరి):మండలంలోని జైనా గ్రామంలోబుధవారం కాంగ్రెస్ మండల బ్లాక్ అధ్యక్షుడు కుంట సుధాకర్, ఎంపిటిసి కుంట రజిత,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు కట్ట భువనే శ్వర్,హనుమాన్ టెంపుల్ చైర్మన్ సంబెట.తిరుపతి,కోరుట్ల. శ్రీనివాస్,జైన ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో జైనా నూతన గ్రామ శాఖ అధ్యక్ష,ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కట్ట.లక్ష్మణ్,అల్లే శంకర్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కుంటల శంకర్,అల్లే రమేష్, చిలువేరి. మనోహర్, కుంటాల. నరేష్, ఏ.కిషన్, జైన కాంగ్రెస్ సోషల్ మీడియా కుంటల వేంకటేష్, జైన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధర్మపురిలో రామాలయ నూతన కమాన్ నిర్మాణానికి భూమి పూజ

## ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్



ధర్మపురి ఏప్రిల్ 24(వుదయం విలేకరి):ధర్మపురి పట్టణంలోని స్థానిక లక్ష్మి నరసింహ కాలనీలో రామాలయా నికి సంబందించిన నూతన కమాన్ కు ప్రభుత్వ విప్ అడ్లూరి.లక్ష్మణ్ కుమార్ బుదవారం భూమిపూజ నిర్వహించా రు.అనంతరం పట్టణం లోని నిరంకారి భవన్ లో సంత్ నిరంకారి మిషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సంగి.సత్తెమ్మ, వేముల రాజేష్,చిలుముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్,జక్కు.రవీందర్ నాయకులు కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు,సంత్ నిరంకారి నిర్వహకులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణంలో బుధవారం జరిగిన దీకొండ వారి పెళ్లి వేడుకలకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ తనిఖీల్లో 6,76,920/- రూపాయలు సీజ్




గద్వాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి)లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టులలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో బుధవారం 6,76,920/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.ఉ ండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహనాల తనిఖిలలో ఐదుగురు వ్యక్తుల నుండి 3,97,420/- ( సలీం పాషా నుండి 1 లక్ష , షేక్ మహమ్మద్ ఫరూక్ నుండి 1 లక్ష, షేక్ అబ్దుల్లా నుండి 58,500/- , ఇమ్రాన్ నుండి 80,000/-, విశ్వనాథ్ రెడ్డి నుండి 58,920/-)రూపాయాల ను, ఐజ మండలం వెంకటాపురం స్టేజీ లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి 95,000/- రూపాయలను, మానో పాడు మండల%శీ% లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి 70,000/- రూపాయలను మరియు కెటి దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ నందిన్నె చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి వద్ద నుండి 1,14,500/- లను మొత్తం 6,76,920/- రూపాయలను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు, పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

# బీజేవైఎం హన్మకొండ జిల్లా ఉపాధ్యాక్షులు గా కట్టగాని శ్రీకాంత్ గౌడ్.



పరకాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) పరకాల మండలం నాగారం గ్రామానికీ చెందిన కట్టగాని శ్రీకాంత్ గౌడ్ ను బీజేవై ఎం హన్మకొండ జిల్లా ఉపాధ్యాక్షులుగా నియమిస్తూ హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావుపద్మా మరియు బిజేవైయం హన్మకొండ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా కట్టగాని శ్రీకాంత్ మాట్లాడుతూ తన ప్రస్థానం 2012 లొ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) కార్యకర్తగా మొదలై 2013 కాలేజ్ ప్రెసిడెంట్ గా 2014 లో పరకాల మండల ఉపాధ్యాక్షుడిగా 2015 పరకాల నగర కార్యదర్శిగా 2016 మండల భాగ్ కన్వినర్ గా 2017 లో జిల్లా ప్రేరణ ఇంచార్జిగా 2018 లో ఉమ్మడీ వరంగల్ జిల్లా కోకన్విినర్ గా 2019 లో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా పనిచేయడం జరిగింది అన్నారు విద్యార్థులకూ ఫీజు రియంబర్స్ మెంటు స్కాలర్ షిప్ మరియు పాఠశాలలో కాలేజ్ లలో మౌలిక వసతులు కల్పించాలని పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకో లు చేస్తూ స్పీకర్ మరియు ఎమ్మేల్యే మంత్రులనూ దాదాపు 2సార్లు పరకాలలో అడ్డుకోవడం జరిగింది పోలిసులు కేసులు కూడా బనాయించడం జరిగింది 2021 %దీభ్రీ% లో చేరి సభ్యత్వం తీసుకోని బీజేవైఎం హన్మకోండ జిల్లా అధికార ప్రతినిధి గా 2రెండు సంవత్సరాలు గా పనిచేయడం జరిగింది అలాగే పరకాలనూ అమరవీరుల జిల్లా లేదా పాతతాలుక రెవెన్యూ డివిజన్ చేయాలని ధర్నాలు రాస్తారోకో లో ముందు కీలక పాత్ర పోషిస్తూ ఉపముఖ్యమంత్రి మరియు మంత్రులనూ ఎమ్మేల్యే లనూ సైతం అడ్డుకోవడం జరిగింది తన నాగారం గ్రామాన్ని డెవలప్ మెంట్ కోసం మరియు సీసీ రోడ్ల కోసం కోట్లాడితే అప్పుడూ పరకాల ఎమ్మేల్యే చల్లా ధర్మారెడ్డి అక్రమ అరెస్టులు మరియు అక్రమ కేసులు బనాయించడం జరిగింది తన గ్రామంలో కరోనా రోగులకూ ఉచ్చిత మందులు ఇవ్వడం జరిగింది గత ప్రభుత్వంలో టిఆర్ఎస్ నాయకులు దాడులు చేస్తూ చంపే ప్రయత్నం చేశారు 3 రోజులు హస్పటల్ ఉండి ట్రిట్ మెంటు తీసుకోవడం జరిగింది ఎన్ని దాడులు జరిగిన ఇంకేన్ని కేసులు పెట్టిన గాని నా జీవితంలోని చివరి క్షణం వరకూ బిజేపిలో నే పనిచేస్తానూ .ఈనిర్ణయంలో ఎప్పటికీ మార్పుఉ ండదూ .వచ్చే పార్లమెంటు ఎలక్షన్ లలో బిజేపి మల్లిఅధికారంలోకీ రాబోతుంది ఖచ్చితంగా 400 సీట్లతో పార్లమెంటు లో మన ప్రియతమ భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు కూర్చోబోతున్నారు అలాగే బిజేపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో బిజేపి అధికారంలోకీ తీసుకూరావడానికీ ప్రజలు యువకులు బిజేపి లో చేరి పార్టి కోసం పనిచేయాలని కోరారు అలాగే వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ గెలుపుకై పనిచేసి భారి మెజారిటి గెలిపియాలని కోరారు తన నియామకానికీ సహకరించిన బిజేవైయం రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ గారికీ మరియు బిజేపి బిజేవైయం రాష్ట్ర జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్త లందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్ర ప్రథమ స్థానాన్ని సాధించిన మాస్ట్రో



కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాలలో కోరుట్ల పట్టణ మాస్ట్రో జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను వివిధ గ్రూపులలో కైవసం చేసుకున్నారు బీపీసీ మొదటి సంవత్సరం విభాగంలో సాయిస్థా నూరిన్ 437/440 గుండవేని సుష్మా 437/440 ఎంపీసీ విభాగంలో సంకోజి నిహారిక 466/470 సత్తి సీతా రెడ్డి 466/470 వాసాల వైష్ణవి 466/470 సిఇసి మొదటి సంవత్సరం విభాగంలో ఈరవేణి శృతి 488/500 జోగ మహాలక్ష్మి 486/500 ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో అలిశెట్టి శ్రీనిధి 991/1000 చేపూరి శ్రీవల్లి 990/1000 బిపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో తస్లిన్ 986/1000 మారుపాక అక్షయ 981/1000 సీఈసీ ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎడ్ల హిందూ 973/ 1000 ఇట్టి ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ ఉపన్యాసక బృందం అభినందించారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గం లో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మెట్పల్లి మండల పరిషత్ అధ్యక్షులు మారు సాయిరెడ్డి కోరుట్ల మండల భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హెూదాల నాయకులు నూతన వధూవరులు తదితరులు పాల్గొన్నారు

# సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థుల విజయ బావుట.



లక్సెట్టిపేట ఏప్రిల్ 24: (వుదయం విలేఖరి): సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు విజయ బావుటా ఎగరవేశారని ప్రిన్సిపల్ ఎం. లలిత కుమారి,పేర్కొన్నారు.

ఇంటర్ సెకండియర్ ఎంపీసీ గ్రూపులో జీ. మల్లేశ్వరి – 986/1000 మార్కులతో, ఇంటర్ సెకండియర్ బైపీసీ గ్రూపులో కామెర రంజిత – 989/1000 మార్కులతో, ఇంటర్మీడియట్ సెకండియర్ ఒకేషనల్ గ్రూప్ లో తమ్మ అలేఖ్య – 994/1000 మార్కులతో, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము ఒకేషనల్ గ్రూపులో సీ హెచ్. అక్షయ – 496/500 మార్కుల తో టాపర్ లు గా నిలవగా, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము ఎంపీసీ గ్రూప్ లో చిట్ల అస్మిత – 467/470 మార్కులతో,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము బైపిసి గ్రూపులో కోరం అక్షిత – 437/440 మార్కులతో కళాశాల టాపర్లుగా నిలిచారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల,వైస్ ప్రిన్సిపల్ కె. మహేశ్వర రావు, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ జి మౌనిక, అధ్యాపక బృందం తదితరులు అభినందించారు.

# సుమతి రెడ్డి మహిళా కళాశాలలో శ్రీథమ్ -2024 వేడుకలు..!




హనుమకొండ, ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి) : సుమతి రెడ్డి మహిళా కళాశాలలో శ్రీథమ్ -2024 వేడుకలు ను నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డా. రాజశ్రీ రెడ్డి తెలిపారు. బుధవారం హనుమకొండ బాల సముద్రం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్: రాజశ్రీ రెడ్డి మాట్లాడుతూ హసన్ పర్తి అనంతసాగర్ లో సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏటా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమం శ్రీథమ్ - 2024 ను ఏప్రిల్ 25 మరియు 26న నిర్వహిస్తున్నామని. ఈ కార్యక్రమం చైర్మన్ శ్రీ వి. వరద రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నామన్నారు కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సాంప్రదాయ దినోత్సవం నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా భారతదేశంలో గల వివిధ సాంప్రదాయాలను ప్రదర్శించే విధంగా విద్యార్థినిలు వేషాధారణలు ధరించి వివిధ పండుగలను సంక్రాంతి సంబరాలు, దీపావళి, హెూలీ, ఉట్టి కొట్టడాలు మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తురని తెలిపారు. రెండవ రోజులో భాగంగా హైదరాబాద్ లో అత్యంత ప్రసిద్ధి చెందిన త్రీ యారి బ్యాండ్ సంగీత కళాకారులతో ప్రోనైట్ తో పాటుగా విద్యార్థినిలు నృత్యం పాటలతో పాటుగా ర్యాంప్ వాక్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో -.శ్రీథమ్ 2024 కన్వీనర్ డాక్టర్, ఎస్. పుష్పలత, ఎం రంజిత్ కుమార్, జై వేదిక, వేణుగోపాల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో శివాని ప్రభంజనం.!




హనుమకొండ, ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి) : ఇంటర్ ఫలితాలలో హనుమకొండ భీమారం శివాని జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి విజయ దుందుభి మోగించారు.గత కొన్ని సంవత్సరాలుగా కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ఫలితాలను సాధిస్తూ బుధవారం ప్రకటించిన ఐ .పి .ఈ మార్చ్ 2024 ఫలితాలలో మరోసారి చరిత్రను తిరగరాస్తూ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విభాగంలో చీర్ల సాయిజ 468, మరో ఐదుగురు విద్యార్థు లు 467 మార్కులు సాధించగా, బై పీసీ విభాగంలో ముదు సుష్మిత, హన్సిక 436, నలుగురు విద్యార్థులు 435 మార్కులు సాధించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ విభాగంలో పి. చైతన్య, టి జ్ఞానేష్, ఆర్.నందిని విద్యార్థులు 989 , మరో ఇద్దరు విద్యార్థులు 988 మార్కులు సాధించగా, బై పీసీ విభాగం లో కె. హారిక 981,బి.సింధూజ 980 మార్కులు విజయం సాధించారు. విజయం సాధించిన శివాని విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ టి. స్వామి, ప్రిన్సిపల్స్ జి. సురేందర్ రెడ్డి,వి. చంద్రమోహన్, డైరెక్టర్లు టి . రాజు, ఎన్ . రమేష్,
ఏ . మురళీధర్, వి . సురేష్, ఎస్ . సంతోష్ రెడ్డి, అభినందనలు తెలిపారు.
ఈ విజయానికి
సహకరించిన కళాశాల అధ్యాపకులకు, విద్యార్థుల తల్లితండ్రులకు, శ్రేయోభిలాషులకు
కృతజ్ఞతలు తెలియజేసారు.

# పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నిధులు ముందస్తు మంజూరు చేస్తాం

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు 25 శాతం నిధులు ముందస్తు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం మహాముత్తారం మండలం ఆంజనేయపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చేపట్టనున్న మరమ్మత్తు పనులను పంచాయతి రాజ్ ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలో 9 రకాల పనులు చేపట్టడానికి అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. చేపట్టనున్న పనుల్లో నాణ్యత పాటించాలని తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ఆహ్లాదకరంగా తయారు చేయుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పాఠశాలలో ఫ్లోరింగ్, మంచినీరు, రూఫ్ లీక్, విద్యుత్, వైట్ వాష్ తదితర పనులు చేపట్టేందుకు 3.64 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాల మరమ్మతులు నిర్వహణలో బ్రాండెడ్ వస్తువులు మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. అనంతరం రాజు గృహాన్ని సందర్శించి మంచినీటి సరఫరా ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. సరిపడా నీళ్లు వస్తున్నాయా లేదా ప్రతిరోజు ఎన్నిసార్లు నీళ్లు ఇస్తున్నారని, నీళ్లు త్రాగడానికి ఉపయోగ పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏదేని సమస్య వచ్చి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిన పక్షంలో పాఠశాలలోని బోరు ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి నీరు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.

అంతకు ముందు మహాముత్తారం గ్రామంలోని దండిగ సమ్మక్క, లింగంపల్లి కమల గృహాలను సందర్శించి మంచినీటి సరఫరా విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సక్రమంగా మంచినీళ్లు వస్తున్నాయా, వచ్చే నీళు సరిపోతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యూఎస్ ఈ ఈ నిర్మల, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర రావు, పీఆర్ డిఈ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమనగర్ వరకు రహదారి నిర్మాణ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండల పరిధిలోని నిమ్మగూడెం, ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు నిర్మించనున్న రహదారిని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజంనగర్ నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి కావలసిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయుటకు వివరాలు అందజేయాలని తెలిపారు. దాదాపు 3.5 కిలోమీటర్లు వరకు రహదారికి ఇరువైపుల భూమి అవసరం ఉందని అన్నారు. రెండు వైపుల భూ సేకరణ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. రహదారి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణకు అవసరమైన భూ ప్రతి పాదనలతో పాటు రైతుల వివరాలు అందచేయాలని తెలిపారు. ఆర్ అండ్ బి, రెవెన్యూ, కాంట్రాక్టర్ సంయుక్తంగా సర్వే నిర్వహించి నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజా అవసరాల దృష్ట్యా రహదారి నిర్మాణానికి అవసరమైన భూమికి ఆయా రైతులకు పరిహారం చెల్లించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రహదారి నిర్మాణంలో అవసరమైన చోట వంతెనలు నిర్మించాలని అన్నారు. మిరాజ్ పేట నుండి ప్రేమ్ నగర్ వరకు రహదారి నిర్మాణానికి హద్దులు నిర్ణయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల అద్భుత ఫలితాలు

**- 86.58 శాతంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల**



బయ్యారం:(వుదయం ప్రతినిధి) ఏప్రిల్ ( 24): బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు బుదవారం వెలువడిన ఇంటర్ మీడియట్ ఫలితాల్లో అద్భుత ఫలితాలు సాధించారు. 86.58 శాతం ఉత్తీర్ణతతో మహబూబాబాద్ జిల్లాలోప్రభుత్వ జూనియర్ కళాశాలలలోబయ్యారం టాపర్ గా నిలిచింది. ఎంపీసీ విద్యార్థి జె.నవ్య 1000 కి 826 మార్కులతో మండలంలో ప్రథమస్థానం,దక్కించుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కందగట్ల కోటేష్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 82 మంది విద్యార్థులు హాజరుకాగా 71 మంది విద్యార్థులు ఉతీర్ణులై 86.58 శాతము ఉతీర్ణత సాధించారు. బైపిసి లో కె గౌతమ్ 929/1000 మార్కులు సాధించాడు.ప్రథమ టాపర్ గా నిలిచాడు.ఎమ్.ప్రవళిక 919/1000ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కాలేజీ సెకండ్ టాపర్ లుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ కందగట్ల కోటేష్ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లఓ74 మంది విద్యార్థులకు 54 మంది ఉత్తీర్ణత సాధించి.73 శాతం ఉత్తీర్ణత నమోదు అయ్యారు.వారిలో కాలేజీ టాపిర్ లుగా బైపిసి లో ఎస్.శ్రావణి 355/440, ఎమ్ పిసి లో జి.లోకేష్ 349/470, ఎమ్ పిసిలో ప్రకాష్ 333/470 ప్రథమ సంవత్సరంలో కళాశాల టాపిర్లుగా,ఈవిద్యాసంవత్సర ఫలితాలలో నిలిచారు. ప్రథమ సంవత్సరం ఇంటర్ మీ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల నిరంతర అధ్యయనం కృషి పట్టుదల అధ్యాపకుల నాణ్యమైన బోధన ప్రిన్సిపాల్ నిరంతర పర్యవేక్షణలో ఉన్నతమైన ఫలితాలు సాధ్యమైనట్లు తెలిపారు. కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాల, అధ్యాపకుల, తల్లితండ్రుల పేరు నిలబెట్టారని అన్నారు. కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియ చేశారు.

# ఇంటర్ లో ఫస్ట్ క్లాస్ మార్కులు సాధించిన రేణు శ్రీ రాచకొండ



కేతపల్లి ఏప్రిల్ 24 (వుదయం విలేకరి): నేడు విడుదలైన ఇంటర్ ఫలితాలలో కేతపల్లి మండలం గుడివాడ గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి నల్గొండ ప్రగతి కాలేజీలో చదువుతూ రాచకొండ రేణు శ్రీ కి1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించింది తనకు తల్లిదండ్రులు లేకపోయినా నాయనమ్మ బాబాయ్ మేనత్త ప్రోత్సాహంతో చదివి మంచి మార్కులు సాధించింది పై చదువులపై చదివి ఐఐటి రంగంలో రాణించాలని తన భావిత కల నెరవేర్చాలని అనుకున్నారు. తన చదువుల కోసం ఎలాంటి అవసరాలు ఉన్న నన్ను సంప్రదించవచ్చని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రాచకొండ గోపి గౌడ్ తెలిపారు. మంచి మార్కులు సాధించిన రేణు శ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బెంగళూరులో నీడ మాయం

కర్ణాటక రాజధాని బెంగళూరులో జీరో షాడో కనిపించింది. నగర వాసులను అలరించింది. బెంగళూరు నగరంలో నీడ కనిపించకుండా దాదాపు ఆరు నిమిషాల పాటు ఉంది. ఈరోజు మధ్యాహ్నం 12.17 గంటల నుంచి 12.23 గంటలవరకూ జీరో షాడో ఉంది. నీడ కనిపించకుండా పోయే ఈ అరుదైన దృశ్యాన్ని తిలకించేందుకు అనేక మంది ఆసక్తి కనపర్చారు. ఏడాదిలో రెండు వేర్వేరు సమయాల్లో సూర్యుడు భూమికి నిటారుగా వస్తాడని అస్ట్రోనామికల్ సొసైటీ ఆఫ్ ఇండియా చెబుతోంది.

# బీజేపీ పాలనా లో సామాన్యుడు సైతం బత్కలేని పరిస్థితి నెలకుంది



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): పదేళ్ల బిజెపి పాలనలో సామాన్యుడి సైతం బతకలేని పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే సమాంతరమైన అభివృద్ధి పలాలు ప్రజలకు అందుతాయని తెలిపారు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే సంక్షేమ రాజ్యం వస్తుందని భావించిన తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని,ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకున్నదని స్పష్టం చేశారు.ప్రజలకు కాంగ్రెస్ పాలనకు, బిఆర్ఎస్ పాలనకు తేడాలను చెపుతూ, నిజానిజాలను వివరిస్తూ ఐటీ మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీ తో గెలిపించునే దిశగా ముందుకు వెళ్దామని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# నిబంధనలు నీటి పాలు నిందలు ప్రభుత్వం పాలు.?







జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): ప్రజాభిప్రాయం మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉమ్మడి మండలంలో ప్రభుత్వం ఇసుక క్వారీలను ఏర్పాటు చేసింది. క్వారీలు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఇదే అదనుగా భావించి నిబంధనలు బేఖాతరు చేస్తూ పేద ప్రజల పొట్టగొడుతూ ప్రభుత్వాన్ని నిందల పాలు చేసేలా వ్యవహరిస్తున్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజలకు ఉపాధి కల్పించే విధంగా మ్యానువల్ పద్ధతిలో నిర్వహించాల్సిన ఇసుక క్వారీల కాంట్రాక్టర్లు అక్రమాలకు తెరలేపే విధంగా వివరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రజా ప్రభుత్వం మాటలకే పరిమితమా ప్రజా ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందని భావించిన నిరుపేద ప్రజల ఆశలు అడియాసలుగానే మిగులుతున్నాయా నిరు పేద ప్రజలకు కనీస ఉపాధి కల్పించడం లేదనే విధమైన ఆలోచనలు ప్రజల్లో ప్రభుత్వం పై వచ్చే విధంగా ఇసుక క్వారీ కాంట్రాక్టర్ లతోపాటు సంబంధిత శాఖ అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి మహాదేవపూర్ మండలంలో తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కొత్తగా 6 ఇసుక రీచులను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది ఆయా ఇసుక రీచ్ ల నుండి స్టాక్ యార్డ్ వరకు స్టాక్ యార్డుల్లో భారీ వాహనాల్లో ఇసుకను తరలించడం అంతా మాన్యువల్ పద్ధతిలోనే కొనసాగాలని నిబంధనలను సంబంధిత శాఖ ఏర్పాటు చేసింది ఆ నిబంధనలను అంగీకరిస్తూనే కొందరు గుత్తేదారులు క్వారీల నిర్వహణ టెండర్ల ద్వారా దక్కించుకున్నారు అని తెలిసింది. కానీ ఆ నిబంధనలు ఎక్కడ కూడా అమలవుతున్న జాడలు ఇక్కడ కానరావడం లేదు. ప్రస్తుతం ఆరు క్వారీ లకు గాను అంబట్ పల్లి , పెద్దంపేట గ్రామాల్లోని ఇసుక రీచులను దక్కించుకున్న గుత్తేదారులు గోదావరి నది ఇసుకను స్టాక్ యార్డ్ లోకి తరలిస్తున్నారు అయితే ఆ తరలింపులో భారీ వాహనాలను, యంత్రాలను మాత్రమే వినియోగించి ఇసుకను తరలిస్తున్నారు, సంబంధిత గ్రామాల ప్రజలు తమకు నిబంధనల ప్రకారం ఉపాధి కల్పించాలని గుత్తేదారులను వేడుకున్నప్పటికీ సదరు గుత్తే దారులు ససేమిరా అంటూ భారీ యంత్రాలను వాహనాలను వినియోగిస్తూనే ఇసుకను నిలువ చేస్తున్నారు అని సదరు గుతేదారులు తమకున్న పరపతి పలుకుబడి ని ఉపయోగించి సంబంధిత శాఖల అధికారులతో పాటు అనేక రకాల వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నట్టు అందుకనే ప్రజలను ఎవరు పట్టించుకోవడంలేదని పలు రకాల ఆరోపణలు వినిపిస్తున్నాయి ఈ వ్యవహారం అంతా సంబంధిత శాఖల అధికారులకు తెలిసి జరుగుతుందో లేక తెలవక జరుగుతుందో కానీ ప్రస్తుత లోక్ సభ ఎన్నికలవేళ ప్రభుత్వానికి మచ్చెత్తిచ్చే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వానికి మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా స్పందించి సంబంధిత శాఖ అధికారులు నిబంధనలకు అనుగుణంగా క్వారీలు నిర్వహించేలా చర్యలు తీసుకొని ప్రజా సేవకులుగా నిలుస్తారని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత శాఖ అధికారికి వుదయం ప్రతినిధి వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.?.

# విద్యార్థుల ప్రతిభకు ప్రభుత్వ బడులే పునాదులు





నారాయణపేట జిల్లా ఏప్రిల్ 24( వుదయం ప్రతినిధి): సంపూర్ణ వికాసంకు పాటుపడుతూ విద్యార్థుల ప్రతిభకు నిలయాలుగా ప్రభుత్వ బడులు నిలుస్తాయనిజిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ అన్నారు.

ఊట్కూరు మండల పరిధిలోని చిన్నపొర్ల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన వార్షికోత్సవ సంబరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా సంపూర్ణ స్వేచ్ఛతో విద్యాభ్యాసం సర్కారు బడులలో జరుగుతుందని అన్నారు. విద్యార్థులలో నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు సైతం కృషి చేయాలని ఆయన సూచించారు.

**టాపర్లకు బహుమతుల వితరణ....**

ఈ విద్యా సంవత్సరంలో తరగతి వారీగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, సంపూర్ణ ఉపస్థితి గల వారికి బహుమతులు అందించి అభినందించారు. అలరించిన దేశభక్తి నృత్యాలు.... వార్షికోత్సవ సంబరంలో విద్యార్థులు స్వయంగా సాధన చేసి ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు సామాజిక హాస్య నాటికలు జానపద గేయాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏఎంవో విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి నాగార్జునరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భీమమ్మ, మండల విద్యాశాఖ అధికారి వెంకటయ్య, మండల నోడల్ ఆఫీసర్ సురేష్ కుమార్, తపస్ జిల్లా అధ్యక్షులు శేర్ కృష్ణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి భాను ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయ బృందం నరసింహ, భాస్కర్, విజయ్ కుమార్, రేవతి, వాణి,రాజశేఖర్, అంబదాస్, సోహేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత సరదా విషాదం కాకూడదు

**- నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 24( వుదయం ప్రతినిధి): తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల, చెరువులు,కాలువలు, కుంటల వద్దకు వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకోవాలి ఒకవేళ అక్కడికి వెళితే ఈత సరదా విషాదం కాకుండా జాగ్రత్తలు పాటించాలని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం సూచించారు.వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు ఎండ వేడి నుంచి సేద తీరటానికి, ఈత నేర్చుకోవడానికి జలాశయాలు, స్విమ్మింగ్ పూల్ ల వద్దకు ఈతకు వెళ్లే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరుగుతుండటం వలన నారాయణపేట జిల్లా పరిధిలోని ప్రజలు అందరూ ఇట్టి విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈత సరదా విషాదం కాకూడదు అని జిల్లా ఎస్పి తెలిపారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈత ను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రులు లేదా ట్రైనర్ల సమక్షంలో నేర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను జలాశయాల వద్దకు చెరువుల వద్దకు కాలువల వద్దకు కుంటలు వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గ్రామ అధికారులతో కలిసి జలాశయాల వద్ద హెచ్చరిక సూచికలను ఏర్పాటు చేసి రానున్న కాలంలో ఎటువంటి ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు.

# 1962 పశు ఆరోగ్యసేవ నిర్వహణ కు ఉత్తమ సేవలకు పురస్కారం అందుకున్న

**- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎస్ కె.సలీం**



కరీంనగర్ ఏప్రిల్ 24(వుదయం విలేకరి): 1962 పశు ఆరోగ్య సేవా నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ సేవలకు గాను ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఉత్తమ సేవా పురస్కారం లభించగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎస్ కె సలీం కు హైదరాబాద్లోని ప్రధాన కార్యాలయం లో 1962 డైరెక్టర్ రిటైర్డ్ డీజీపీ డా.వెంకటేశం, స్టేట్ హెడ్ ఖాలీద్,ప్రాజెక్టు కో ఆర్డినేటర్ భాగేశ్ మిశ్రా చేతుల మీదుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎస్ కె. సలీం కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.1962 పశు ఆరోగ్య సేవా నిర్వహణలో అత్యుత్తమ సేవలు, వాహ నాల మెయింటెనెన్స్,సత్వర స్పంద న ఎక్కువగా సిఎఎస్ఈఎస్ చేయడం,సిబ్బంది పనితీరు ఇలా అన్ని విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సేవలందించి నందుకు గాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా కి రావడం జరిగిందని అన్నారు. ఉత్తమ పురస్కారం అందుకున్న కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎస్.కె.సలీం కు జిల్లాల కోఆర్డినేటర్లు,1962 సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం...

జగిత్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) జిల్లాకు చెందిన పలువురు పెన్షనర్ల పెండింగ్ సమస్యలు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిష్కారం చేయించినట్లు తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు బుధవారం జిల్లా కేంద్రంలోని టిపిసిఏ అసోసియేషన్ కార్యాలయంలో పరిష్కార పత్రాలను పెన్షనర్లకు హరి ఆశోక్ కుమార్ అందజేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడారు గత మూడు మాసాలుగా పెండింగులో ఉన్న 20 మంది పెన్షనర్ల వైద్య ఖర్చుల బిల్లులను హైదరాబాద్ డిఎంఈ లో మంజూరు చేయించామన్నారు పదవీ విరమణ చెందినప్పటికీ వివిధ శాఖల్లో పెండింగులో ఉన్న నలుగురి క్రమశిక్షణ కేసులను ఏజీ కార్యాలయంలో ఉన్న ఇద్దరి పెన్షన్ పెండింగ్ కేసులను టీఉద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ల సహకారంతో పరిష్కరించబడ్డాయని తమ అసోసియేషన్ పెన్షనర్ల సమస్యల కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం సహాయ అధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి ఉపాధ్యక్షులు వెలుముల ప్రకాశ్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు పి ఆశోక్ రావు సత్యనారాయణ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్ ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్ మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల తొలగింపుపై స్పందించిన దీదీ

23,123 మంది టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులను తొలగిస్తూ కోల్‌కతా హైకోర్టు జారీ చేసిన ఆదేశాలపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఇది హైకోర్టు ఏకపక్షంగా ఇచ్చిన తీర్పు అని అభిప్రాయపడ్డారు. దీనిపై మమతా బెనర్జీ ప్రభుత్వం బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. మొత్తం 23,123 మందిని జాబ్స్ నుంచి హైకోర్టు తొలగించడం అసంబద్ధమని తెలిపింది. కాగా 2016 సంవత్సరంలో ఈ రిక్రూట్‌మెంట్ జరిగింది.

# గోశాలలకు పశుగ్రాసం అందించి దాతృత్వం చాటిన దాతలు

### – మూగ జీవాలకు అండగా నిలవాలి సంజీవ్ స్వామి

ధర్మపురి ఏప్రిల్24(వుదయం విలేకరి): వేసవిలో మూగ జీవులకు పశు గ్రాసం అందజేసి మానవత్వం చాటాలని లక్ష్మీ కాళీ దుర్గ ఆలయ పూజారి గోశాల నిర్వాహకుడు సంజీవ్ స్వామి పేర్కొన్నారు. ధర్మపురి పట్టణంలో నిర్వహిస్తున్న గోశాలకు కాసర్ల రమణ,బొల్లం హరి,గడిపెల్లి శ్రీనివాస్,జక్కు రవీందర్ లు పశుగ్రాసం అందజేసి తమ ఉదారతను చాటగా వారిని సంజీవ్ స్వామి అభినందించారు.

ఈ సంధర్భంగా వారు మాట్లాడు తూ వేసవి లో గోశాలకి పశుగ్రాసం కొరత ఏర్పడగా దాతలకు తెలుపగా తక్షణమే పశు గ్రాసం అందజేశారని తెలిపారు. మూగ జీవులకి సేవ చేయడం కోటి పాపాల పరిహారం అని,దాతలు విరివిగా గోశాలకు పశు గ్రాసం అందజేయాలని, సహాయం చేయడానికి దాతలు స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ఉన్న లక్ష్మీ కాళీ దుర్గ ఆలయం లో గాని,9491018927 లో సంప్రదిం చాలని వారు



సూచించారు.

# శిశు సంరక్షణ సెలవులు మహిళలకు రాజ్యాంగ హక్కు...

### – సుప్రీంకోర్టు స్పష్టీకరణ...





జగిత్యాల ఎప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) మహిళా ఉద్యోగుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని టీబీసీ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు న్యాయవాది హరి ఆశోక్ కుమార్ ఉద్యోగుల సమాచారం కోసం తెలిపారు శిశు సంరక్షణ సెలవు మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కుగా పేర్కొందన్నారు అంగ వైకల్యం గల పిల్లల సంరక్షణలో ఉన్న తల్లికి శిశు సంరక్షణ సెలవు నిరాకరించడాన్ని తీవ్రమైన సమస్యగా పరిగణించింది హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగినికి జన్మత జన్యుపరమైన లోపాలు ఉన్న కుమారుడు జన్మించాడు దాంతో పుట్టినప్పటి నుంచే పలు ఆపరేషన్లు చేయాల్సివచ్చింది ఇందుకోసం ఆమె సెలవులన్నీ వాడేసింది సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ఆ మహిళా ఉద్యోగికి శిశు సంరక్షణ సెలవులు ఇవ్వాల్సి ఉండగా సంబంధించిన అధికారులు నిరాకరించారు దాంతో ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్రచూడ్ జస్టిస్ జేబి పార్టీవాలాల ధర్మాసనం విచారణ జరిపారు ఇలాంటి సందర్భాల్లో సీసీఎల్ఏ లు ఇవ్వక పోవడమేమిటని ప్రశ్నించింది సెలవులు నిరాకరిస్తే ఆమె ఉద్యోగాన్ని విడిచిపెట్టాల్సిన పరిస్థితి వస్తుందని అలాంటప్పుడు మరిన్ని సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేసింది దీనిపై విధాన పరమైన నిర్ణయం తీసుకోవడానికి హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది మహిళా శిశు సంక్షేమ కార్యదర్శి సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శులు సభ్యులుగా ఉండాలని సూచిస్తూ జులై 31 లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిందని హరి అశోక్ కుమార్ మహిళా ఉద్యోగుల సమాచారం కోసం కేసు వివరాలను తెలిపారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాల సందర్శన...

### – ప్యాడి క్లీనర్ ద్వారా శుద్ధి చేసిన ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు కొనుగోలు చేయాలి...
### – కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి....
### – మ్యాచర్ వచ్చిన తూకం ఎందుకు వేయడం లేదు...
### – త్వరితగతిన కొనుగోలు పూర్తి చేయాలి...
### – జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



జగిత్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలంలోని అల్లిపూర్ డిసిఎంఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా పర్యవేక్షించారు ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు ధాన్యమును ప్యాడి క్లీనర్స్ ద్వారా శుద్ధి చేసి ప్రభుత్వం సూచించిన విధంగా తూకం వేయాలని కొనుగోలు కేంద్రాలలో టోకెన్ రిజిస్టర్ ఇతర రిజిస్టర్ లను తనిఖీ చేశారు అనంతరం కొనుగోలు కేంద్రంలోని కొన్ని ధాన్యం కుప్పలను పరిశీలించారు అందులో కొన్ని కుప్పలు మ్యాచర్ వచ్చిన కానీ తూకం ఎందుకు వేయడం లేదని మ్యాచర్ యంత్రం తూకం వేసే యంత్రం ఎందుకు సర్టిఫై చేయలేదని ప్రశ్నించారు తదుపరి కొనుగోలు కేంద్రంలో త్వరితగతిన తూకం వేయాలని ఆదేశించారు జిల్లావ్యాప్తంగా మొత్తం 426 కొనుగోలు కేంద్రాలు ఉండగా 20058 కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రారంభించడం జరిగిందని అట్టి కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 31, 250.240 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని గత యాసంగి 2022 – 23 సీజన్లో ఈరోజు వరకు 522 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కొనుగోలు చేశారని ఈ యాసంగిలో ఎక్కువగా కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు ప్రతి కొనుగోలు కేంద్రాలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులైన నీడ మంచినీరు తాత్కాలిక టాయిలెట్ సమకూర్చుకోవాలని విద్యుత్ కనెక్షన్ ఆన్లైన్ వసతి ఉండాలని ఈ యాసంగిలో కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన వరి ధాన్యం అకాల వర్షాల కారణంగా పాడవకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో వారు అలాగే రైతులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పలు గ్రామాల మాజీ సర్పంచులు

### – కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
### – జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ



గద్వాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి): గద్వాల నియోజకవర్గ పరిధిలోని రిటైర్డ్ తహసీల్దారు మున్నెప్ప,కేటిదొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు తాండ మాజీ సర్పంచ్ సూర్య నాయక్, ఉమిత్యాల మాజీ సర్పంచ్ సక్కునాయక్, గట్టు మండలం వాయిలకుంట మాజీ సర్పంచ్ కృష్ణవేణి భర్త నరేందర్ నాయక్ లు బిఆర్ఎస్ పార్టీని వీడి జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ. మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం తమవంతు కృషి చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ఎస్టీ లకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ తాన్యనాయక్, కౌన్సిలర్ టి.శ్రీనివాసులు, నాగేంద్ర యాదవ్, మాలమహానాడు శ్రీనివాసులు, కొట్టేష్, జమ్మిచేడు ఆనంద్, ఆనంద్ గౌడ్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, రాము యాదవ్, స్వామి నాయుడు తదితరులు ఉన్నారు.

# నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి...

### – అదనపు కలెక్టర్ పి రాంబాబు



జగిత్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) నాణ్యత గల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు బుధవారం మెట్పల్లి మల్లాపూర్ ఇబ్రహింపట్నం మండలాల్లోని రామారావు పల్లె పెద్దాపూర్ ముత్యం పేట గోదూర్ ఇబ్రహింపట్నం అమ్మక్కపేట గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుండి కొనుగోలు చేసే వరి పంటను నాణ్యత గల వరినీ కొనుగోలు చేయాలని కేంద్రం ఇంఛార్జి లను ఆదేశించారు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను అదనపు కలెక్టర్ పరిశీలించారు కొనుగోలు కేంద్రంలో రైతులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న తరుణంలో నీడ ఏర్పాటు చేయాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు ఆయన వెంట డిటిసిఎస్ ఉమాపతి తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు

# క్షతగాత్రులను పరామర్శించిన మాజీ ఎంపీ సీతారాం నాయక్,కోడలు ప్రియాంక



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ వుదయం ప్రతినిధి డోర్నకల్ పట్టణం యాదవ్ నగర్ కి చెందిన కొండూరి నరేష్, లివర్ ఇన్ఫెక్షన్ తో ఖమ్మం ప్రైవేటు హాస్పటల్ చికిత్స పొందుతున్న నరేష్, ను మరియు ఈ మధ్య కాలంలో డోర్నకల్ శివారులో బైక్ ప్రమాదంలో గాయపడిన, రామాకుంట తండకు చెందిన మంగీలాల్, ఖమ్మం ప్రశాంతి, హాస్పిటల్ వెళ్లి పరామర్శించిన మహబూబాబాద్ బిజెపి పార్టీ పార్లమెంటు అభ్యర్థి అజ్మీరా సీతానాయక్, కోడలు అజ్మీర ప్రియాంక రాజేష్, అనంతరం నరేష్, మంగీలాల్, ఆరోగ్య పరిస్థితులను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు .. బాధిత కుటుంబాలకు మనోధైర్యం నింపి నేనున్నానని భరోసా ఇచ్చారు, నరేష్, మంగీలాల్ ,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అనిల్ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే స్వగ్రామం తుమ్మలగుంటలో వైసీపీకి షాక్

### – చెర్లోపల్లి నుంచి జోరుగా వలసలు. ఎమ్మెల్యే స్వగ్రామం



తిరుపతి జిల్లా,చంద్రగిరి,ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి): తుమ్మలగుంటలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. వైసీపీకి చెందిన 2వ వార్డు మెంబర్ జి.రాధా రాయల్, జి.సుబ్రమణ్యం రాయల్, సాయితేజ రాయల్ లు సైకిల్ ఎక్కేశారు. బుధవారం తిరుపతి రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో మండల నాయకులు ఈశ్వర్ రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి అధ్యక్షతన తుమ్మలగుంట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు బిరుదాల భాస్కర్ రెడ్డి, డి.కరుణాకర్ రెడ్డిల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అందరూ కలిసి కట్టుగా పులివర్తి నానిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో తెలుగు దేశం పార్టీ నాయకులు కె.శ్రీనివాసులు, ఓ.కేశవులుశెట్టి, బి.తులసీరామి రెడ్డి, కె.రేవంత్ రెడ్డి, పి.భరత్ కుమార్ రెడ్డి, కె.భాస్కర్ రెడ్డి, యం.అయ్యప్ప, శ్రీను, శేఖర్ పాల్గొన్నారు.

**చెర్లోపల్లిలో నుంచి జోరుగా వలసలు.**

తిరుపతి రూరల్ మండలం, చెర్లోపల్లి పంచాయతీకి చెందిన నేతలు తులసి, చంద్రమౌళి, శివరాజు, మహేష్, సుమన్, గణేష్, సాయి, భువనేశ్వర్ రెడ్డి తదితరులు పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అందరికి కండువాలు కప్పిన పులివర్తి నాని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. తిరుపతి రూరల్ లో , చిగురు వాడ, ముండ్ల పూడి, లో పలువురు చేరిక. రాయల పురంలో పంచాయతీ ఎంఎల్ఏ అనుచరులు నవీన్, విజయ్ లు వై సి పి వీడి టిడిపి లో చేరారు. చేరిన వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రజలే వై సి పి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో వై సి పి పాలనలో అభివృద్ధి కుంటు పడిందని ఉపాధి అవకాశాలు లేఖ యువత ఇతర రాష్ట్రాల కు వలసలు వెళ్తున్నారన్నారు.

# ఇంటర్ ఫలితాలలో విజయ దుందుభి మోగించిన కరిమల విద్యార్థులు



జన్నారం,ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి) ఇంటర్ ఫలితాలలో కరిమల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. బుధవారం రోజున ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలో గల కరిమల జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లా,మండల,రాష్ట్ర స్థాయిలో తమ సత్తా చాటి మంచి ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మణ్,రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ తెలిపారు.

బైపిసి సెకండియర్ విభాగంలో శ్రీవల్లి స్టేట్ ర్యాంక్ సాధించగా ఫస్ట్ ఇయర్ బైపిసి విభాగంలో నేహా తమన్న 426 మార్కులు సాధించి జిల్లా ర్యాంకు సాధించింది. ఎంపీసీ సెకండ్ ఇయర్ విభాగంలో తమన్న నాచ్ 930 మార్కులు ఎంపీసీ ఫస్ట్ ఇయర్ విభాగంలో కదార్ల 415 మార్కులు సాధించి కళాశాలకు మండలానికి మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా వారిని కరిమల కళాశాల చైర్మన్, జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, అకాడమిక్ డైరెక్టర్ దేవర ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ యదులాపురం లక్ష్మణ్, కళాశాల డీన్ కొలివాడ అన్నపూర్ణ, కళాశాల అధ్యాపక బృందం,తల్లిదండ్రులు అభినందించారు.

# ఇంటర్ మీడియట్ ఫలితాల్లో పిఆర్బీఎం విద్యార్థుల ప్రభంజనం...



కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో డి కార్తికేయ 467/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు బీపీసీ మొదటి సంవత్సరం విభాగంలో కుభ అంజన 434/440 సీఈసీ విభాగంలో వి మధులిక 482/500 మార్కులు సాధించి పట్టణంలో ప్రథమ స్థానం సాధించారు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఇందూరి రిషిత 984/1000 బిపిసి విభాగంలో ఇర్ఫాన్ నవీద్ 970/1000 సిఈసి విభాగంలో అలీనా 970/1000 మార్కులు సాధించారు వీరిని కళాశాల కరస్పాండెంట్ పోతానీ ప్రవీణ్ కుమార్ అభినందించారు

# ఇంటర్ లో 467 మార్కులతో ప్రతిభ చాటిన అభిలాష్ గౌడ్



వెల్దండ ఏప్రిల్ 24 ( వుద యం ప్రతినిధి) మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన తిరుమందాస్ అభిలాష్ గౌడ్ హైదరాబాద్ లోని నారాయణ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 467 మార్కులు సాధించి ప్రతిభ చాటారు అభిలాష్ గౌడ్ పదవ తరగతి కల్వకుర్తిలోని విబిఎస్ పాఠశాలలో చదివాడు తల్లిదండ్రులు గ్రామస్తులు పలువురు అభిరాజ్ గౌడ్ ను అభినందించారు. మండల కేంద్రంలోని మోడల్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 51 శాతం ఉత్తీర్ణత ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 55% ఉత్తీర్ణత పొందారు రావి చెట్టు భావితంలో చెందిన విశాంత్ 466మార్కులు , అంతిరెడ్డిపల్లికి చెందిన శ్లోక 465 మార్కులు, నేరటి వైశాలి 459 , జాహ్నవి బైపీసీలో 437 మార్కులు సాధించారు

# ఆరవ రోజు 4 నామినేషన్లు

### – ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాగర్ కర్నూల్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి ఆరవ రోజు బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తెలిపారు. 01) విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా ఒగ్గు వినయ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు,%ా%02) ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థిగా విసనకర్ర అమర్నాథ్ ఒక సెట్టు నామినేషన్ పత్రాలు. %03) ఇండిపెండెంట్ అభ్యర్థి గీత తన రెండవ సెట్టు నామినేషన్,04) ఇండిపెండెంట్ అభ్యర్థి లంద బిక్షపతి తన రెండవ చెట్టు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని తెలిపినారు . నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఇప్పటివరకు 15 మంది అభ్యర్థులు మొత్తం 23, నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు. గురువారం 3 గంటల వరకు మాత్రమే నామినేషన్లు దాఖలు చేసేందుకు తుది గడువు ఉంటుందని తెలిపారు. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగుస్తుందన్నారు ఆయన తెలిపారు

# ఇంటర్ లో స్టేట్ ఫస్ట్ పేట విద్యార్థిని

నారాయణపేట టౌన్ ఏప్రిల్ 24( వుదయం ప్రతినిధి): ఇంటర్ లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన నారాయణపేట గొడుగు గేరి వీధికి చెందిన విద్యార్థినీ పోషల్ అనన్య ను పలువురు అభినందించారు. 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి స్టేట్ లో మొదటి ర్యాంకు సాధించినందుకు కళాశాల యాజమాన్యం, పట్టణ ప్రజలు ఈ సందర్భంగా అభినందించారు భవిష్యత్తులో మరిన్ని పెద్ద చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు కోరారు.

# నామినేషన్ కు పెద్దల ఆశీర్వాదం..

తిరుపతి జిల్లా, చంద్రగిరి, ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): గురువారం నామినేషన్ కోసం గౌరవ పెద్దలు మాజీ మంత్రి గల్లా అరుణ అక్క, గల్లా రామచంద్ర గార్లను చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఏ అభ్యర్తి పులి వర్తి నాని, వారి సతీమణి పులి వర్తి సుధారెడ్డి పూతలపట్టు, పేటమిట్ట వద్ద మర్యాద పూర్వకంగా కలసి గురువారం నామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్న నేపథ్యంలో దంపతులు ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా భారీ మెజార్టీతో విజయం సాధించాలని గల్లా అరుణకుమారి దంపతులు ఆశీర్వాదించారు. చంద్రగిరి కోట పై పసుపు జెండా రెపరెపలు చూడాలని ఆకాంక్షించారు.

## రైతు మిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయం ప్రారంభం...

- రైతులు లాభసాటి పంటలను పండించుకోవాలి...
- మన నేలను ఆరోగ్యాలను రక్షించుకోవాలి...
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా







జగిత్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో అల్లిపూర్ రైతు మిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ప్రారంభించారు అనంతరం జిల్లా కలెక్టర్ శేక యాస్మిన్ భాషా మాట్లాడుతూ అల్లీపూర్ రైతు మిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ గత సంవత్సరం నాబార్డ్ చేత మంజూరు చేయబడిందని ఈ సంవత్సరం మార్చి నెలలో రిజిస్టర్ కావడం జరిగిందని ఈ కంపెనీలో దాదాపు 300 నుండి 50 ఫార్మర్స్ అయ్యారని అలాగే దాదాపు 5 లక్షల వరకు షేర్ క్యాపిటల్ కూడా కలెక్ట్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు ముఖ్యంగా ఈ కంపెనీ దాదాపు అల్లిపూర్ చుట్టుపక్కల 6 గ్రామాలకు కవర్ చేస్తుందని అలాగే ఈ అల్లిపూర్ కంపెనీలో ముఖ్యమైన పంటలు వరి మామిడి పసుపు కొన్ని రకాల వెజిటేబుల్స్ ఈ ఎస్ పి సి ఎల్ కి నాబార్డ్ దాఫా దాఫాలుగా 43 లక్షలు మూడు నుంచి ఐదు సంవత్సరా%శ్రీ% కాలంలో గ్రాండ్ చెల్లించడం జరుగుతుందని అలాగే ఈ ఎఫ్ ఓ కి ఒక సీఈవో అకౌంటెంట్ ఉండడం జరుగుతుందని పేర్కొన్నారు అలాగే బిజినెస్ ప్లాన్ కూడా ప్రిపేర్ చేయడం జరుగుతుందని దీని యొక్క ముఖ్య ఉద్దేశం రైతులను సంఘటితం చేసి రైతులకు లాభసాటి వ్యవసాయం ఇవ్వడం అలాగే రైతులకు ఈ ప్రాసెసింగ్ ఫెసిలిటీస్ కావచ్చు రైతులకు ఇంకా తక్కువ ధరకే మనకు ఫెర్టిలైజర్స్ కావచ్చు బిస్కెట్స్ కావచ్చు అని తెలిపారు అనంతరం మేడిపల్లి రాయికల్ మండలం జగిత్యాల రూరల్ మండలం ఒక్కొక్క మండలానికి ఒకటి చొప్పున 350 మనకు మంజూరు చేయడం జరిగిందని ఈ కార్యాలయం ఆరబ్బానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దీనిలో ఉన్న సభ్యులు రెగ్యులర్గా చేసే రీతిలో వ్యవసాయం కాకుండా సృజనాత్మకంగా విజ్ఞానాన్ని ఉపయోగిస్తూ లేటెస్ట్ టెక్నాలజీ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడితో అదనంగా లాభాలను ఆర్జించాలని సూచించారు అలాగే రైతులందరూ కూడా సుస్థిర వ్యవసాయం వైపు అడుగులు వేయాలని వైవిధ్యభరిత పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఒక రైతు తన అవసరాలకు సంబంధించిన అన్ని రకాల ధాన్యాలని కూరగాయలను గాని తనే తన పొలంలో పండించుకునే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఇంకా ఈ ఉత్పత్తిదారుల సంఘం లో ఉన్న సభ్యులను వివిధ ప్రదేశాల్లో అభ్యుదయ రైతులు పండిస్తున్న వివిధ రకాల పద్ధతులను గమనించేలా క్షేత్రస్థాయిలో ప్రదర్శనలకు ఏర్పాటు చేయవలసిందిగా అధ్యక్షుల వారిని కోరడం జరిగింది. అలాగే వ్యవసాయ అధికారులను గాని బ్యాంక్ వారిని శాస్త్రీయవేత్తలను గాని ఈ సభ్యులకు ఆధునికత ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాల్సిందిగా సూచించారు అలాగే రైతులు సేంద్రియ వ్యవసాయం సహజ వ్యవసాయం వైపు కూడా చూస్తూ మన నెలను ఆరోగ్యాలను రక్షించుకోవాలని మన ముందు తరానికి ఒక మంచి వాతావరణాన్ని ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎఫ్ పి ఓ ప్రెసిడెంట్ శంకర్ లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటరెడ్డి నాబార్డ్ ఇది మనోహర్ రెడ్డి డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ వాణి అగ్రికల్చర్ స్టేషన్ పొలాస సైంటిస్ట్ రజని దేవి లోకల్ బ్రాంచ్ టిజిబి బ్యాంకు మేనేజర్ పాల్గొన్నారు

## వివాహ వేడుకకు హజరైన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



అలంపూర్ ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి): ఉండవెల్లి: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామానికి చెందిన మద్దిలేటి కుమారుడు ( రామకృష్ణ వేడ్స్ మమత ) ల వివాహ వేడుకకు ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలుకి సహాయం చేసి మానవత్వం చాటుకున్న జ్యోతి పండాల్, హుగ్గెల్లి వాసులు

సంగారెడ్డి జిల్లా వుదయం దినపత్రిక జహీరాబాద్ ఏప్రిల్, (24): హాలీకెడ్ లో నివాసం ఉంటున్న సుశీల భాయ్ అనే వృద్ధురాలు పూణే లో నివాసం ఉ%శీ%టున్న తన కొడుకు దగ్గర నుండి హాలికెడ్ కి వస్తున్న సమయం లో తప్పి పోయి హైదరాబాద్ ఎంజీబీస్ బస్ స్టేషన్ లో కింద పడి గాయాల పాలైన వృద్ధురాలుని రాష్ట్ర పులే అవార్డు గ్రహీత జ్యోతి పండాల్ జహీరాబాద్ లో నివాసం ఉ%శీ%టున్న తన ఇంటికి తీసుకు వచ్చి ఒక రోజు జ్యోతి పండాల్ ఇంట్లో నే నివాసం ఏర్పాటు చేసి మరుసటి రోజు ఆసుపత్రిలో వైద్యం చేయించి హుగ్గెల్లి లో నివాసం ఉ ంటున్న ఇద్దరి యువకుల సహాయంతో ఆ వృద్ధురాలుని హాలికెడ్ లో ఉంటున్న తన కూతురి దగ్గరికి పంపించడం జరిగింది. తన తల్లి తప్పి పోయిందన విషయం తెలుసుకున్న కొడుకు చుట్టు పక్కల ప్రాంతాలలో ఉన్న పోలీస్ స్టేషన్ లలో పిర్యాదు చేయడం జరిగిందని మరియు సీసీ టీవీ ఫుటేజ్ ల సహాయంతో గాలింపు చేశామని ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆ వృద్ధురాలి కుమారుడు అన్నారని జ్యోతి పండాల్ తెలిపారు. మా తల్లిని మా వద్దకు చేర్చినందుకు చాలా సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు అన్నారని జ్యోతి పండాల్ పేర్కొన్నారు.

# ఓటు వేయడం మన బాధ్యత...

- స్వీప్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్ లకు ఓటరు అవగాహన కార్యక్రమం








జగిత్యాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) ఓటు వేయడం మనందరి బాధ్యత అని అర్హత గల ప్రతి ఒక్కరూ రానున్న లోక్ సభ ఎన్నికల్లో తమ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకోవాలని జిల్లా స్వీప్ అధికారులు కోరారు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిణి షేక్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు మున్సిపల్ 6వ వార్డులో బుధవారం స్వీప్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ సహకారంతో ట్రాన్స్ జెండర్ లతో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారిణి వాణిశ్రీ స్వీప్ అధికారులు ఎస్సి కార్పొరేషన్ ఈడి కె లక్ష్మీనారాయణ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి చిత్రు స్వీప్ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ తో పాటు అంగన్వాడి ఉద్యోగులు బిఎల్వోలు ఉమెన్ ఎంపవర్ మెంట్ ఉద్యోగులు జిల్లా ఎన్నికల ఐకాన్ ట్రాన్స్ జెండర్ నిహారిక ట్రాన్స్ జెండర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డులో ఒక ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ మే 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అర్హత గల ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే సివిజిల్ యాప్ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ లను వినియోగించుకోవచ్చునన్నారు కాగా అంతకుముందు సమావేశంలో ట్రాన్స్ జెండర్లు తమ జీవనోపాధి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా అధికారయంత్రాంగం దృష్టి పెట్టి పరిష్కరించి తమకు ఉపాధి కల్పించాలని కోరారు

# ప్రతి ఒక్కరు డయల్ -100 కాల్స్ పై అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ఎస్పీ రితిరాజ్



గద్వాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి): ధరూర్ మండల కేంద్రం లో పోలీస్ శాఖ అద్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ అవగహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రితిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ డయల్ -100 పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలనీ, సైబర్ నేరాల పై ప్రజలు జాగ్రత్త ఉండాలనీ, అత్యాశకు పోయి తమ విలువైన డబ్బును వృదా చేసుకోవద్దు అని ఎస్పీ అన్నారు. అత్యవసర సమయంలో ఉపయోగించే డయల్ -100 పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలనీ, పోలీస్ సహాయం పొందాల్సి వేస్తే వెంటనే డయల్ -100 కు కాల్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీస్ అక్కడకు చేరుకొని చర్యలు చేపడతారు అనీ అన్నారు. అలాగే కాలానుగుణంగా పెరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ఎమ్ఎస్, ఈ మెయిల్ ద్వారా గాని, వాట్సప్, ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేశారో మీ మొబైల్ మొత్తం డేటా సైబర్ నేరగాళ్ల చేతుల్లో కి వెళ్ళి మన యొక్క ఇమేజేస్ ను, కాంటాక్ట్ నెంబర్లను చౌరి చేస్తారని అనంతర%శీ% డబ్బులు ఇవ్వాలని లేదంటే ఇమేజెస్ నూ మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తామని బెదిరిస్తారని కావున అలాంటి లింక్స్ క్లిక్ చేయకుండ మొబైల్ వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇలా రకరకాల మార్గాల ద్వారా మోసం చేయడానికి ప్రయత్నిస్తారు అని వారి పట్ల జాగ్రత్త ఉండాలనీ అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే జరిగిన వెంటనే స్పందించి 1930 కి కాల్ చేసి, ఎన్ సి ఆర్ పి పోర్టల్ (www.cybercrime.gov.inలో ఫిర్యాదు చేయలని , పోలీసులు డబ్బులు ట్రాన్ఫర్ అయిన నేరగాళ్ల బ్యాంకు అకౌంట్ లను ఫ్రిజ్ చేసి కోర్టు అనుమతి ద్వారా ప్రోసెస్ చేసి ఫ్రిజ్ అయిన అమౌంట్ ను తిరిగి బాధితులకు అప్పగించడం జరుగుతుందని, జిల్లా లో ఇప్పటి వరకు 36 వేల రూపాయలను సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగిందని అన్నారు. గ్రామీణ ప్రాంతం నుండి ఆర్మీ అగ్నివీర్ ఉద్యాగానికి ఎంపిక అయిన విద్యార్థినిని, డాక్టరేట్ పొందిన విద్యార్థిని జిల్లా ఎస్పీ అభినందించారు. దేశవ్యాప్తంగా ఆర్మీలో చేరేందుకు అగ్ని వీర్ ఉద్యాగాలకు రెండవ రిక్రూట్మెంట్ జరిగినా దానిలో గద్వాల్ జిల్లా కేటి దొడ్డి మండలం చింతలకుంట గ్రామానికి చెందిన ఎం.సునీతను, పేద కుటుంబం నుండి పట్టు దలతో జన్యు శాస్త్రం లో డాక్టరేటు పొందిన మెల్లచెరువు గ్రామానికి చెందిన సుధ రాణి నీ జిల్లా ఎస్పీ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగ ఎస్పీ జిల్లా లో మారుమూల గ్రామీణ ప్రాంతం నుండి పట్టుదలతో చదివిన ఇద్దరు మహిళలు పట్టుదల, కృషి తో చదివి ఆర్మి ఉద్యోగానికి, ఇంకొకరు డాక్టరేట్ పొందడం అభినందనీయం అని, జిల్లా లో చదువుతున్న బాలికలు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. మహిళలు దేనిలో తక్కువ కాదు ఆని, ఎంతో శ్రమతో కూడిన అగ్నివీర్ ఉద్యోగానికి తెలంగాణ నుండి నలుగురు బాలికలు ఎంపిక కాగా అందులో ఒకరు మన జిల్లా బాలిక కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. ప్రతి ఒక్కరు బాలికలను చదివించాలని, యువత కూడా ఉన్నతమైన లక్ష్యాలను ఎన్నుకొని ఆ దిశగా ప్రయత్నం చేయలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు .అనంతరం విద్యార్థినిలు వారు ఎదుర్కున్న సవాళ్లను, విజయాల కోసం చేసిన కృషిని ప్రజలకు వివరించారు. అనంతరం గద్వాల్ సి. ఐ బీమ్ కుమార్ రోడ్డు భద్రత నియమాలు, పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినప్పుడు వెంటనే రీసిప్ట్ పొందుట గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# డ్యూరోప్లై దేశవ్యాప్తంగా 1,050 మంది గౌరవనీయ డీలర్‌లనుశు భారంభ్ కిట్ మరియు డీలర్ సర్టిఫికేట్‌లతో సత్కరించింది

- శుభరంభ్ కిట్‌లో రామాలయం, రామ్ చరిత్ మానస్మరియు చరణ్ పాదుకా యొక్క పవిత్ర ప్రతిరూపం ఉన్నాయి.
- డ్యూరోప్లీ ప్లైవుడ్ పరిశ్రమలో విలువలను నిలబెట్టడం యొక్కప్రాముఖ్యతను సూచిస్తూ,
- శ్రీరాముని శాశ్వతమైన బోధనలనుండి ప్రేరణ పొందింది.
- కస్టమర్ల ఇంటి ఇంటీరియర్స్ తరతరాల వరకు నిలిచేలాప్రీమియం ప్లైవుడ్
- నిర్ధారించడంలో గొప్ప ధర్మాలనురూపొందించడానికి డ్యూరోప్లై కట్టుబడి ఉంది



న్యూఢిల్లీ, ఏప్రిల్ 25, 2024: డ్యూరోప్లై, భారతదేశం యొక్కప్రీమియం మరియు ప్రముఖ ప్లైవుడ్ కంపెనీలలో అత్యంత గొప్పవారసత్వం కలిగిన కంపెనీ, దాని విలువైన డీలర్‌లను 'శుభారంభ్' స్వాగత కిట్‌తో సరికొత్త సంవత్సరానికి స్వాగతించింది, ఇది శుభప్రారంభాలు మరియు అభివృద్ధిని సూచిస్తుంది. డ్యూరోప్లైదేశవ్యాప్తంగా 1,050 మంది గౌరవనీయమైన డీలర్‌లను శుభారంభ్కిట్ మరియు డీలర్ సర్టిఫికెట్‌లతో సత్కరించారు. శుభారంభ్ కిట్‌లోపవిత్ర రామ మందిరం, ఇతిహాసమైన రామ్ చరిత్ మానస్ మరియుచరణ్ పాదుక యొక్క ప్రతిరూపం ఉన్నాయి. మిస్టర్ అఖిలేష్ చిట్లాంగియా, మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డ్యూరోప్లై ఇలా అన్నారు, "రాముడు యొక్కజీవితం సమగ్రత, స్థితిస్థాపకత మరియు కరుణ యొక్క సద్గుణాలనుఉదాహరణగా చూపినట్లే, మా గౌరవనీయమైన కస్టమర్‌లకుప్రీమియం ప్లైవుడ్‌ను అందించాలనే మా నిబద్ధతతో డ్యూరోప్లీలోమేము అతని బోధనల నుండి ప్రేరణ పొందాము. మా తయారీప్రక్రియలో మేము సమగ్రతకు ప్రాధాన్యతనిస్తాము, మా ఉ ద్యోగుల పట్లకరుణను ప్రదర్శిస్తాము. , కస్టమర్‌లు మరియు పర్యావరణం మా శ్రేణి ప్లైవుడ్, బ్లాక్‌బోర్డ్‌లు, తలుపులు మరియు లామినేట్‌లుస్థితిస్థాపకంగా ఉంటాయి, మా గౌరవనీయమైన కస్టమర్‌లఇంటీరియర్‌లు తరతరాలుగా నిలిచేలా చేస్తాయి." అతను ఇంకా ఇలా అన్నారు, "డ్యూరోప్లైలో, శ్రీరాముని శాశ్వతవిలువలను ప్రతిబింబిస్తూ ధర్మమార్గానికి కట్టుబడి ఉండటమే మారోజువారీ నిబద్ధత. శ్రీరాముని బోధనలు మరియు అతని జీవితప్రయాణం పట్ల మన అంకితభావాన్ని ప్రతిబింబించేలా శుభారంభ్కిట్‌లోని విషయాలు ఉద్దేశపూర్వకంగా ఎంపిక చేయబడ్డాయి." డ్యూరోప్లైకి చెందిన గౌరవనీయమైన డీలర్‌లు శ్రీరాముని యొక్క అదేకాలాతీత విలువలు మరియు సద్గుణాలను పంచుకుంటారు, అందువల్ల, వారి 2024 - 25 డీలర్ సర్టిఫికేట్‌లతో పాటు శు భారాంభ్కిట్‌ను అందుకోవడం ఆనందంగా ఉంది. పవిత్రమైన రామాలయం, రామ్ చరిత్ మానస్ మరియు చరణ్పాదుకా యొక్క ప్రతిరూపం సంప్రదాయం పట్ల డ్యూరోప్లై యొక్కగౌరవం మరియు ధర్మం మరియు సమగ్రత యొక్క విలువలనుసమర్థించడంలో దాని అంకితభావానికి స్పష్టమైన అవతారం. లార్డ్ రామ బోధనలు సమగ్రత మరియు స్థితిస్థాపకతనునొక్కిచెప్పినట్లు, డ్యూరోప్లై యొక్క ఉత్పత్తులు కాల పరీక్షనుతట్టుకునేలా రూపొందించబడ్డాయి, రాముని యొక్క కాలాతీతజ్ఞానం యొక్క సారాంశాన్ని మూర్తీభవిస్తూ వినియోగదారులుమరియు ఇంటీరియర్‌లు ఒకే విధంగా ఉండేలారూపొందించబడ్డాయి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్

చెన్నరావుపెట . ఏప్రిల్. 24. (వుదయం ప్రతినిధి ): నూతన వదు వరులకు పీసీసీ సభ్యులు పెండెం రామనంద్ ఆశీర్వాదం అందించారు. చెన్నారావుపేట మండలం ఎల్లాయగూడెం మాధవనగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంచాల శ్రీనివాస్-స్వర్ణ దంపతుల కూతురు దివ్యశ్రీ-నిఖిల్ ల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్,చిప్ప ఈశ్వర్, బిట్ల మనోహర్,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత రంజిత్, మేడం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..

- చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే...



పరకాల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి ): మోసపూరిత హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని,ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే సత్తా ఆ ప్రభుత్వానికి లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పరకాల నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. లోక్‌సభ ఎన్నికలు రాగానే ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఒకసారి మోసపోతే అది నాయకుల తప్పు అవుతుందని, .. రెండోసారి కూడా మోసపోతే అది వందకు వందశాతం ప్రజలదే తప్పు అవుతుందన్నారు. అందుకే రెండోసారి మోసపోదామా అని ఈ సందర్భంగా ఆయన ప్రజలను ప్రశ్నించారు. మతం పేరుతో విద్వేషాలు నింపి ఎంపీ సీట్లు గెలవాలని భావిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలి. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజెప్పాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ప్రజలకు తెలిసిపోయింది.బీజేపీని ప్రజలు విశ్వసించడంలేదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతు తెలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని,నాలుగు కోట్ల ప్రజలను నమ్మించి మోసం చేసిన అబద్దాల హస్తం పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు ఎదురు చూస్తున్నారన్నారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి డా. మారేపల్లి సుధీర్ కుమార్ గారికి అత్యధిక మెజారిటీ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో షైన్ ప్రభంజనం




హనుమకొండ, ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సరం ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఎమ్.పి.సి మరియు బై.పి.సి.లో మొదటి ర్యాంకు సాధించి కార్పొరేట్ విద్యాసంస్థలకు సమానంగా ఫలితాలను అందజేయడం జరిగిందని షైన్ విద్యాసంస్థల ఛైర్మన్ మూగుల కుమార్ యాదవ్, డైరెక్టర్లు పి. రాజేంద్రకుమార్, మూగుల రమ, షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జె. శ్రీనివాస్, ఐఐటి కో-ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్లు సంయుక్తంగా తెలియజేశారు. బుధవారం విడుదల చేసిన ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సరం ఫలితాలలో షైన్ జూనియర్ కాలేజి రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించడం చాలా సంతోషంగా ఉ ందని సంతోషం వ్యక్తం చేశారు. షైన్ విద్యాసంస్థలు మొదటి నుండి ఇంటర్మీడియట్ విద్యలో అత్యుత్తమమైనటువంటి శిక్షణను వరంగల్లో అందించడం జరుగుతుందని వారు అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులను సైతం చక్కటి అకాడమిక్ ప్రోగ్రామింగ్ మరియు ప్రణాళికల ద్వారా అద్భుతమైన ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్రస్థాయిలో ఎంపీసీ మొదటి సంవత్సరంలో ఆర్. సంజయ్ -468 (2438105683), ఏం. సంజయ్ -467 (2438106237), జి.వికాస్-467 (2438106613), 7గురు విద్యార్థులకు 466 మార్కులు, 8 మంది విద్యార్థులకు 465 మార్కులు తమ్ముడు మరియు బైపిసి మొదటి సంవత్సరంలో కే. సహస్ర -436 (2438103040), డి. ఇందు-436 (2438104737), వై. చందన-436 (2438101585), ఇ.సాహితి -436 (2438104400), బి. సాయి నివేదిక -436 (2438104949), ఎస్. సాయి ప్రశాంతి -436 (2438105968), ముగ్గురు విద్యార్థులకు 435 మార్కులు. ముగ్గురు విద్యార్థులకు 434 మార్కులు, ఇద్దరు విద్యార్థులకు 430 మార్కులు, రెండవ సంవత్సరం ఎమ్.పి.సి.లో వి.సరయు-992 (2438203066), పి. వేద-987 (2438203314), ముగ్గురు విద్యార్థులకు 986 మార్కులు బై.పీ.సీ లో టీ. హెూమ ప్రియ -991 (2438202138), బి శ్రీ పూజ -990 (2438203136) సాధించిన విద్యార్థులను అభినందిచారు. వీరితోపాటుగా రెండవ సం?రం ఎమ్.పి.సి.లో 970 మార్కులకు పైగా 25 మంది విద్యార్థులు, బై.పి.సి.లో 960 కి పైగా 20 మంది విద్యార్థులు అలాగే మొదటి సంవత్సరం ఎమ్.పి.సి.లో 460కి పైగా మార్కులు 45 మందికి పైగా మరియు 15 మందికి పైగా విద్యార్థులు 430కి పైగా మార్కులు సాధించారు. ఈ కార్యక్రమములో షైన్ విద్యా సంస్థల కళాశాలల ప్రిన్సిపాల్స్ శ్రీ మారబోయిన రాజు గౌడ్, కొత్తకొండ శ్రీనివాసన్ గౌడ్, ప్రవళిక, అధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగారెడ్డి జంగిలి వెంకటి కర్ణాకర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో ఆర్ డి విద్యార్థుల విజయభేరి




హనుమకొండ, ఏప్రిల్ 24(వుదయం ప్రతినిధి): ఇంటర్ ప్రథమ , ద్వితీయ సంవత్సర ఫలితాలలో ఆర్ డి కళాశాల విజయ డంక మోగించింది. ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 466 ,466 మార్కులు సాధించడమే కాక 460 మార్కులకు పైగా 11 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు.

బైపిసి విభాగంలో 436, 436 మార్కులు సాధించడమే కాక 430 మార్కులకు పైగా పదిమంది విద్యార్థులు అత్యుత్తమ మార్పులు సాధించారు. అని ఆర్ డి యజమాన్యం తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలోని కళాశాలలో ఉత్తీర్ణత శాతంలో కూడా ఆడి విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆర్డి కళాశాల ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధిస్తూ తన స్థానం ఎప్పుడూ ఉన్నతం గా నిలుపుకుంటుంది. ద్వితీయ సంవత్సర ఫలితాలలో 988,985 మార్కులు సాధించడమే కాక 980 మార్కులకు పైగా పదిమంది విద్యార్థులు విజయ సాధించారు.

అని ఆర్ డి యాజమాన్యం తెలిపింది. ఈ అద్భుత విజయాలను సాధించిన విద్యార్థులను అంకిత భావంతో పనిచేసిన అధ్యాపకులను సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల యజమాని డాక్టర్ కొండూరు రామ్మూర్తి , బండి మల్లేశం ప్రత్యేకత అభినందనలు తెలియ చేశారు.

# యేసు క్రీస్తు పునరుద్దాన మహోత్సవ ప్రాంతీయ జాతరకు ఏర్పాట్లు పూరి

లక్షెట్టిపేట ఏప్రిల్ 24 ( వుదయం విలేఖరి): తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన లక్షెట్టిపేట సిఎస్ఐ చర్చిలో ఈనెల 25, 26 తేదీలలో జరగనున్న ఏసుక్రీస్తు పునరుత్థాన మహోత్సవ ప్రాంతీయ ప్రాంతీయ జాతరకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు చర్చి ఫాదర్ కరుణాకర్ తెలిపారు. ప్రతి ఏటా ఈ జాతరను ఎంతోఘనంగా నిర్వహించడం పరిపాటిగా మారింది. ఈ జాతరను తిలకించడానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండే కాకుండా వరంగల్, కరీంనగర్,నిజాంబాద్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి వందల మంది భక్తులు తరలివచ్చి రెండు రోజులపాటు చర్చి వద్ద ఉండే జాతరను తిలకించి యేసు ఆశీస్సులు పొందుతారు. 30 ఎకరాల విశాలమైన స్థలంలో జాతరలో పలు రకాల స్టాళ్లు ఏర్పాట్లు చేస్తారు. 25న ఉదయం 10 గంటలకు ఆరాధనతో ప్రారంభమైన జాతర 26 న తెల్లవారుజామునతో ముగుస్తుంది. జాతరలో బిషప్ పద్మారావుతో పాటు పలువురు చర్చి పాస్టర్లు దైవ సందేశాన్ని అందిస్తారు. అంతే కాకుండా సిలువ గుట్ట వరకు వెలిగింపు ఆరాధన కార్యక్రమం జరిపిస్తారు. అనంతరం స్తుతి ఆరాధన గీతాలతో పాటు, అబ్రహం చరిత్రబుర్రకథ చెప్పించడం జరుగుతుంది.అంతేగాకుండా పలు గ్రామ సంఘాల వారిచే పలు రకాల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు లక్షరిపేట పట్టణం సంగస్తులచే రక్షణ మార్గము నాటిక ప్రదర్శింపబడుతుంది. జాతరను తిలకించడానికి ఇప్పటికే



ఎంతో దూరాన ఉన్న క్రైస్తవ కుటుంబీకులు ఇప్పటికే పట్టణానికి చేరుకున్నారు. గురువారం సాయంత్రం ఐదు గంటలకు ఊట్కూరు చౌరస్తా నుండి ఎంతో ఘనంగా ఈ జాతర ఉత్సవాలను ప్రారంభిస్తారు. జాతరణకు తిలకించడానికి వచ్చిన భక్తులకు చర్చి కమిటీ ఆధ్వర్యంలో అన్ని రకాల వసతులు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సిఐ నరేంద్ర ఆధ్వర్యంలో ఎస్సై చంద్రకుమార్ భద్రత ఏర్పాటు చేస్తున్నారు.

# బీజేపీలో చేరిన కాంగ్రెస్ నేతలు కాషాయ కండువా కప్పుకున్న మానకొండూరుకు చెందిన ఎంపీటీసీలు

కరీంనగర్, ఏప్రిల్24(వుదయం ప్రతినిధి): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇప్పటికే చెందిన ... ఇటీవల బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. తాజాగా మానకొండూరు నియోజకవర్గంలోని కేశవపట్నం మండలం లింగాపూర్ ఎంపీటీసీ అంతం లతా రాజెడ్డి, మెట్ పల్లి ఎంపీటీసీ కొయ్యాడ శోభారాణి ఆధ్వరంలోని పలువురు నేతలు ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి విచ్చేసి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ వారందరికీ కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోదీ విధానాలు, రాష్ట్రంలో బండి సంజయ్ చేస్తున్న పోరాటాలకు ముగ్దులై తాము బీజేపీలో చేరినట్లు ఆయా నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా



అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు బిజిలి సారయ్య, రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, కొయ్యాడ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత



నర్సంపేట వుదయం ప్రతినిధి ఏప్రిల్ 24: నర్సంపేట పట్టణం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల బాయ్స్ నర్సంపేట్ ఆవరణలో పూర్వ విద్యార్థులు 2008-09 పదవ తరగతి విద్యార్థులు తమ వ్యాయామ గురువర్యులు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ఎంపైర్ కొమ్ము రాజేందర్ కి సన్మానం ఏర్పాటు చేసినారు. విద్యార్థి దాసరి ప్రశాంత యాట మోహన్ లు మాట్లాడుతూ 2024లో పారిస్ నగరం యందు జరగబోయే ఒలంపిక్స్ కు మన భారతదేశం తరఫున బ్యాడ్మింటన్ క్రీడారంగంలో టెక్నికల్ అఫీషియల్ గా ఎంపికైన కొమ్ము రాజేందర్ ఎంపికావడం మాతోటి విద్యార్థిని విద్యార్థులకు ఎంతో గర్వకారణం.

గతంలో రాజేందర్ అనేక అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలకు న్యాయ నిర్ణీతగా వ్యవహరించి మంచి గుర్తింపు తీసుకురావడం జరిగింది మా భవిష్యత్ తరాలకు ఒక మార్గ దర్శకుడిగా ఉంటూ మమ్మల్ని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తున్న సందర్భాలను మేము ఇప్పటికీ మరవలేము ఇలాంటి గొప్ప గొప్ప అవార్డులు పొందాలని ఆశిస్తూ శాలువా ప్రశంశ పత్రం మెమొంటా తో ఘనంగా సత్కరించినారు.

ఈ కార్యక్రమంలో యాట మోహన్, దాసరి ప్రశాంత్, గూడెపు రంజిత్, యారియా అశోక్ , బొమ్మరా అనిల్, పాలకుర్తి మధు, గొర్రె రాజేష్, వంగపండ్ల రాకేష్, కట్ల సంతోష్, నిమ్మల బోయిన మహేష్, ముత్యాలరాజు, తుమ్మలపల్లి సందీప్, మామిడాల మోహన్, కొలువుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో తాత్కాలిక షెడ్డు నిర్మించాలి

## - మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం

లక్షటి పేట ఏప్రిల్ 24: (వుదయం విలేఖరి):పట్టణంలోని ఉత్కూర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక షెడ్డు నిర్మించాలని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షుడు తొగరు రాజు డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో తాత్కాలిక షెడ్డు నిర్మించాలని లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. వివిధ పనుల రీత్యా మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లల ఎండలో ప్రయాణాలు సాగిస్తారని, వారికి మానవత్వంతో అలోచించి షెడ్డు నిర్మించాలన్నారు. ఎండ దెబ్బ తగలకుండా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పట్టణం నేటినేటికి పెరుగుతుందని కానీ ఇంతవరకు పర్మినెంట్ షెడ్డు నిర్మించక పోవడం శోచనీయమన్నారు. ఇంకా ఎన్టీఆర్ చౌక్ (కరీంనగర్ చౌరస్తా )లో కూడా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కావున ఆర్టీసీ వారు, మున్సిపల్ వారు సంయుక్తంగా తగు చర్యలు చేపడితే



బాగుంటుందన్నారు. అంబేద్కరిస్టులు నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతామని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. అనివార్య కారణాల వలన షెడ్డు నిర్మాణం ఆలస్యం అయిందన్నారు. 24 గంటలలోపు తమ సిబ్బందితో షెడ్డు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బైరం లింగన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, తొగరు ఏసన్న, మహేష్, ప్రశాంత్, మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో వెలాసిటీ ప్రభంజనం

ఖమ్మం జిల్లా ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి): ఖమ్మం వరంగల్ వెలాసిటీ జూనియర్ కాలేజి ఇంటర్ ఫలితాల్లో ప్రభంజన సృష్టించింది సరికొత్త టెక్నాలజీతో ఇంటర్ విద్యార్థుల ముందు భవిష్యత్తులో గట్టి పునాది వేసింది, బుదవారం ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సృష్టించి పది కొత్త రికార్డును నెలకొల్పింది. జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్లో బి శ్రావణి,- 468/470, మీర్జా అవూద్ బేగం -466/470,..టి సంతోష్,-465/470,.. ఎండి సోనియా,-463/470.. ఎస్కే ఖాసిం బి 463/470... వి నాగేంద్రబాబు ,462/470.. ఎస్ , మణికంఠ 461/470.. మార్కులు సాధించారు.. జూనియర్ ఇంటర్లో బైపిసి గ్రూపులో కృష్ణ సాయి కీర్తి 433/440.. డి జోష్న,,424/440.. గీతాంజలి 423/440 మార్కులు సాధించారు... సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్లో నిహారిక -991/1000 బి,గీతా అభినయ్ లక్ష్మి- 988/1000 .... కే,నిషిత -987/



1000... ఎస్,కె, సమీర్ -987/1000. .. ఎస్,కె అస్మా 986/1000... ఏం హఇమజ శ్రీ ప్రియ -985/1000... మార్కులు సాధించారు సీనియర్ ఇంటర్ బైపిసి గ్రూపులో కే,సంజన -977/1000... వై, శ్రీవిద్య -959/1000... పి,ప్రియ -957/1000... -ఎం,వినీత -957/1000.. మార్కులు సాధించారు ఈ సందర్భంగా అత్యదిక మార్కులతో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అకాడమీక్ , డీన్, మహ్మద్ , యాకూబ్, చైర్మన్ శెట్టి లక్ష్మణ్ రావు, కరస్పాండెంట్, మల్లోలు రవి, ప్రిన్సిపాల్, సి హెచ్ , వెంకట్, టి, శ్యామ్ మరియు కళాశాల అధ్యాపక బృందం బత్తిని ఉపేందర్ వీరబాబు నాగరాజు వెంకటేష్ ఫణి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు

# నేడే బండి సంజయ్ నామినేషన్ హాజరుకానున్న గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డ



కరీంనగర్, ఏప్రిల్24(వుదయం ప్రతినిధి): బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ నేడు ఉదయం 11.30 గంటలకు కరీంనగర్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర రజనీకాంత్ భాయ్ పటేల్, కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ లోని ఎస్సారార్ కాలేజీ నుండి రాజీవ్ చౌక్ మీదుగా టవర్ సర్కిల్ మీదుగా కట్టరాంపూర్, బస్టాండ్, గీతా భవన్ వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించేందుకు బీజేపీ శ్రేణులు సిద్ధమయ్యాయి. గుజరాత్ సీఎంతోపాటు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎస్సారార్ కాలేజీ నుండి ర్యాలీలో పాల్గొంటారు. టవర్ సర్కిల్ వద్ద ర్యాలీని ఉద్దేశించి ఈ ముగ్గురు నేతలు ప్రసంగిస్తారు. అనంతరం గుజరాత్ సీఎం, కిషన్ రెడ్డితో కలిసి జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ ను దాఖలు చేస్తారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం బండి సంజయ్ తిరిగి ర్యాలీలో పాల్గొంటారు. "గుజరాత్ సీఎం షెడ్యూల్"గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ నేడు ఉదయం 7 గంటలకు గుజరాత్ నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్ లోని బేగంపేటకు రానున్నారు. అక్కడి నుండి నేరుగా హెలికాప్టర్ లో 10 గంటలకు కరీంనగర్ లోని స్పోర్ట్స్ స్కూల్ కు చేరుకుంటారు. పార్టీ కరీంనగర్, రాజన్న జిల్లాల అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, ప్రతాప రామక్రిష్ణ, మీసాల చంద్రయ్య తదితరులు వీరికి స్వాగతం పలుకుతారు. అనంతరం కిషన్ రెడ్డితో కలిసి సీఎం ఎస్సారార్ కళాశాల మైదానం వద్దకు చేరుకుంటారు. అనంతరం ఓపెన్ టాప్ జీప్ లో బండి సంజయ్, కిషన్ రెడ్డితో కలిసి బైక్ ర్యాలీలో రాజీవ్ చౌక్ మీదుగా టవర్ సర్కిల్ వద్దకు చేరుకుంటారు. అక్కడికి చేరుకున్న కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం కరీంనగర్ లోనే మధ్యాహ్నం లంచ్ చేసి 1.30 గంటలకు తిరిగి నాగర్ కర్నూలు వెళతారు. అక్కడ బీజపీ అభ్యర్ధి తరపున నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొని తిరిగి గుజరాత్ వెళతారు..

# 13 మంది అభ్యర్థుల నామినేషన్లు 23 సెట్లు దాఖలు

కరీంనగర్, ఏప్రిల్24(వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ లోక్ సభ స్థానానికి 23 నామినేషన్లు బుధవారం దాఖలు అయ్యాయని ఎన్నికల రిటర్నింగ్, అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. 13 మంది అభ్యర్థులు, వారి తరఫున ప్రతిపాదకులు 23 నామినేషన్ పత్రాలను అందించారని తెలిపారు. ఈ మేరకు వారి నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. కాంగ్రెస్ అభ్యర్థిగా వెలిచాల రాజేందర్ రావు సతీమణి వెలిచాల రేఖ రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి తరఫున మంగ రామచంద్రం ఒక సెట్ నామినేషన్ వేశారు. టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తరఫున కరీంనగర్ సిరిసిల్ల జడ్పీ చైర్ పర్సన్లు కనుమల్ల విజయ న్యాలకొండ అరుణ- రాఘవరెడ్డి, మున్సిపల్ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, కొత్తపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ పిల్లి శ్రీలత- మహేష్, అక్కన్నపేట జడ్పీటీసీ భూక్యా మంగ రెండో సెట్ నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. అదేవిధంగా వినోద్ కుమార్ తరఫున మూడవ సెట్ నామినేషన్ ను సుధగోని శ్రీనాథ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి వచ్చి దాఖలు చేశారు. బుధవారం కొత్తగా ఎనిమిది మంది నామినేషన్లు వేశారు. ఐదుగురు 2, 3 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

# ప్రైవేటు బస్సు డ్రైవర్ కూతురు.. 990 మార్కులు

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలానికి చెందిన మురళీధర్ గౌడ్, సుజాత కూతురు భవిత బుధవారం వెలువడిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో 1000 మార్కులకు గాను. 990 మార్కులు సాధించింది. తండ్రి ప్రైవేటు బస్సు డ్రైవర్ గా పనిచేస్తూ. కుటుంబాన్ని పోషిస్తున్నారు. కూతురును బాలానగర్ రెసిడెన్షియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివించారు. ఈ సందర్భంగా పలువురు భవితకు శుభాకాంక్షలు తెలిపారు.



# మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నామియేషన్

రేపు మన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి లివెంకటరామిరెడ్డిలి లిగారులి మెదక్ పార్లమెంటు కు నామినేషన్ వేస్తున్న శుభ సందర్భంగా మన కుకునూరు పల్లిమండలం నుండి మెదక్ పట్టణానికి నామినేషన్ వేసే కార్యక్రమానికి స్వచ్ఛందంగా గౌరవ బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్లు, మాజీ రైతుబంధు సమితి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చి, ఉదయం 8గంటలకు కుకునూర్ పల్లి నుండి కార్ల ర్యాలీగా ప్రారంభం అవును. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ లకుడారం గ్రామ పార్టీ అధ్యక్షులు కంకణాల మల్లేశం పిలుపునిచ్చారు

# రాష్ట్ర స్థాయి ర్యాంకులతో శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




యాదాద్రి భువనగిరి : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంకులతో విజయభేరీ మోగించారు . ఎంపీసీ విభాగంలో అయేష బేగం 991/1000 మార్కులతో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించగా బైపిసి విభాగంలో శిఫా అహ్మద్ 986/1000 కు రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించారు, సిఇ సీ విభాగంలో సిహెచ్ నవ్య శ్రీ 968/1000 మార్కులతో రాష్ట్ర సాధించారు. ఎం ఈ సి విభాగంలో సిహెచ్ వరుణ్ చారి 878/1000 మార్కులతో ర్యాంకు సాధించారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎస్ సాయి కృతి 466/470 మార్కులతో రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంక్ సాధించగా, బైపిసి విభాగంలో మచ్చ భవ్య శ్రీ 436/500 మార్కులతో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించారు, మరియు సీఈసీ విభాగంలో సుమయ్య 485/ 500 మార్కులతో సాధించారు. జిల్లాలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ ప్రిన్సిపల్ మధిర మల్లేశం అధ్యాపకులు బృందం కలిసి విద్యార్థిని విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎండీ జాహంగిర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 24 వుదయం ప్రతినిధి : మోత్కూర్ లో చేనేత కార్మికుల సంక్షేమన్ని విస్మరించిన బీజేపీని ఓడించి, నిరంతరం ప్రజల కార్మికుల పక్షాన పోరాడే ఎండీ జహంగిర్ ను గెలిపించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు చేనేత కార్మికులకు పిలుపు నిచ్చారు. అయన మోత్కూర్, పద్మశాలి కాలనిలో ఎండీ జాహంగిర్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పదెండ్ల మోడీ పాలన చేనేత పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, గత యుపిఏ ప్రభుత్వం లో అమలైన, హౌజ్ కం వర్క్ షెడ్, హెల్త్ ఇన్సరెన్స్, ఐసీఐసీ లొంబార్డ్ లాంటి, అనేక సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాక, హైండ్లూమ్, ఫవర్ లూమ్, సంక్షేమ బోర్డులను కూడ ఎత్తివేసిందని, గుర్తు చేశారు. ఎన్నడూ, లేనివిధంగా చేనేత బట్టలు, ముడిసరుకులపై, %స్తర్% పేరుతో పన్నులు వేసి, చేనేత పరిశ్రమను పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. ప్రభుత్వ విదానాలపై, చేనేత కార్మికులు చేసిన అనేక పోరాటాలలో, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా సిపిఎం నుండి పోటీచేస్తున్న, ఎండీ జాహంగిర్ చేనేత కార్మికులతో కలసి, ఉద్యమాలలో పాల్గొనడమే కాక, కష్ట కాలంలో వారి కుటుంబాలను కలసి, అండగా నిలిచారని, చేనేతకార్మికుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన, నాయకున్ని, చేనేత కార్మికులు, ఆదరించి గెలిపిస్తే, చేనేత సమస్యలపై ప్రభుత్వాలను నిలదీస్థాడని, అన్నారు. ఎండీ జాహంగిర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటువేసి అధికమెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కూరపాటి రాములు, పసునూరి నారాయణ, కస్తూరి సంజీవ, లక్ష్మి, విజయ, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన

## - ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్

యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్.

ఉత్తేజ్ గౌడ్ సోదరి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

చాడా మహేష్, విశ్వనాథం గౌడ్ కుమారుని, చంద్ర రెడ్డి కుమారుడు, సంగి బాస్కర్ , సతీశ్ మరిపడిగా, శ్రావణ్, నవీన్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యదన్న యువ సైన్యం తదితరులు పాల్గొని ఆశీర్వదించారు.

# జహీరాబాద్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు





సంగారెడ్డి జిల్లా వుదయం, జహీరాబాద్, 24 ఏప్రిల్, పార్లమెంటులో మన వాయిస్ వినిపించాలంటే జహీరాబాద్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలుపించాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యం ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు పార్టీ నాయకులతో కలిసి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని హుగ్గెలి, రాయిపల్లి, దిడిగి, కొత్తూర్(బి ) గ్రామాల్లో బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ అధ్యక్షతన ముమ్మర ప్రచారం చేసి అనంతరం మండల నాయకులు, కార్యకర్తలను,మాజీ మార్కెట్ ఛైర్మన్ గుండప్ప, ఆత్మ ఛైర్మన్ పెంటా రెడ్డి, పి ఏ సి ఎస్ మచెందర్, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, సోషల్ మీడియా విజయ్ రాథోడ్ లతో కలిసి పార్టీ శ్రేణులను దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మణిక్ రావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలో మీ యొక్క అమూల్యమైన ఓటును ఎలాగైతే బి ఆర్ ఎస్ పార్టీకి వేసి నన్ను ఎమ్మెల్యేగా గెలుపించారో అదే విధంగా రాబోయే ఎంపీ ఎన్నికలో బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు వేసి గెలుపించాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలో ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాలను నెరవేర్చలేదని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికలో బిఆర్ఎస్ కొద్దిపాటి తేడాతో ఓటమి పాలైనదని, ఈ సారి జరిగే ఎంపీ ఎన్నికలో బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ భారీ మెజారిటీతో గెలువడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉద్యమకారుడైన ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను గెలిపిస్తే జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిందని, వృద్ధులు, వితంతువుల కోసం ఆసరా పెన్షన్ అమలు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దీనిని విస్మరిస్తుందని మండిపడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ విజయం కోసం ప్రతి ఒక్కరు కంకణం కట్టుకొని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుగ్గెలి ఎంపీటీసీ రాములు, సీనియర్ నాయకులు మాన్నయ్య, దత్తు రెడ్డి, జలీల్, శంకర్, భీమ్ రావు, హుస్సేన్, రాయిపల్లి మాజీ సర్పంచ్ విజయ్, శేఖర్ పటేల్, చిరంజీవి రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,విట్టల్ రెడ్డి, బాలవంత్, యేసు రత్నం, అమర్నాథ్ రెడ్డి, దిడిగి మాజీ కరణ్ రాజ్, వీరన్న పటేల్, బాబు మియా సత్తార్ సాబ్, పర్వేజ్, ప్రసాద్, ఇంరోజ్, నవీన్ తేజ, కొత్తూరు (బి) రమేష్ రెడ్డి, సరస్వతి రెడ్డి, శ్రీకాంత్, అరుణ్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్, పప్పాథ్,రాజు,డేవిడ్, యూనిస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల టర్మినేషన్ విధానాన్ని వెంటనే ఎత్తేయాలి

యాదాద్రి భువనగిరి / గుండాల ఏప్రిల్ 24 వుదయం ప్రతినిధి : తెలంగాణ సమగ్ర శిక్ష విద్యాశాఖలో గత దశాబ్ద కాలంగా సేవలు అందిస్తున్న ఉద్యోగులను తెలంగాణ ప్రజా ప్రభుత్వం టెర్మినెట్ చేయడంను తీవ్రంగా ఖండిస్తున్నాము. గత ప్రభుత్వం కూడ యేడాదికి ఒకసారి అశాస్త్రీయంగా టెర్మినెట్ చేసే విధానం అవలంబించిన దృష్ట్యా అసలే చాలిచాలని జీతాలు, వెట్టి చాకిరీ చేస్తున్న ఉద్యోగులను ప్రస్తుత ప్రభుత్వం టర్మినేషన్ విధానాన్ని కొనసాగించడాన్ని తక్షణమే రద్దుచేయాలని, వారి సేవలను గుర్తించి రెగ్యులరైస్ చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం బాధ్యులు దేవనబోయిన లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నెల రోజుల పాటు సమ్మె చెస్తే ఇప్పటి గౌరవ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ ధర్నాకు హాజరై సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ప్రజాప్రభుత్వం రాగానే పరిష్కారము చేస్తాము అన్నారు.

కానీ ఈ విద్యా సంవత్సరం కూడ పాత విధానాన్ని అనుసరిస్తూ టెర్మినెట్ చేసి తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే సమగ్ర శిక్షలో ఉన్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను విద్యా సంవత్సరం ప్రారంభించిన తర్వాత కాకుండా ముందుగానే విధుల్లోకి తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ డి నరేష్, సి అర్ పి బసవలింగం, మెసెంజర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ అశోక్



జహీరాబాద్, 24 ఏప్రిల్, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గాను జర్నలిస్ట్ లు ఆసక్తి చూపుతున్న పరిస్థితి తెలంగాణా రాష్ట్రం లోని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో నెలకొంది. జహీరాబాద్ పార్లమెంట్ స్థానానికి ప్రముఖ సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ తలారి అశోక్ స్వతంత్ర అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి కి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. నామినేషన్ దాఖలు కార్యక్రమం లో ఆయన వెంట సీనియర్ జర్నలిస్ట్ లు జె శ్రీనివాస్ శాస్త్రి, వై నర్సిములు, తదితరులు ఉన్నారు. ఈ సందర్బంగా నామినేషన్ దాఖలు చేసిన తలారి అశోక్ మాట్లాడుతూ తాను స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేయడానికి ముఖ్యంగా కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో సుమారు నాలుగు దశబ్దాల కాలుష్యాన్ని వ్యాపింప చేస్తున్న బల్క్ డ్రగ్స్ తయారు చేసే రసాయన కర్మాగారం కారణంగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొంటూన్నారని, ఈ విషయం లో పి సి బి అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం పట్టించుకోవడం లేదని, ఈ విషయాన్ని ఎన్నికల్లో చర్చ పెట్టేందుకే తాను రంగం లో ఉన్నట్లు చెప్పారు. దీనితో పాటు ఈ ప్రాంతంలో కర్మాగారాల నుండి ప్రభుత్వానికి వెళ్తున్న సి ఎస్ ఆర్ నిధులు ఈ ప్రాంతం లో వెచ్చించకుండా, ఇతర ప్రాంతాలకు తరలించుకుని పోతున్నారని పేర్కొన్నారు. ఇక స్థానిక కర్మాగారాలలో స్థానికులకు ఉద్యోగాలివ్వకుండా, ఇతర ప్రాంతాల వారితో భర్తీ చేయడం వల్ల ఇక్కడ నిరుద్యోగం పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. నిమ్జ్ వల్ల భూములు పోయిన రైతులకు న్యాయం చేసే విషయం లో ప్రజా ప్రతినిధులు ఏ మాత్రం పట్టించుకోలేదని, ఒక్క కర్మాగారం రాకున్నా రైతుల నుండి భూములు అరకొర పరిహారం ఇచ్చి లాకున్నారని అన్నారు.

ఈ నియోజకవర్గం పరిధిలో రైతుల, పేదల, విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలే తన ప్రధాన ఎజెండా అని వివరించారు.

# పలు పోలింగ్ స్టేషన్లో మార్పులపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం...





కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) తేదీ 24 4 2024 బుధవారం రోజున ఓటర్ సమాచార స్లిప్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు మొత్తం 262 పోలింగ్ స్టేషన్లో 140 లొకేషన్స్ వివరాలను 16 పోలింగ్ స్టేషన్లో లొకేషన్లో మార్పులపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డిఓ ఎం ఆనంద్ కుమార్ 20 కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ పై మాట్లాడుతూ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ పంపిణీ అసెంబ్లీ ఎన్నికలు 2023 సమయంలో ఓటర్లకు అసౌకర్యం కలిగిన కొన్ని పోలింగ్ స్టేషన్ లొకేషన్ లను లోకృభ 2024 సాధారణ ఎన్నికల దృష్ట్యా ఓటర్ల సౌకర్యం మార్చిన దాని గురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన విధంగా ఓటర్లు సమాచార స్లిప్పులు పంపిణీ నామినేషన్ల చివరి తేదీ 25 4 2024 నుండి ఓటర్లు సమాచార స్లిప్ పంపిణీ ప్రారంభమవుతుంది నమోదు చేసుకున్న ఓటర్లు అందరికీ ఫోల్ రోజుకు ఐదు స్పష్టమైన రోజుల ముందు అంటే 8 5 2024 వరకు ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్ పంపిణీ చేయబడుతుందని తెలియజేశారు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను ఉద్దేశించి ఓటర్ సమాచార స్లిప్పులను పంపిణీ చేయడానికి బిఎల్వోలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తారని తెలిపారు కోరుట్ల ఏఎస్ లోని మొత్తం 262 పోలింగ్ స్టేషన్ల వివరములు మార్చబడిన పరిహారం పోలింగ్ స్టేషన్లో లొకేషన్ వివరములు రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించడం జరిగింది ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు చెట్లపల్లి సాగర్ శ్రీరాములు అమరేందర్ అనుగందుల శ్రీనివాస్ జి తిరుపతి నాయక్ జిందం లక్ష్మీనారాయణ అందే వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ ఉత్తమ ఫలితాలు సాధించిన గుండాల మోడల్ స్కూల్ విద్యార్థులు





యాదాద్రి భువనగిరి / గుండాల ఏప్రిల్ 24 వుదయం ప్రతినిధి : గుండాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర విద్యార్థులు 2023- 24 సంవత్సరంలో బుధవారం విడుదలైన ఫలితాలలో గుండాల మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 98 మంది విద్యార్థులు హాజరు కాగా 43 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 111మంది విద్యార్థులు హాజరు కాగా 85 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బొంగు నవీన్ 956 మార్కులు రస్తాపురం శ్రీజ 953 మార్కులు పందుల రాఘవ 948 మార్కులు సాధించారు.

ఇంటర్ ప్రథమ సంవత్సరంలో వైష్ణవి శ్రీవాణి ఉత్తీర్ణత సాధించారు విద్యార్థిని విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# రుద్రపూర్ గ్రామంలో కార్డెన్ సెర్చ్



చింతలమానేపల్లి, ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) కౌటల సిఐ సాదిక్ పాషా అధ్వర్యంలో ఆర్ పి ఎఫ్, టి ఎస్ ఎస్ పి 40 మందితో రుద్రాపూర్ గ్రామములో కార్డెన్ సెర్చ్ కార్యక్రమము నిర్వహించారు. రుద్రపూర్ గ్రామంలో మహెూల్కర్ సతీష్ కిరాణా షాపులో దాడులు చేయగా 5.20 లీటర్ల మందు దొరకడంతో ఆ వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.గ్రామస్తులతో సి ఐ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల నందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు వివరించారు.

# చామల నామినేషన్ లో పాల్గొన్న ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ వుదయం ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం రోజు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ నామినేషన్ దాఖలుకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హాజరయ్యారు. ముందుగా ఉదయం యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు.. నామినేషన్ పత్రాలను సుకొని స్వామి వారి వద్ద పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల రిటర్న్ అధికారికి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియా సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడారు అధికార గర్వంతో మీడియా మెట్లు ఎక్కని కేసీఆర్ ను గల్లీ గల్లీ తిరిగేటట్లు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పదేండ్ల పాలనలో లక్ష ఐదు వేల కోట్ల అప్పు చేసిన ఘనత దేశంలోనే మోడీకి దక్కిందని మతాల, కులాల మధ్య చిచ్చు పెట్టడానికి ఓట్లు అడుగుతున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై మాట్లాడడానికి అసెంబ్లీకి రాని కేసీఆర్ ఓట్ల కోసం బస్సు యాత్ర, రోడ్ యాత్ర అంటూ కల్లబొల్లి కబుర్లు చెబుతూ మళ్లీ మోసం చేయటానికి సిద్ధమైందని విమర్శించారు. ఎన్నడూ మీడియా ముందుకు రాని కేసీఆర్ నాలుగు గంటలు మీడియాతో మాట్లాడి కాలేశ్వరం అక్రమాలు, కమీషన్ల గురించి మాట్లాడకుండా కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు.

# ఘనంగా బొడ్రాయి ముత్యాలమ్మ గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ వుదయం ప్రతినిధి : డోర్నకల్ మండలం తోడేళ్ళ గూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట ముత్యాలమ్మ గుడి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ హాజరయ్యారు ముత్యాలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మహా అన్నదాన కార్యక్రమానికి హాజరై భక్తులను పలకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవతగా పిలవ పిలువబడే ముత్యాలమ్మ తల్లి ప్రజలను సుఖసంతోషాలతో చూడాలని కోరారు ప్రజలకు ఏ కష్టం వచ్చినా తన వంతు సహాయ సహకారాలు అందించి దండ దండలుగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు కార్యక్రమంలో సుంకరి వెంకన్న ఎంపీటీసీ సభ్యులు యలమద్ది సత్యవతి వెంకయ్య తాళ్లూరి గంగాధర్ తాళ్లూరి హనుమ బత్తుల శ్రీనివాస్ యాదవ్ పోతుల కృష్ణ సీనియర్ జర్నలిస్ట్ పిట్టల సరేష్ చింతకాయల వెంకన్న పగడాల వీరన్న చిన్నబోయిన కృష్ణయ్య తాళ్లూరి శేఖర్ పగడాల నాగరాజు నీరుడి నరేష్ తేనె బ్రహ్మయ్య తో పాటు గ్రామ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు...



కోరుట్ల ఏప్రిల్ 24 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సర విభాగాల్లో ప్రథమ సంవత్సరం విభాగం ఎంపీసీలో బెజ్జారపు శ్రావణి 431/470 యాటకర్ల జ్యోతిశ్రీ 384/470 బైపీసీ మొదటి సంవత్సరం విభాగంలో రుమానా 377/440 ఓంకారేశ్వరి 370/440 ఎంపీసీ ద్వితీయ సంవత్సర విభాగంలో సామల్ల రిషిత 960/1000 గుజ్జల వైష్ణవి 902/1000 బైపిసి ద్వితీయ సంవత్సరం విభాగంలో సామల్ల రుతిక 896/1000 వంగ మానస 862/1000 ఇట్టి మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ కళాశాల అధ్యాపక బృందం అభినందించారు

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

## - కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకర్ గౌడ్



బెల్లంపల్లి, ఎప్రిల్24 (వుదయం ప్రతినిధి): తాండూర్ మండలం సీనియర్ నాయకుడు కాక సేవ సమితి అధ్యక్షుడు తాళ్లపల్లి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వినోద్ ఆదేశాల మేరకు మండలం లోని ఐబీ చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరి బుధవారం మార్కెట్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాబోయే ఎంపీ ఎన్నికల్లో యువనేత గడ్డం వంశీ కృష్ణ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీ కి బహుమానం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జైన సాంబయ్య, ఎండి ముజాయిద్, జోగ్రిగల రవేష్, గజ్జెల సత్యనారాయణ, రావుల రాజయ్య,గాజుల హరీష్, కొండగుర్ల అంజి, కేదారి, వెంకటరమణ, మద్దెర్ల రాజయ్య,వెంకటేష్,నరేందర్,కార్తీక్,ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన

## - అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా





మంగపేట్, ప్రిల్ 24 వుదయం ప్రతినిధి: ములుగు జిల్లా మంగపేట మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన నాలుగు పోలింగ్ కేంద్రాలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ తో కలిసి పరిశీలించారు. బుధవారం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్రా మిశ్రా మంగపేట మండలం లో 214 తొండాల లక్ష్మీపురం , 218%ూ% నరేంద్ర రావు పేట , 235 కొత్త చీపురు దుబ్బ , 239 శనిగకుంట లో నూతనంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ సంబంధిత పోలింగ్ కేంద్రాల బిఎల్ఓ లతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్స్ , లైటింగ్, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, టాయిలెట్స్ వంటి తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మంగపేట మండల ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు, ఆర్ ఐ శ్రీను, నూతన పోలింగ్ కేంద్రాల బిఎల్ఓ లు మంకిడి శివ, తాటి సునీత, కొమరం చంద్రకళ, పెండ్యాల సుజాత ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సినిమా




## మే 17న గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి

టాలీవుడ్ మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే గామి సినిమాతో హిట్ కొట్టిన ఈ కుర్ర హీరో తాజాగా మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో వస్తున్న తాజా చిత్రం గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి ఈ మూవీకి ఛల్ మోహన్ రంగ ఫేం కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తుండగా.. డీజే టిల్లు ఫేం నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను తెలంగాణ లోక్‌సభ ఎన్నికల అనంతరం మే 17న ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో మేకర్స్ టీజర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టీజర్‌ను ఏప్రిల్ 27 సాయంత్రం 4.01 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార సంస్థ బ్యానర్‌తో కలిసి ఫార్చ్యూన్ ఫోర్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. విశ్వక్‌సేన్ మరోవైపు %ుూ%10లో కూడా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## తమిళ సినిమాలతో.. దూసుకుపోతున్న తెలుగు ముద్దుగుమ్మ



శశికుమార్ హీరోగా నూతన దర్శకుడు మందిర మూర్తి దర్శకత్వంలో 2023లో వచ్చిన చిత్రం 'అయోతి' యశ్‌పాల్ శర్మ, ప్రీతి అస్రానీ హీరోయిన్లుగా నటించగా, పుగళ్, బోస్ వెంకట్ ప్రధాన పాత్రలు పోషించారు. ఇందులో ప్రీతి అస్రానీ అమాయకమైన యువతిగా నటించి ప్రేక్షకుల మనసుల్లో స్థిరపడిపోయారు. పైగా ఈ చిత్రం సూపర్ హిట్ కావడంతో ఆమెకు ఆఫర్లు తలుపు తడుతున్నాయి. తెలుగులో అవకాశాలు అశించినంతగా లేకున్నా తమిళంలో మాత్రం వరుసగా ఛాన్సులు దక్కించుకుంటోంది. తాజాగా తమిళ సెన్సేషన్ కవిన్ హీరోగా నటిస్తున్న ఐదో చిత్రంలో ప్రీతి అస్రానీ హీరోయిన్‌గా చేస్తోండగా షూటింగ్ ఫైనల్ స్టేజీలో ఉంది. ఈ సినిమాకు ప్రముఖ కొరియోగ్రాఫర్ సతీష్ దర్శకత్వం వహించనున్నారు. 'అయోతి' చిత్రంలో తాను పోషించిన పాత్ర కంటే ఇది పూర్తిభిన్నంగా ఉంటుందని ప్రీతి వెల్లడించింది. అలాగే ఇటీవల ఫైట్ క్లబ్ చిత్రంలో అలరించిన విజయ్ కుమార్ హీరోగా వస్తున్న ఎలక్షన్ అనే చిత్రంలో, రియోరాజ్ హీరోగా నటించే మరో చిత్రంలోనూ ప్రీతి కథానాయికగా నటిస్తోంది. సో అల్ ది బెస్ట్ టూ ప్రీతి అస్రానీ

## దిల్ రాజు 'లవ్‌మీ' విడుదల వాయిదా

టాలీవుడ్ యువ నటులు ఆశిష్, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'లవ్‌మీ'. 'ఇఫ్ యు డేర్' ఉపశీర్షిక. దిల్ రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్ రెడ్డి, హన్షిత, నాగ మల్లిడి ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అరుణ్ భీమవరపు దర్శకత్వం వహిస్తున్నాడు. ఓ కుర్రాడు దెయ్యాన్ని ప్రేమించాలనుకుంటే ఎలా ఉంటుంది? ఏమవుతుంది? అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట ఏప్రిల్ 27న విడుదల చేయనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే అనుకోని కారణాల వల్ల సినిమా తేదీ వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా మరో కొత్త విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మే 25న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ చిత్రానికి కెమెరా: పీసీ శ్రీరామ్, సంగీతం: కీరవాణి, నిర్మాణ సంస్థ: దిల్‌రాజు ప్రొడక్షన్స్.








## పుష్ప 2 నుంచి ఫస్ట్ సాంగ్ ప్రోమో వచ్చేసింది

అల్లు అర్జున్- సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న పుష్ప 2 నుంచి ఫస్ట్ సింగిల్ వచ్చేసింది. పుష్ప పుష్ప అంటూ సాగిపోయే ఈ సాంగ్ ప్రోమోను బుధవారం (ఏప్రిల్ 24) రిలీజ్ చేశారు. కొద్దిరోజుల క్రితమే బన్నీ పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేసిన మేకర్స్.. తాజాగా ఫ్యాన్స్‌కు మరో సర్‌ప్రైజ్ ఇచ్చేందుకు రెడీ అయిపోయారు. పుష్ప పుష్ప అంటూ సాగిపోయే పూర్తి పాటను కార్మికుల దినోత్సవం సందర్భంగా మే 1న విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. పుష్ప చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రం ఆగస్ట్ 15న రిలీజ్ కానుంది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానున్న ఈ చిత్రం బన్నీ మార్కెట్ స్థాయిని పెంచేలా ఉంది. ఈ సినిమా సుమారు రూ.1000 కోట్లకు పైగానే వసూలు చేస్తుందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే బాలీవుడ్ థియేట్రికల్ హక్కులు రూ. 200 కోట్లకు అమ్ముడుపోయినట్లు సమాచారం. నార్త్‌లో ఇంతటి భారీ మొత్తానికి అమ్ముడుపోయిన తొలి సినిమాగా పుష్ప రికార్డ్ క్రియేట్ చేసింది. పుష్ప ది రైజ్ చిత్రంతో నేషనల్ అవార్డు అందుకున్న బన్నీ.. తగ్గేదే లే అంటూ ప్రపంచవ్యాప్తంగా తన బ్రాండ్‌ను విస్తరిస్తున్నాడు. అందుకు తగ్గట్లుగానే రెండో భాగాన్ని తెరకెక్కించారు మేకర్స్ . ఈ చిత్రం కోసం సుమారు రూ.400 కోట్ల బడ్జెట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ వారు పెట్టినట్లు సమాచారం. ఈ చిత్రానికి దేవీశ్రీ ప్రసాద్ అందించిన సంగీతం ప్రధాన బలమని చెప్పవచ్చు.

## ధనుష్ కుబేరలో నాగార్జున పాత్ర ఇదేనట!

టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు బాగానే ఉంటాయని తెలిసిందే. ఈ సారి ఏకంగా కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సినిమా చేస్తుండటంతో సూపర్ క్యూరియాసిటీ నెలకొంది. %ఐచీా% (వర్కింగ్ టైటిల్)తో డీ51గా వస్తోన్న ఈ మూవీకి ఇటీవలే కుబేర టైటిల్‌ను ఫైనల్ చేశారని తెలిసిందే. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ లాంఛ్ చేసిన కుబేర ఫస్ట్ లుక్ ఇప్పటికే అందరినీ ఇంప్రెస్ చేస్తోంది. ధనుష్ చెదిరిన వెంట్రుకలు, మాసిన గడ్డంతో నవ్వుతూ కనిపిస్తుండగాజ. బ్యాక్ డ్రాప్‌లో శివపార్వతుల ఫొటో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. కాగా కుబేరలో రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్ర పోషిస్తున్నాడని తెలిసిందే. తాజాగా నాగ్ పోషిస్తున్న పాత్ర ఇదేనంటూ ఓ వార్త తెరపైకి వచ్చింది. ఈ చిత్రంలో నాగార్జున పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నాడట. నాగార్జున ఈ సినిమాతో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు కసరత్తులు చేస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రాన్ని ఏషియన్ సినిమాస్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పీ రామ్‌మోహన్ రావు సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. కుబేర సోషల్ డ్రామా నేపథ్యంలో రాబోతున్నట్టు తెలుస్తోంది. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ధనుష్ దీంతోపాటు స్వీయ దర్శకత్వంలో డీ50వ సినిమా చేస్తున్నాడు. టాలెంటెడ్ డైరెక్టర్ కమ్ యాక్టర్ ఎస్‌జే సూర్య ఈ మూవీలో కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# వై కాంట్ పులివెందుల?

-మొదటి పేజి తరువాయి

చంపావని ఓటు అడుగుతావా? నెల్లిమర్లలో ఏ ముఖం పెట్టుకుని ఓటు అడుగుతావా? రేపు గొడ్డలి పంపిస్తానని ఓటు అడుగుతావా? అందుకే అభివృద్ధి చేసే పార్టీలకు ఓటేయాలని కోరుతున్నాను. జగన్ రుషికొండను మింగేస్తే, ఇక్కడ ఉండే అప్పలనాయుడు ఆయనను ఆదర్శంగా తీసుకున్నాడు. మొత్తం నియోజకవర్గంలోని కొండలన్నీ మింగేసిన అనకొండ ఈ అప్పలనాయుడు" అంటూ చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు. ముఖ్యమంత్రిని ఒక్క మాట అంటే పోలీసులు గోడలు దూకి వచ్చి అరెస్ట్ చేస్తారని, కానీ దేవుడి విగ్రహానికి తల తీసేస్తే ఒక్క మాట కూడా మాట్లాడరని చంద్రబాబు పోలీసులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. చివరికి ఆ విషయంలో కూడా తనపైనే కేసులు పెడతారని అన్నారు. తన మీద ఉండే 22 కేసుల్లో అది కూడా ఒక కేసు అని వెల్లడించారు. "దేవుడికి అన్యాయం జరిగిందని నేను చెబితే, నాపై కేసు పెట్టి బొక్కలో వేస్తామన్నారు... అదీ పిచ్చి తుగ్లక్ పరిపాలన. ఈ తుగ్లక్ ను కొనసాగిస్తారా? బస్సు యాత్రలో ఇప్పుడు ఉత్తరాంధ్రలోనే తిరుగుతున్నాడు. సవాల్ విసురుతున్నా... ఉత్తరాంధ్రకు ఒక్క ప్రాజెక్టునైనా తెచ్చావా సైకో జగన్? ఒక్క సాగునీటి ప్రాజక్టునైనా పూర్తి చేశావా? యువతకు ఉద్యోగాలు ఇచ్చావా? మహిళలకు న్యాయం చేశావా? ఎవరికీ న్యాయం చేయనివాడు ఇప్పుడొచ్చి కోతలు కోస్తున్నాడు. నేను భోగాపురం ఎయిర్ పోర్టు తీసుకువచ్చాను. నేను ఎయిర్ పోర్టు పెట్టాలనుకుంటే విశాఖ, తూర్పు గోదావరి జిల్లా మధ్యలో పెట్టేవాడ్ని... కానీ నాకు ఉత్తరాంధ్రపై ప్రేమ ఉంది. అందుకే భోగాపురంలో పెడితే ఇక్కడ్నించి ఉత్తరాంధ్రకు ముఖద్వారం అవుతుందని భావించాను. తద్వారా పరిశ్రమలు వస్తాయి, మీకు ఉపాధి లభిస్తుందని ఆశించాను. నేను అధికారంలో ఉంటే ఈ పాటికి భోగాపురం పూర్తయ్యేది.



2750 ఎకరాల భూసేకరణ చేసి, శంకుస్థాపన చేశాను. కానీ ఈ సైకో జగన్ నేను ఎక్కడైనా శంకుస్థాపన చేస్తే, దానికి మళ్లీ శంకుస్థాపన చేస్తాడు... పనిమాత్రం పూర్తి చేయడు. నేనుంటే 2021కే భోగాపురం పూర్తయ్యేది. ఇప్పుడు హామీ ఇస్తున్నా... ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టును 2025కి పూర్తి చేస్తాను. ఒక ఎయిర్ పోర్టు వస్తే పరిశ్రమలు వస్తాయి, పరిశ్రమలు వస్తే పిల్లలకు ఉద్యోగాలు ఇస్తాయి. జగన్ కు ఇంకా దింపుడు కల్లం ఆశలు పోలేదు. ఇవాళ శ్రీకాకుళంలో మీటింగ్ పెట్టాడు... క్వార్టర్ బాటిల్ ఇచ్చాడు, బిర్యానీ ప్యాకెట్లు ఇచ్చాడు, రూ.500 ఇచ్చాడు... ఎంత ఇచ్చినా ఇక్కడి మన మీటింగ్ కు వచ్చినంత జోష్ జగన్ మీటింగ్ కు వస్తుందా? ఇవాళ నెల్లిమర్లలో జనసముద్రం కనిపిస్తోంది. చూసినంత మేర జనం కనిపిస్తూనే ఉన్నారు. మీకు ఒకటే హామీ ఇస్తున్నా... ఇవాళ నేను, పవన్ కల్యాణ్, బీజేపీ కలిశాం. ఎంతో తగ్గి రాష్ట్రం కోసం నిర్ణయం తీసుకున్నాం. అధికారం కోసం కాదు... పిల్లల బంగారు భవిష్యత్తు కోసం కూటమిగా ఏర్పడ్డాం. సైకో పోవాలి... రాష్ట్రం బాగుపడాలి అన్న ధ్యేయంతో పనిచేశాం. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. మాపై అభిమానం ఉంటే చాలదు. రేపు ఎన్నికల రోజున అభ్యర్థులను గెలిపించాలి. ఇక్కడ నెల్లిమర్ల నుంచి జనసేన పార్టీ నుంచి మాధవి పోటీ చేస్తున్నారు. గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఆమెను అసెంబ్లీకి పంపాలి. పవన్ కల్యాణ్ పై అభిమానం ఉండే జనసైనికులు అటు అసెంబ్లీ సెగ్మెంట్లో మాధవికి ఓటు వేసి, ఇటు పార్లమెంటు సెగ్మెంట్లో టీడీపీ అభ్యర్థికి ఓటేయాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# ఈ యాత్ర వైసీపీ జైత్రయాత్రకు సంకేతం

-మొదటి పేజి తరువాయి

నుంచి శ్రీకాకుళం వరకూ జన సముద్రాలే కనిపించాయి. శ్రీకాకుళం జిల్లాలో జన సముద్రం కనిపిస్తోంది. డబుల్ సంచరీ కొట్టేందుకు మీరంతా సిద్ధమా?" అంటూ సీఎం పిలుపునిచ్చారు.

"జగన్‌కు ఓటేస్తేనే.. పథకాలన్నీ కొనసాగుతాయి. చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నింటికి ముగింపే. పేద ప్రజల గుండుచప్పుడే ఈ సిద్ధం సభ. మూడు పార్టీల కూటమి మోసాలకు చెంపచెళ్లు మనేలా సమాధానం చెప్పాలి. ఈ యాత్ర వైఎస్సార్‌సీపీ జైత్రయాత్రకు సంకేతం. జగన్‌కు ఓటేస్తే పథకాలన్నీ ముందుకే. 175కు 175 అసెంబ్లీ, 25కి 25 ఎంపీ సీట్లు గెలవాల్సిందే" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

"రాయలసీమ నుంచి ఉత్తరాంధ్ర వరకు జన సునామీ చూశాం. విద్యా, వైద్య, ఆరోగ్యం రంగాల్లో మార్పులు తీసుకువచ్చాం. గ్రామ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. 58 నెలల్లో పేదల బతుకుల్లో వెలుగు నింపాం. మరో 18 రోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి.. మీకు మంచి జరిగి ఉంటే ఓటు వేయండని అడిగే ధైర్యమే సిద్ధం. మేనిఫెస్టోలో చెప్పిన హామీల్లో 99 శాతం నెరవేర్చాం. పొత్తులు పెట్టుకుని కుట్రలు చేస్తూ దిగజారిపోయారు. మంచి పనులు చేసానని చంద్రబాబు చెప్పుకోలేడు. అందుకే నన్ను తిట్టడమే చంద్రబాబు పని. ఇదొక రాజకీయం అవుతుందా చంద్రబాబూ.." అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు.

అబద్ధపు హామీలిచ్చి చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. దోచుకోవడం, పంచుకోవడం వారి అలవాటు. మీ బిడ్డ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం చేశాం. ధనికులకు, పేదలకు వేర్వేరు చదువుల వ్యత్యాసం తుడిచివేశాం. డబుల్ సంచరీ కొట్టేందుకు మీరంతా సిద్ధం ఉండాలి. చంద్రబాబులాగా నేను మోసపు హామీలు ఇవ్వను. ఎన్నికలు కాగానే మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసిన చంద్రబాబు సంస్కృతిని చూశాం. చంద్రబాబు పేరు చెబితే ఒక మంచి పని కూడా గుర్తుకురాదు. సంక్షేమ పథకాలను డోర్ డెలివరీ చేసిన చరిత్ర వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిది. బాబు లాంటి మోసగాడు కావాలా? జగన్ లాంటి నిజాయితీపరుడు కావాలా?. చంద్రబాబు మోసాలు, అబద్దాలు, వెన్నుపోట్లతో నేను పోటీ



పడలేను. 87 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని చంద్రబాబు ఇచ్చిన హామీ ఏమైంది?" అని సీఎం జగన్ ప్రశ్నించారు.

"పేద ప్రజల గుండె చప్పుళ్లే ఈ సిద్ధం సభలు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వ బడులు సిద్ధం. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులతో ప్రభుత్వాసుపత్రులు సిద్ధం. ఇంటింటికి పౌరసేవలందిస్తున్న వాలంటీర్ల వ్యవస్థ సిద్ధం. 600లకు పైగా సేవలందిస్తున్న గ్రామ, వార్డు సచివాలయాలు సిద్ధం. మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే సైనికులుగా నిలబడండి. మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నెరవేర్చాం. అక్కా చెల్లెమ్మలకు ఆర్థికంగా, రాజకీయంగా తోడుగా ఉన్నాం. కరోనా కష్టకాలంలోనూ ప్రతి ఇంటికి సంక్షేమం అందించాం?. చంద్రబాబు పేరు చెప్తే ఒక్క మంచిపనైనా గుర్తుకొస్తుందా?" అంటూ సీఎం ధ్వజమెత్తారు. సాధ్యం కాని హామీలను మీ బిడ్డ ఎప్పుడూ ఇవ్వడు. మీ జగన్ మార్క్.. ప్రతి పేదింట్లో కనిపిస్తోంది. మీ జగన్ మార్క్.. అక్కా చెల్లెమ్మల చిరునవ్వులో కనిపిస్తుంది. మీ జగన్ మార్క్.. ప్రతి గ్రామంలోనూ కనిపిస్తోంది. మాట మీద నిలబడే మీ జగన్ కావాలా?. మోసం, దగా చేసే చంద్రబాబు కావాలా? ఆలోచన చేయండి. 2014లో ఇదే కూటమి చేసిన మోసాలు గుర్తున్నాయా?. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పొదుపు సంఘాల రుణాలు రద్దు చేస్తానన్నాడు.. చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25వేలు డిపాజిట్ చేస్తానన్నాడు..చేశాడా?. ఇంటికో ఉద్యోగం అన్నాడు.. ఇచ్చాడా?. ఉద్యోగం ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి అన్నాడు.. ఇచ్చాడా?. అర్హులకు మూడు సెంట్ల ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. 10వేల కోట్లతో బీసీ సబ్‌ప్లాన్ అన్నాడు.. చేశాడా?. సింగపూర్‌ని మించి అభివృద్ధి చేస్తానన్నాడు.. చేశాడా?. ప్రతి నగరంలో హైటెక్ సిటీ నిర్మిస్తానన్నాడు.. నిర్మించాడా?, మళ్లీ ఇదే కూటమి కొత్త కొత్త మోసాలతో వస్తుంది. ఇంటింటికి కేజీ బంగారం, బెంజ్‌కారు ఇస్తారంట నమ్ముతారా?. . ఈ మోసగాళ్ల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు మీరంతా సిద్ధమా?. ఇప్పుడు సూపర్ సిక్స్ అంటూ చంద్రబాబు వస్తున్నాడు" అని సీఎం జగన్ మండిపడ్డారు.

# ఓటుకు కోట్లు కేసులో పారిపోయి వచ్చింది అందుకేగా

**విశాఖపట్నం:** నువ్వెంతో, నీ బతుకెంతో వేలం పెట్టి చూసుకో చంద్రబాబూ..? అంటూ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. రాజకీయాల్లో నేతల తలలపై రూపాయి పెట్టి విలువ కట్టడమే నీ బతుకు.. ఓటుకు కోట్లు కేసులో పారిపోయి తిరుగుతున్న నీచుడు బాబు" అంటూ దుయ్యబట్టారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఓటమి నీ కళ్ల ముందు కనిపిస్తుంటే.. నీ నోటికి అడ్డూఅదుపూ ఉండదా..?. విశాఖ రాజధానిగా సమర్థించని నువ్వు ఉత్తరాంధ్రపై నంగనాచి కబుర్లా..?. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా జగన్ ఆలోచనలు ఉన్నాయి. ప్రజా నాయకుడు జగన్‌పై నోటికొచ్చినట్లు మాట్లాడటం మర్యాద కాదు" అంటూ మంత్రి హితవు పలికారు.

మంత్రి బొత్స సత్యనారాయణ ఇంకా ఏమన్నారంటే..

**ఓటమి తెలిసే.. చంద్రబాబులో అసహనం**

చంద్రబాబు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నాడు. ఆయన భాష, మాట్లాడే తీరును చూస్తే ప్రజలు అసహ్యించుకుంటున్నారు. రాజకీయం అనుభవశాలిగా చెప్పుకుంటూనే కంట్రోల్ తప్పి మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రిని పట్టుకుని నెత్తిమీద అర్ధరూపాయి పెడితే దమ్మిడీకి కొనరంటున్నాడు. స్పీకర్‌నైతే రకరకాల పేర్లతో పిలుస్తాడా..? అసలెందుకు అంత సహనం కోల్పోయి మాట్లాడుతున్నాడు..? రాజకీయాల్లో ఎన్నికలు వస్తూపోతూ ఉంటాయి. నాయకులుగా గెలుస్తాం. ఓడతాం.. అయితే, తాను, తన కూటమి ఓడిపోబోతుందని తెలిసి అంత సహనం కోల్పోయి నోటికేదొస్తే అది మాట్లాడితే ప్రజలు హర్షిస్తారా..? అతను ఏమనుకుంటున్నాడు.? ప్రజలు ఛీకొట్టే విధంగా మాట్లాడటానికి అతను సిగ్గుపడాలి.

**వెన్నుపోటు రాజకీయాల్లో నీకన్నా నీచుడెవడు..?**

నీచుడంటే ఎవరు..? పిల్లనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచి అతని అధికారం లాక్కుని.. పార్టీని, పార్టీ జెండాను హస్తగతం చేసుకున్నోడు ఏమవుతాడు..? ఆ మామ తాలూకూ చావుకు కారణమైన వాడివి నువ్వు.. మరి, నిన్నేమని సంభోధించాలి..? నీచుడనాల్నా.. అంతకన్నా పెద్ద మాట ఇంకేమైనా ఉందా..? దీనికి చంద్రబాబే సమాధానం చెప్పాలి.

**ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు..**

రాజకీయ నేతల తలల మీద ఎంత పెట్టాలో.. ఏ రకంగా వాళ్లను కొనాలో.. బేరాలకు లొంగే నేతల గురించి కొలమానం నీకు తెలుసు. అంతమాత్రానా అందర్నీ వేలం పెడతానంటే ఎలా కుదురుతుంది..? మరి, నీకు అంత సామర్థ్యం ఉండబట్టే కదా.. హైదరాబాద్ నుంచి ఇక్కడకు పారిపోయి వచ్చింది..? ఓటుకు కోట్లు కేసులో నువ్వు చేసింది ఇదేనని అందరికీ తెలుసుకదా..? అతెందుకు.. అసలు, నీ తల మీద ఉన్న విలువెంతో నీకు తెలుసా..? నువ్వొక చెల్లని కాసు అనేకదా.. నిన్ను 2019లో ప్రజలు ఓడించి మూలన కూర్చొబెట్టారు. అలాంటి నువ్వు.. ప్రజా మద్దతుతో రాష్ట్రంలో 151 స్థానాలతో ముఖ్యమంత్రి అయిన జగన్ మోహన్‌రెడ్డి గారిని పట్టుకుని వేలం వేస్తానంటావా..? ఆ మాట అనడానికి నీకు సిగ్గుగా అనిపించలేదా..? నీ మాట్లాడే తీరును, భాషను, సహనం కోల్పోయి ఏ విధంగా ప్రవర్తిస్తున్నావనేది ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు.

**విశాఖ రాజధానిగా, ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధే మా ధ్యేయం**

ఎస్.కోటలో నా గురించి మాట్లాడుతూ.. ఏం బొత్సా అని పిలిచావ్..? సరే, నాకంటే వయస్సులో పెద్దోడివనుకుంటా.. నువ్వు అలా నన్ను సంభోదించినా నేనేం అనుకోను. ఎస్.కోటను విశాఖపట్టణంలో కలపకుండా విజయనగరంలోనే ఎందుకు ఉంచావన్నావు. నీమాటకే వస్తే.. ఎస్.కోటను విశాఖలో కలపడం వలన ఏంటి లాభం..? సమాధానం చెప్పు..? మా ఉద్దేశంలో విశాఖ ఎగ్జిక్యూటివ్ రాజధానిగా చేసుకుని ఉత్తరాంధ్ర ప్రాంత 34 ప్రాంతాల్ని సమగ్ర అభివృద్ధిలోకి తేవడం మా అభిమతం. ఇక్కడి ప్రాంత ప్రజల మనోభావాల్ని దెబ్బ తీసే హక్కు నీకెవరిచ్చారు...? మేం వారి అభిప్రాయాల్ని గౌరవిస్తాం కనుక ఉత్తరాంధ్రలో ఆయా ప్రాంతాల అభివృద్ధి ఎలా చేయాలనేది మాకు తెలుసు.

## సాయుధ బలగాల్లో మత ఆధారిత జనగణనకు యత్నం..

**విశాఖపట్నం:** కాంగ్రెస్ ఐడియాగా చెబుతున్న 'సంపద పునఃపంపిణీ' వివాదం వేడెక్కుతున్న తరుణంలో ఆ పార్టీపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరో బాంబు వేశారు. 'మతఆధారిత జనగణన'కు సిఫారసు చేయడం ద్వారా దేశ సాయుధ బలగాల్లో చీలికకు కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రయత్నించాయని విశాఖపట్నంలో బుధవారంనాడు జరిగిన



ఎన్నికల ర్యాలీలో ఆయన ఆరోపించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచార్ కమిటీ సాయుధ బలగాల్లో మత ఆధారిత జనగణనకు 2006లో సిఫారసు చేసింది. తాజా లోక్‌సభ ఎన్నికల్లో గెలిస్తే మతపరంగా మైనారిటీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో సంకేతాలిచ్చింది. రెలిజియస్ మైనారిటీలకు రిజర్వేషన్లు ప్రవేశపెట్టి, సాయుధ బలగాల్లో మతఆధారిత కులగణన కూడా చేపడితే దేశ ఐక్యత, సమగ్రతకు ఎంతమాత్రం మంచిది కాదు" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమం పేరుతో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ తనకు సమార్ కమిటీ నివేదికను గుర్తుతెచ్చి ఆవేదనను కలిగించిందని అన్నారు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలను రాజ్‌నాథ్ సింగ్ తప్పుపడుతూ, దొడ్డిదారిన మతఆధారిత రిజర్వేషన్లు తెచ్చేందుకు ఆ పార్టీ ప్రయత్నిస్తోందని అన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బహిర్గతం చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేసిన వాగ్దానాలు సమాజాన్ని విడగొట్టేలా ఉన్నాయని ఆరోపించారు. ఇదే పార్టీ మతం పేరుతో దేశాన్ని విభజించిందని, అసలు బుజ్జగింపు రాజకీయాలనేవి ఆ పార్టీ డీఎన్ఏలోనే ఉన్నాయని రాజ్‌నాథ్ ధ్వజమెత్తారు.

**అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో...**

గతంలోని అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో పాలన సాగించిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలలో ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా 'కమ్యూనిటీ లేబొరేటరీ'ని ఏర్పాటు చేసిందని ఆయన విమర్శించారు. 2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్ కోసం ఐదుసార్లు ప్రయత్నాలు చేసిందని, అయితా వారి ఎజెండా ముందుకు సాగకుండా సుప్రీంకోర్టు, ఈ దేశంలోని చట్టాలు నిలువరించాయని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు.

## నేను మొదటి నుంచి మహిళా పక్షపాతిని

-మొదటి పేజి తరువాయి

ఈ సభపై చంద్రబాబు ఆసక్తికర ట్వీట్ చేశారు. "నేడు శ్రీకాకుళంలో 'మహిళా శక్తి'తో ముఖాముఖి మాట్లాడాను. ఈ సభ ప్రత్యేకత ఏంటో తెలుసా...? ఈ సభకు పూర్తిగా మహిళలే హాజరయ్యేలా, మహిళల కోసమే ఏర్పాటు చేశాం. మహిళలకు అవకాశాలు ఇస్తే రాణిస్తారని నేను గట్టిగా నమ్ముతాను. రాజకీయ ప్రక్రియల్లో మహిళల ప్రాతినిధ్యం పెంపొందించడంపై రాజకీయ పార్టీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. వారి సమస్యలు పంచుకునేందుకు, వారి అవసరాలపై భరోసా ఇచ్చేందుకు అవకాశం కల్పించాలి" అని చంద్రబాబు తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## కూటమిలో అంతా చంద్రబాబు మనుషులే

**తాడేపల్లి:** రాష్ట్రంలో ప్రస్తుతం స్వర్ణయుగం నడుస్తోందని, సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. జగన్ పాలనను ప్రజలంతా ఎంజాయ్ చేస్తున్నారని తెలిపారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నవారు తిరిగి చెల్లిస్తున్నారని, మళ్లీ రుణాలు తీసుకుని వివిధ వృత్తుల్లో



పెట్టుబడులు పెడుతున్నారని వివరించారు. మహిళా సాధికారతకు జగన్ పెద్దపీట వేస్తున్నారని అన్నారు. చంద్రబాబు కోసమే పవన్ తాప్రతయం అంటూ వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి దుయ్యబట్టారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమిలో అంతా చంద్రబాబు మనుషులేనన్నారు. "ఎదుటివారిపై నిందలు వేయడం చంద్రబాబుకు అలవాటు. కూటమి డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. 2024లో చంద్రబాబు హామిలిచ్చి మోసం చేశారు. పవన్ ఆత్మపరిశీలన చేసుకోవాలి. చంద్రబాబు, పవన్‌లకు ఫ్రస్టేషన్ పెరుగుతోంది. వైఎస్సార్‌సీపీ విజయం వారికి అర్థమైంది. విమర్శలు ఎన్నాయినా చేయొచ్చు.. వాటికి ఆధారాలుండాలి. రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసింది ఎవరు?. కాపుల ఓట్లు టీడీపీకి వేయించేందుకే పవన్ ప్రయత్నం. 2014లో ఇదే కూటమి పోటీ చేసింది. అప్పుడు ప్రజలను ఎలా మోసం చేసిందో అందరికి తెలుసు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రాబోతుందనే వారికి కోపం" అని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. "చిరంజీవిని ఉద్దేశించి నేను ఏమి అనలేదు. చిరంజీవి మద్దతు ఇవ్వడం మంచిదే కానీ.. ఇంకా ఎవ్వరూ కలిసి వచ్చినా ఇబ్బంది లేదని చెప్పా. చిరంజీవిని నేను విమర్శించా అని చెప్పడం ద్వారా కొంత మందినైనా దగ్గర చేసుకోవచ్చని మూడు పార్టీల నేతలు భావిస్తున్నారు. చంద్రబాబును సీఎం చేయడం కోసం రకరకాల కుయుక్తులు పన్నుతున్నారు. 2014లో బీజేపీ, జనసేన, టీడీపీకి మద్దతు ఇచ్చాయి. అప్పుడు రాచి రంపాన పెట్టారు. మళ్ళీ ఇప్పుడు పొత్తు పెట్టుకొని వస్తున్నారు" అని సజ్జల ధ్వజమెత్తారు. వాంటెడ్ లేబర్ కంటే అన్యాయంగా బీజేపీ, జనసేన టీడీపీకి సాగిలపడ్డాయి. ఆత్మాభిమానం వదిలేసి రెండు పార్టీలు టీడీపీతో జత కట్టాయి. ఒడిపోతున్నాం అని తెలిసి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. డ్వాక్రా మహిళల గురించి చంద్ర బాబు మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే నవ్వొస్తుంది. డ్వాక్రా మహిళలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది. రుణ మాఫీలు చేస్తానని మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది. పవన్ కళ్యాణ్, చంద్రబాబుకు సంస్కారం లేదు. చంద్రబాబుకు కుటుంబ విలువలు తెలుసా?. చంద్రబాబు తమ్ముడు రామ్మూర్తి నాయుడు ఎక్కడ ఉన్నాడు.?. చంద్రబాబు చెల్లెళ్ళు ఎక్కడ ఉన్నారు?" అని సజ్జల ప్రశ్నించారు. చంద్రబాబుకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన నోటీసులకు స్పందించకపోగా బెదిరింపులకు దిగుతున్నారు. చంద్రబాబు మాట్లాడిన మాటలు చదివి వినిపించాలని అనుకున్న సిగ్గేస్తుంది. ప్రభుత్వ విధానాలపై మాట్లాడకుండా నోటికి వచ్చిన తిట్లు తిడుతున్నారు. ఓటమి భయంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. తొందరలో మేనిఫెస్టో విడుదల చేస్తాం. మేము కుటుంబాల గురించి మాట్లాడితే చంద్ర బాబు తలెత్తుకొని తిరగలేరు. ఎన్నికలు అంటే ఇచ్చిన హామీలు చేసిన పనుల గురించి మాట్లాడాలి. ఎన్నికలకు కుటుంబాల గురించే మాట్లాడుకొని రెఫరెండం పెట్టుకొని వస్తాము అంటే మేము రెడీగా ఉన్నాం" అని సజ్జల తెలిపారు.

"ఎన్నికల కమిషన్ స్వతంత్ర సంస్థ వాళ్ల పని వాళ్లు చేస్తారు. కక్ష సాధింపు చర్యలకు ఎన్నికల కమిషన్ పాల్పడుతుందని మేము భావించడం లేదు. అధికారుల బదిలీల గురించి మేము ఏమి మాట్లాడం. వ్యవస్థలను అడ్డం పెట్టుకునీ ఎన్నికల్లో గెలుపొందాలని టీడీపీ చూస్తుంది. 2019 ఎన్నికల ముందు ఎన్నికల కమిషన్ బెదిరించిన వ్యక్తి చంద్రబాబు. తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు ఫిర్యాదులు చేసి అధికారుల్ని బెదిరిస్తున్నారు. అభూతాలను క్రియేట్ చేసి వ్యవస్థలను, ఎన్నికల కమిషన్‌ను బెదిరించాలని చూస్తున్నారు. పెన్షన్లు పంపిణీ జరగకుండా అడ్డుకుంది టీడీపీ. మళ్లీ ఇప్పుడు ఆలస్యం అవ్వకుండా పెన్షన్లు పంపిణీ చేయాలని వాళ్లే గొడవ చేస్తున్నారు. వాలంటీర్లపై ఎల్వీ సుబ్రమణ్యం, నిమ్మగడ్డ రమేష్‌తో కంప్లైంట్ ఇప్పించింది చంద్రబాబు. పెన్షన్‌లు పెంచి ఇస్తాను అంటాడు. వాలంటీర్లను తిట్టి మళ్లీ కొనసాగిస్తాను అంటున్నాడు. చంద్రబాబు ఏం చెప్పినా నమ్మే పరిస్థితుల్లో జనం లేరు" అని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.